సూర్య 18వ వసంతంలోకి...
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
నేటి దినపత్రిక
79
సూర్య
www.suryaa.com
శుక్రవారం | 15 ఆగస్టు 2025 | హైదరాబాద్
సంపుటి 18 | సంచిక 295
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...


APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం శ్రావణ మాసం బహుళ సప్తమి రా.11.22 వరకు, అశ్వినీ ఉ.10.08 వరకు వర్జ్యం ఉ.6.23 నుంచి 7.53 వరకు తిరిగి రా.7.04 నుంచి 8.32 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.15 నుంచి 9.07 వరకు తిరిగి మ.12.32 నుంచి 1.23 వరకు

## ప్రపంచంలో బలంగా దేశ ఆర్థిక వ్యవస్థ

- ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రమూకలకు గుణపాఠం
- త్వరలో స్వావలంబన దేశంగా అవతరించే అవకాశం
- 2047లోగా అభివృద్ధి చెందిన దేశాల జాబితాలో భారత్ ఉండబోతోంది
- దేశంలో పట్టణీకరణ గణనీయంగా పెరుగుతోంది
- కశ్మీర్ లోయలో రైలు మార్గం వాణిజ్యం, పర్యాటకం మరింత మెరుగు
- స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని రాష్ట్రపతి ముర్ము ప్రసంగం


6 లో

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు


5 లో

- ట్రంప్, పుతిన్ భేటీ ఎఫెక్ట్
- 57 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్
- 11 పాయింట్లు పెరిగిన నిఫ్టీ
- డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ. 87.57

## తొలగించిన 65 లక్షల మంది పేర్లను ప్రచురిస్తాం



6 లో

- సుప్రీంకు తెలిపిన ఈసీ

బిహార్లో ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ద్వారా తొలగించిన 65 లక్షల మంది పేర్ల జాబితాను బూత్ల వారీగా ప్రదర్శిస్తామని ఎలక్షన్ కమిషన్ గురువారం సుప్రీంకోర్టుకు తెలిపింది. ఎలక్షన్ కమిషన్ బిహార్లో ఎస్ఐఆర్ చేపట్టి ఒక ముసాయిదా జాబితాను ప్రచురించింది.

## పులివెందులలో పసుపు జెండా
# రెప రెప

- టీడీపీ అభ్యర్థి లతా రెడ్డి 6,033 ఓట్ల మెజారిటీతో గెలుపు
- డిపాజిట్ కోల్పోయిన వైసీపీ అభ్యర్థి హేమంత్ రెడ్డి
- ఒంటిమిట్టలోనూ స్పష్టంగా కనిపించిన సైకిల్ హవా
- టీడీపీ అభ్యర్థి ముద్దు కృష్ణ రెడ్డి విజయం 6,267 ఓట్ల ఆధిక్యతతో గెలుపు
- సంబరాల్లో టీడీపీ శ్రేణులు



రాజకీయాల్లో సంచలనం రేపిన పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో వైసీపీ ఘోరంగా ఓడిపోయింది. వైఎస్ జగన్ సొంతగడ్డగా భావించే ఈ కోటను టీడీపీ చారిత్రాత్మకంగా చేజిక్కించుకుంది. హోరాహోరీగా సాగిన పోటీలో చివరికి టీడీపీ అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి భారీ మెజారిటీతో విజయం సాధించడం విశేషం. పులివెందుల జడ్పీటీసీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలలో హోరా హోరీగా పోటీ పడిన టీడీపీ.. చివరికి ఘన విజయాన్ని నమోదు చేసుకుంది




వివరాలు లోపలి పేజీల్లో

# సూపర్ సిక్స్-సూపర్ హిట్

- ఎన్నికల హామీల అమలులో కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధి
- నేటి నుంచే రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం
- స్త్రీ శక్తి పేరుతో పథకాన్ని కూటమి నేతలతో కలిసి ప్రారంభించనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- 2.62 కోట్ల మంది రాష్ట్ర మహిళలు రాష్ట్రంలో ఎక్కడికైనా ప్రయాణించేలా పథకం
- 74 శాతం బస్సుల్లో రాష్ట్రమంతా ఉచిత ప్రయాణానికి అవకాశం
- కొత్త పథకంతో రాష్ట్ర ప్రభుత్వంపై రూ.1,942 కోట్ల భారం
- రెట్టింపు సంక్షేమం... రెట్టింపు సంతోషం అంటున్న లబ్దిదారులు

సూపర్ సిక్స్ పథకాల అమలు కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం పరిపూర్ణం చేస్తోంది. ఈ క్రమంలో మరో సూపర్ సిక్స్ పథకం అమలుకు సిద్ధమైంది. స్వాతంత్ర్య దినోత్సవం నాడు మహిళలకు ప్రయాణ ఖర్చుల భారం నుంచి విముక్తి కల్పిస్తోంది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించే పథకాన్ని స్త్రీ శక్తి పేరుతో ఆగస్టు 15న ప్రారంభిస్తోంది. ఈ మేరకు శుక్రవారం స్త్రీ శక్తి పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజయవాడ పిఎన్బిఎస్ లో కూటమి నేతలతో కలిసి ప్రారంభించనున్నారు.

వివరాలు లోపలి పేజీల్లో



## కొత్త వాహన కొనుగోలుదారులకు రేవంత్ సర్కార్ షాక్

లైఫ్ ట్యాక్స్ పెంచి అదనపు భారం మోపేందుకు సిద్ధం


2 లో

## తెలంగాణలో భారీ వరదలు

ఏడుపాయల వన దుర్గామాత ఆలయం మూసివేత


3 లో

సూర్య వెబ్‌సైట్
సూర్య ఈ - పేపర్

## అసెంబ్లీలో అత్యాధునిక హైస్పీడ్ యంత్రాలు


వివరాలు లోపలి పేజీల్లో

- గత ప్రభుత్వ హయాంలో అన్ని ప్రభుత్వ వ్యవస్థలకు ముద్రణ యంత్రాలకు తుప్పు
- శాసన సభ ముద్రణాలయం పూర్తి స్థాయిలో ప్రక్షాళన
- ఆధునిక యంత్రాలతో 'అసెంబ్లీకి అవసరమైన పత్రాల ముద్రణ వేగవంతం
- ముద్రణ యంత్రాల ప్రారంభోత్సవంలో శాసన సభాపతి చింతకాయల అయ్యన్న పాత్రుడు

## ముంపు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి

- వారికి ఆహారం, ఇతర సౌకర్యాలు కల్పించాలి
- సీనియర్‌అధికారులను పర్యవేక్షణకు పంపాలి
- ముఖ్యమంత్రికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విజ్ఞప్తి


2 లో

## మీరు యుద్ధానికి వెళుతున్నారా?

- మీ వాహనాలకు ఆ రంగులేంటి
- స్టేటస్ కో ఉన్న భూముల జోలికి వెళితే కోర్టు ధిక్కరణ కేసులు పెడతాం
- హైడ్రా తీరుపై హైకోర్టు సీరియస్



2 లో

చెరువుల పరిరక్షణ పేరిట స్టేటస్ కో ఉత్తర్వులు ఉల్లఘించిన హైడ్రా కమీషనర్ రంగనాథ్ పై హైకోర్టు అగ్రహం వ్యక్తం చేసింది. స్టేటస్ కో ఉత్తర్వులు ఉన్నప్పటికీ హైడ్రా కమిషనర్ అవేవీ పట్టించుకోకుండా దూకుడుగా వెళ్తే కోర్టు దిక్కరణ కేసు ఎదుర్కోవల్సి వస్తుందని న్యాయస్థానం హెచ్చరించింది.

## నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు

- భారీ వర్షాల నేపథ్యంలో ఇరిగేషన్ శాఖ అధికారులను మంత్రి ఉత్తమ్ అలర్ట్
- మూడు నాలుగు రోజుల పాటు ప్రతి ఒక్క అధికారి అప్రమత్తంగా ఉండాలి


2 లో

తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులతో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. జిల్లాల్లోని నీటిపారుదల శాఖ అధికారులతోనూ వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు.

## అంతా ఇంతే!




ఈరోజు నుంచి మాకు పూర్తి ఫ్రీడం డియర్!

## ప్రజాస్వామ్యయుత పోటీతో ప్రజా తీర్పు

- పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉప ఎన్నికల విజేతలకు అభినందనలు
- కూటమి అభ్యర్థులు విజయం ఎంతో సంతోషాన్ని ఇస్తుంది
- డిప్యూటీ సీఎం పవన్


వివరాలు లోపలి పేజీల్లో

పులివెందుల, ఒంటిమిట్ట మండలాల్లో జరిగిన జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో విజయం సాధించిన అభ్యర్థులకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అభినందనలు తెలిపారు. ఈ రెండు మండలాల్లో ప్రజాస్వామ్య పద్ధతిలో పోటీ జరగడం ద్వారా ప్రజా తీర్పు వెలువడిందని అన్నారు. కూటమి బలపరిచిన టీడీపీ లతారెడ్డి, ముద్దు కృష్ణారెడ్డి విజయం సాధించడం ఆయా మండలాల ప్రజలకు ఆనందాన్ని కలిగించిందన్నారు.

## అన్ని పార్టీలకు ప్రతిష్ఠాత్మకం జూబ్లీహిల్స్ ఉపఎన్నిక

- కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలకు 'జీవన్మరణ' పోరు!
- ఎవరి వ్యూహాలు పని చేస్తాయనే సర్వత్రా ఉత్కంఠ

జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు త్వరలోనే నోటిఫికేషన్ రాకుండా రాజకీయ వర్గాలను అంచనా వేస్తున్నాయి. ఆయా పార్టీలు అభ్యర్థుల వేట మొదలుపెట్టాయి. ఆశావాహులు సైతం పార్టీ పెద్దలను, తమకు బీఫారం ఇస్తే కలిసి గెలిచి వస్తామని చెబుతున్నారు. అయితే, ఈ ఉపఎన్నిక విషయంలో తెలంగాణలోని ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి.



2 లో

## సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నాం


2 లో

బయట పడ్డ బీజేపీ కుట్రలు : మంత్రి పొన్నం ప్రభాకర్

రాహుల్ గాంధీ లేవనెత్తిన ఓట్ చోరీ సుప్రీం కోర్టు తీర్పుతో రుజువైంది.అని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు.

## పులివెందుల ప్రజల విశ్వాసాన్ని జగన్ కోల్పోయాడు


వివరాలు లోపలి పేజీల్లో

- వైసీపీ అధ్యక్షుడిగా, పులివెందుల ఎమ్మెల్యేగా జగన్‌మోహన్ రెడ్డి విఫలం
- జగన్ రెడ్డి పరామర్శల పేరుతో విధ్వంసం, రెచ్చగొట్టడం చేశారు
- సూపర్ 6 పథకాలన్నింటినీ అమలు చేస్తున్నాం
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



# నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు

● భారీ వర్షాల నేపథ్యంలో ఇరిగేషన్ శాఖ అధికారులను మంత్రి ఉత్తమ్ అలర్ట్ ● మూడు నాలుగు రోజుల పాటు ప్రతి ఒక్క అధికారి అప్రమత్తంగా ఉండాలి : మంత్రి ఉత్తమ్

హైదరాబాద్‌: తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులతో మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డి సమీక్ష నిర్వహించారు. జిల్లాల్లోని నీటిపారుదల శాఖ అధికారులతోనూ వీడియో కాన్ఫరెన్స్లో మాట్లాడారు. ఈ రివ్యూ మీట్లో నీటి పారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జ, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ పాటిల్తోపాటు.. ఈఎన్సీలు, సీఈలు, ఈఈలతోపాటు పలువురు నీటి పారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా.. నీటి పారుదల శాఖ అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చారు మంత్రి ఉత్తమ్.నాలుగైదు రోజులపాటు అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. నీటి పారుదలశాఖలోని లష్కర్ నుంచి ఉన్నతాధికారుల వరకు అందరూ విధి నిర్వహణలో ఉండాలన్నారు. ఎవ్వరూ సెలవుల్లో ఉండకూడదని.. కాలువలు, చెరువులు, ప్రాజెక్టులు అన్నింటినీ ఎప్పటికప్పుడు పరిశీలన చేయాలని ఆదేశించారు మంత్రి ఉత్తమ్. ఒకవేళ చెరువులు నిండితే వాటి పట్ల అలర్టా ఉండాలని.. కాలువలు, చెరువులకు ఎక్కడైనా గండ్లు పడితే వెంటనే చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఏదైనా ప్రమాదం పొంచి ఉంటే వెంటనే కలెక్టర్లకు.. నీటి పారుదల ఉన్నతాధికారులకు సమాచారం అందించాలన్నారు. అదేసమయంలో తెలంగాణలోని ప్రాజెక్టులు, చెరువులు, కాలువల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కృష్ణా, గోదావరినదులు, ఉప నదుల ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో వివరాలతో పాటు.. ప్రాజెక్టుల నీటిమట్టాలకు సంబంధించిన వివరాలను మంత్రి ఉత్తమ్ ఆరా తీశారు.

# అన్ని పార్టీలకు ప్రతిష్ఠాత్మకం జూబ్లీహిల్స్ ఉపఎన్నిక




● కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలకు 'జీవన్మరణ' పోరు! ● ఎవరి వ్యూహాలు పని చేస్తాయనే సర్వత్రా ఉత్కంఠ

హైదరాబాద్ : జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు త్వరలోనే నోటిఫికేషన్ రాకుండా రాజకీయ వర్గాలను అంచనా వేస్తున్నాయి. ఆయా పార్టీలు అభ్యర్థుల వేట మొదలుపెట్టాయి. ఆశావాహులు సైతం పార్టీ పెద్దలను, తమకు బీఫారం ఇస్తే కలిసి గెలిచి వస్తామని చెబుతున్నారు. అయితే, ఈ ఉపఎన్నిక విషయంలో తెలంగాణలోని ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్నాయి. ఈ ఒక్క గెలువు తమ పార్టీ భవిష్యత్తును నిర్ణయించడంలో కీలక పాత్ర ఉంటుందని భావిస్తున్నారు.
పార్టీలతో పాటు పార్టీ కీలక నేతలు ఈ గెలువును తమ సత్తా చాటేందుకు ముఖ్యమైనదిగా అంచనా వేస్తున్నారు. అయితే, ఈ మూడు పార్టీలకు జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఒక జీవన్మరణ సమస్యగా ఉండనుందని రాజకీయ విశ్లేషకులు కూడా చెబుతున్నారు. ఈ మూడు పార్టీలకు ఈ ఉపఎన్నికల్లో గెలువు సాధించే రాజకీయ లక్ష్యాలు ఏంటో ఈ కథనం ద్వారా తెలుసుకుందాం.

కాంగ్రెస్, సీఎం రేవంత్ రెడ్డికి గెలువు కీలకం

తెలంగాణ వచ్చాక జూబ్లీహిల్స్ బీఆర్ఎస్కు కంచుకోటగా మారింది. ఇప్పుడు ఈ ఉపఎన్నిక ద్వారా కాంగ్రెస్ ఇక్కడ పాగా వేయడానికి మంచి అవకాశం. అయితే, ఈ ఉపఎన్నిక గెలువు చాలా ముఖ్యమైందని హస్తం పార్టీ పెద్దలు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన ఆరు హామీలు అమలు చేశామని ప్రతీ వేదికపైనా ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. అదనంగా, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై నిర్ణయం తీసుకున్న ఛాంపియన్ పార్టీగా చెప్పుకుంటున్నారు. ఈ విధంగా, ప్రజలు తమ వైపే ఉన్నారన్న సంకేతం ఇచ్చేందుకు జూబ్లీహిల్స్ ఉపఎన్నిక కాంగ్రెస్ పార్టీకి చాలా అవసరం.
కేవలం పార్టీ విషయంలోనే కాకుండా, సీఎంగా రేవంత్ రెడ్డి పాలనకు జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితం ప్రజలు వేస్తే మార్కులుగా చెప్పుకోవచ్చు. ఇంకా, ఈ నియోజకవర్గం ద్వారా రేవంత్ రెడ్డికి పార్టీలోనూ గెలువు పట్టు పెరగనుంది. ఇప్పటికే కాంగ్రెస్లో కొందరు సీనియర్ నేతలు రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా గళం విప్పుతున్న ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఈ గెలువు ద్వారా వారి నోరు మూయించే అవకాశం రేవంత్ రెడ్డికి దక్కనుంది. ఒకవేళ ఓడిపోతే మాత్రం, వ్యతిరేక శక్తులు బలంగా రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా పావులు కదిపే అవకాశం లేకపోలేదు. అదనంగా, హైకమాండ్ వద్ద రేవంత్ పలుకుబడి మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ ఉపఎన్నికకు రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఫలితాలు సాధించే అవకాశం ఉంది. ఈ కారణాలతోనే సీఎం రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ఉపఎన్నిక గెలువుపై దృష్టి సారించారు. ఈ వరద బాధితుల ప్రాంతాలను సందర్శించారు.

సిట్టింగ్ సీటు నిలబెట్టుకోవడం బీఆర్ఎస్కు అత్యవసరం

జూబ్లీహిల్స్ సిట్టింగ్ సీటును నిలబెట్టుకోవడం గులాబీ పార్టీకి అత్యంత కీలకమైనదిగా చెప్పవచ్చు. రాష్ట్రంలో బీఆర్ఎస్కు వ్యతిరేకంగా ఓటర్లు కట్టబెట్టినా, నగర ఓటర్ ఆ పార్టీపై నమ్మకం పెట్టుకుని ఎక్కువ స్థానాల్లో గులాబీ పార్టీకి కట్టబెట్టారు. ఈ ఉపఎన్నికల్లో అదే సత్తా చాటలేకపోతే బీఆర్ఎస్ పార్టీపై ప్రజలకు నమ్మకం పోయిందనే సంకేతాన్ని ఇస్తుంది. అందుకోసమే, బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ ఈ ఉపఎన్నికలో గెలవడానికి తనదైన శైలిలో వ్యూహాలు రచిస్తున్నట్లు తెలంగాణ భవన్ వర్గాలు చెబుతున్నాయి. ఒకవైపు కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ నివేదిక వెలువడింది, పార్టీలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యతిరేక గళం వినిపిస్తున్నారు. ఇలాంటి ప్రతికూల పరిస్థితుల్లో బీఆర్ఎస్కు జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో గెలువు చాలా అవసరం. ఈ గెలువు ద్వారా ప్రజల్లో తమ పట్ల నమ్మకం లేదని, కాళేశ్వరం నివేదికను ప్రజలు పట్టించుకోలేదని చెప్పుకునే అవకాశం గులాబీ పార్టీకి దక్కుతుంది. ఒకవేళ సీటు కోల్పోతే, బీఎస్ పార్టీకి రానున్న జీహెచ్ఆర్ సహా స్థానిక సంస్థ ఎన్నికల్లో కష్టాలు తప్పవు. పార్టీలోనూ కేసీఆర్ నాయకత్వంపై నేతల్లో నమ్మకాలు సడలిపోయే అవకాశం లేకపోలేదు.

బీజేపీ నూతన అధ్యక్షుడికి ఈ ఉపఎన్నిక ఒక సవాల్

జూబ్లీహిల్స్ ఉపఎన్నికను బీజేపీ పార్టీ కూడా ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. బీజేపీ అధ్యక్షుడిగా రాంచందర్ రావు ఎన్నికైన తరుణంలో ఆయనకు ఇది ఒక సవాల్ లాంటిది. ఇప్పటికే జీహెచ్సీ పరిధిలోని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ పార్టీకి రాజీనామా చేయడం వంటి ఘటన నేపథ్యంలో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక బీజేపీకి కీలకంగా మారింది. కొత్త నాయకుడిగా రాంచందర్ రావు నాయకత్వ పటిమకు ఈ గెలువు అవసరం. ఈ ఎన్నికల్లో గెలుపొందడం ద్వారా రానున్న జీహెచ్సీ ఎన్నికల్లో మేయర్ పీఠంపై కమలం జెండా ఎగురవేస్తే నైతిక బలం ఆ పార్టీకి చేకూరే అవకాశం ఉంది. అంతేకాకుండా, బీఆర్ఎస్కు ప్రత్యామ్నాయ శక్తిగా తెలంగాణలో బీజేపీ నిలిచిందన్న సంకేతాలను ఈ ఉపఎన్నికను గెలుచుకోవడం ద్వారా ప్రజల్లోకి పంపే అవకాశం ఉంది. ఈ కోణంలో కమలం నేతలు జూబ్లీహిల్స్ ఉపఎన్నికపైన ఇప్పటికే దృష్టి సారించారు. హైదరాబాద్ మొత్తం ముఖ్యనేతల పర్యటనలకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.
ఇలా కాంగ్రెస్ , బీఆర్ఎస్, బీజేపీ లకు జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో గెలువు ఒక జీవన్మరణ సమస్యగా మారింది. ఈ పోరులో ఎవరు విజయం సాధిస్తారో, ఎవరి వ్యూహాలు చేస్తే, జూబ్లీహిల్స్ ఓటర్ ఏ పార్టీకి పట్టం కడతారు అన్న విషయాలు తేలాలంటే ఇంకా కొంత ఆగాల్సిందే.

# సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నాం

బయట పడ్డ బీజేపీ కుట్రలు : మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాహుల్ గాంధీ లేవనెత్తిన ఓట్ చోరీ సుప్రీం కోర్టు తీర్పుతో రుజువైంది.అని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు.65 లక్షల తొలగించిన ఓట్లను వెబ్సైట్లో పెట్టాలని, వాటిని తొలగించడానికి గల కారణాలను తెలియజేయాలని, నూతన ఓటరు నమోదు చేస్తే ఆధార్ కార్డు తప్పనిసరి చేయాలని, అసలు ఓటరు నమోదు విధానాన్ని ఏ విధంగా చేస్తున్నారో చెప్పాలని నాలుగు ప్రధాన ప్రశ్నలతో సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని ఎన్నికల కమిషన్‌ను ఆదేశించింది. రాహుల్ గాంధీ లేవనెత్తుతున్న అంశాల్లో యావత్ భారతదేశ ప్రజలు ప్రజాస్వామ్యానికి సంబంధించినటువంటి ఏ విధంగా ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేసి ఓటు అనే ఆయుధాన్ని అక్రమంగా తొలగించడం, ఓటు వేయకుండా చేయడం ,దొంగ ఓట్లు పెట్టడం జరుగుతుందో దీనిని దేశ ప్రజలు గమనించాలి.ఎన్నికల కమిషన్ ఆధార్ కార్డుతో ఓటు లింక్ చేసి ఒక ఓటు – ఒక మనిషి అనే విధానాన్ని తీసుకురావాలని రాహుల్ గాంధీ గారు చెప్పిన డిమాండ్‌ను ఎన్నికల కమిషన్ స్పందించాలి.

# సర్ పేరుతో ఈసీ దారుణాలు

● మేము ప్రశ్నించిన దాన్నే సుప్రీం అడిగింది
● భువనగిరి కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి



హైదరాబాద్: సర్(స్పెషల్ ఇంటిన్సు రివ్యూ) పేరుతో భారత ఎన్నికల సంఘం చేస్తున్న దారుణాన్ని తాము ప్రశ్నించామని భువనగిరి కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్రెడ్డి స్పష్టం చేశారు. ఒకవేల 65 లక్షలు ఓటర్లను తొలిగించినట్లయితే ఎందుకు తీసేస్తున్నారో వివరాలను పబ్లిక్ డొమైన్లో పెట్టాలని సుప్రీం కోర్టు చెప్పిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. సుప్రీం కోర్టు ఇవాళ మధ్యంతర ఉత్తర్వులు ఇస్తూ...తీసుకున్న నిర్ణయం చాలా గొప్పది. రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో గడిచిన రెండు వారాలుగా పార్లమెంటు సభ్యులం....ఈ స్పెషల్ ఇంటిన్సు రివ్యూపై పార్లమెంటులో చర్చ జరగాలని పట్టుపడుతూ వస్తున్నాం. స్పీకర్ ఈ విషయంపై దృష్టి పెట్టకుండా సభను వాయిదా వేస్తూ వచ్చారు.
ఇవాళ సుప్రీం కోర్టు జోక్యం చేసుకోవడంతో....మనం ప్రజా స్వామ్యాన్ని కాపాడుకునే పరిస్థితి ఏర్పడింది. ప్రజాస్వామ్యంలో ఎన్నికల సంఘం అనేది ఒక కీలకమైన విభాగం. రాజ్యాంగ బద్దంగా స్వతంత్రంగా పని చేయాల్సిన ఈ సంస్థ ప్రలోభాలకు లోనైతే తీరని నష్టం వాటిల్లుతుంది. పౌరసత్వం, మతం పేరున ఎన్నికల సంఘం ఓటర్లను తొలిగించలేదు. ఒకవేల ఓటర్లను తొలిగించాలంటే ఎందుకు తొలిగించారో...చెప్పాల్సి ఉంటుంది. రాహుల్ ఇటీవల ఇచ్చిన ప్రజంటేషన్ ద్వారా ఓటర్ల జాబితాలో లోపాలు సుస్పష్టంగా వెలుగులోకి వచ్చాయి.
అటు మహారాష్ట్ర, ఇటు కర్ణాటకలో చనిపోయిన వారిని బతికి ఉన్నట్లు, బతికి ఉన్న వారు చనిపోయినట్లు తప్పులు తడకలుగా జాబితా ఉంది. భారత్లో ఎన్నికల సంఘం చాలా స్పష్టతతో న్యూట్రల్గా పని చేయాల్సి ఉంది. సుప్రీం కోర్టు ఇవాళ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి.. న్యాయస్థానం ఇచ్చిన తీర్పుపై తామంతా సంతోషిస్తున్నాం. ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన అవసరం మనందరిపై ఉంది అని ఆయన పేర్కొన్నారు.

# కొత్త వాహన కొనుగోలుదారులకు రేవంత్ సర్కార్ షాక్

లైఫ్ ట్యాక్స్ పెంచి అదనపు భారం మోపేందుకు సిద్ధం

హైదరాబాద్‌: తెలంగాణలో కొత్తగా వాహనాలు కొనేవారికి రాష్ట్ర ప్రభుత్వం ఒక పెద్ద షాక్ ఇచ్చింది. బైకులు, కార్లతో పాటు ఇతర ఖరీదైన వాహనాలపై లైఫ్ ట్యాక్సును భారీగా పెంచుతూ రవాణాశాఖ జీవోలను విడుదల చేసింది. ఈ పెంపుదల ఖరీదైన వాహనాలపై ఒకటి నుంచి ఆరు శాతం వరకు ఉండనుంది. పాత వాహనాలను ఇతర రాష్ట్రాల నుంచి తెలంగాణకు మార్చుకునే వారికి కూడా ఇదే విధమైన భారం పడనుంది.బైకులపై పెంపుఇప్పటివరకు ద్విచక్ర వాహనాలకు రెండు శ్లాబులు ఉండగా, కొత్త నిబంధనల ప్రకారం అవి నాలుగు శ్లాబులుగా మారాయి. అయితే వాహనం ఎక్స్–షోరూమ్ ధర రూ. లక్ష లోపు ఉంటే ఎటువంటి అదనపు భారం ఉండదు. పాత నిబంధనల ప్రకారమే లైఫ్ ట్యాక్స్ చెల్లించాలి.రూ. లక్ష దాటితే: ఎక్స్–షోరూమ్ ధర రూ. లక్ష దాటితే, అదనంగా 3 శాతం లైఫ్ ట్యాక్స్ చెల్లించాలి.రూ. రెండు లక్షలు దాటితే: ఎక్స్–షోరూమ్ ధర రూ. 2 లక్షలు దాటితే, అదనంగా 6 శాతం లైఫ్ ట్యాక్స్ పెరుగుతుంది.ఉదాహరణకు, రూ. 1.10 లక్షల ఎక్స్–షోరూమ్ ధర ఉన్న బైక్కు ఇప్పటివరకు రూ. 13,200 లైఫ్ ట్యాక్స్ కట్టాల్సి ఉండగా, ఇప్పుడు అది రూ. 16,500 అవుతుంది. అంటే అదనంగా రూ. 3,300 భారం పడుతుంది.కార్లు, జీవులపై అదనపు పన్నుకార్లకు కూడా లైఫ్ ట్యాక్స్ శ్లాబులను నాలుగు నుంచి ఐదుకు పెంచారు. రూ. 10 లక్షల లోపు ఎక్స్–షోరూమ్ ధర ఉన్న కార్లకు ఎలాంటి అదనపు భారం ఉండదు.రూ. 20 లక్షలు దాటితే: ఒక శాతం అదనపు పన్ను.రూ. 50 లక్షలు దాటితే: రెండు శాతం అదనపు పన్ను.సంస్థలు, కంపెనీలకు చెందిన 10 సీట్ల లోపు వాహనాలపై కూడా పన్ను పెరిగింది. గతంలో రూ. 20 లక్షలకు పైగా ధర ఉన్న వాహనాలకు 20శాతం పన్ను ఉండగా, ఇప్పుడు రెండు శ్లాబులుగా మార్చారు:రూ. 20–50 లక్షలు: 22శాతం పన్ను.రూ. 50 లక్షలు దాటితే: 25శాతం పన్ను.ఫ్యాన్సీ నంబర్లూ భారమే..ఫ్యాన్సీ నంబర్ల కోసం వాహనదారులు చెల్లించాల్సిన ఫీజులు కూడా భారీగా పెరిగాయి. గతంలో ఐదు శ్లాబులు ఉండగా, ఇప్పుడు అవి ఏడుకు పెరిగాయి.గరిష్ట ఫీజు: 9999 వంటి అత్యంత డిమాండ్ ఉన్న నంబర్కు గతంలో కనీస ధర రూ. 50 వేలు ఉండగా, ఇప్పుడు అది రూ. 1.50 లక్షలకు పెరిగింది.కొత్త శ్లాబులు: కొత్తగా రూ. 1.50 లక్షలు, రూ. 1 లక్ష, రూ. 50 వేలు, రూ. 40 వేలు, రూ. 30 వేలు, రూ. 20 వేలు, రూ. 6 వేలు శ్లాబులు అమల్లోకి వచ్చాయి.ఈ కొత్త నిబంధనల వల్ల ఖరీదైన వాహనాలు కొనుగోలు చేసే వారికి, అలాగే ఫ్యాన్సీ నంబర్లపై ఆసక్తి ఉన్నవారికి ఆర్థిక భారం గణనీయంగా పెరగనుంది. ప్రస్తుతానికి ఇది ప్రాథమిక నోటిఫికేషన్ మాత్రమే కాగా దీనిపై ప్రజల నుంచి అభ్యంతరాలు, సూచనలు స్వీకరించిన తర్వాత రవాణా శాఖ తుది నిర్ణయం తీసుకోనుంది.




# మీరు యుద్ధానికి వెళుతున్నారా?




● మీ వాహనాలకు ఆ రంగులేంటి
● స్టేటస్ కో ఉన్న భూముల జోలికి వెళితే కోర్టు ధిక్కరణ కేసులు పెడతాం ● హైడ్రా తీరుపై హైకోర్టు సీరియస్

హైదరాబాద్‌: చెరువుల పరిరక్షణ పేరిట స్టేటస్ కో ఉత్తర్వులు ఉల్లంఘించిన హైడ్రా కమీషనర్ రంగనాథ్ పై హైకోర్టు అగ్రహం వ్యక్తం చేసింది. స్టేటస్ కో ఉత్తర్వులు ఉన్నప్పటికీ హైడ్రా కమిషనర్ అవేవీ పట్టించుకోకుండా దూకుడుగా వెళ్తే కోర్టు దిక్కరణ కేసు ఎదుర్కోవల్సి వస్తుందని న్యాయస్థానం హెచ్చరించింది.
రంగారెడ్డి జిల్లా శేర్ లింగంపల్లి ఖానామెట్ సర్వే నెంబర్ 37, 38లో ఉన్న తన 1. 07 ఎకరాల భూమిపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ దూకుడుగా వ్యవహరిస్తున్నారని జూబ్లిహిల్స్ కు చెందిన పిటిషనర్ ఎస్ వెంకటేశ్వరరావు ఏప్రిల్ 21న హైకోర్టునాశ్రయించారు. తమ్మిడికుంట చెరువు ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ల పేరిట హైడ్రా కమిషనర్ తమ భూములను స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారని మరో ఇద్దరు కూడా హైకోర్టులో పిటిషన్లు వేశారు.
అదే రోజు హైకోర్టు ఈ భూములపై స్టేటస్ కో ఇచ్చింది. స్టేటస్ కోను పక్కన పెట్టి హైడ్రా తమ భూములను ఆక్రమించుకునే ప్రయత్నాలు చేసినట్టు పిటిషనర్లు రంగనాథ్ పై జూన్ 11న కోర్టు దిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు.
దీనిపై జస్టిస్ విజయ్ సేన్ రెడ్డి ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరవున తరుణ్ జి. రెడ్డి వాదనలు వినిపించారు. తమ్మిడికుంట చెరువు ఎఫ్టిఎల్ , బఫర్ జోన్లు నిర్ధారించకుండానే హైడ్రా దూకుడుగా వ్యవహరిస్తుందని, స్టేటస్ కో ఉత్తర్వులను ఉల్లంఘించినట్టు పిటిషనర్ల తరవు న్యాయవాది వాదనలు వినిపించారు.
ఇరువైపు వాదనలు విన్న ధర్మాసనం హైడ్రా కమిషనర్ రంగనాథ్ పై అగ్రహం వ్యక్తం చేసింది. బాధ్యతాయుత పదవిలో ఉన్న కమిషనర్ దూకుడుగా వ్యవహరించడం సరి కాదు అని కోర్టు అభి ప్రాయపడింది. సామాన్య ప్రజలను హైడ్రా ఇబ్బందులకు గురి చేస్తుందని హైకోర్టు వ్యాఖ్యానించింది. స్టేటస్ కో లేని చెరువులు ఉన్న ప్రాంతాల్లో మునకపై పరిస్థితి ఏమిటని హైకోర్టు ప్రశ్నించింది. ఎఫ్ టిఎల్, బఫర్ జోన్ల విషయంలో విధాన పర నిర్ణయాలు తీసుకున్నారా అని న్యాయస్థానం రంగనాథ్ ని ప్రశ్నించింది. చెరువుల పరిరక్షణ పేరిట సామాన్య ప్రజలను అవస్థలకు గురి చేయడం సరి కాదని పేర్కొంది.

హైడ్రా వాహనాల రంగుపై ఆక్షేపణ

సరిహద్దుల్లో యుద్ధానికి వెళుతున్నట్లు హైడ్రా వాహనాలు దూసుకెళ్తున్నాయి అని హైకోర్టు వ్యాఖ్యానించింది. హైడ్రా వాహనాలకు ఆ రంగేమిటి అని హైకోర్టు రంగనాథ్ ని నిలదీసింది. స్టేటస్ కో ఉన్న భూముల జోలికి వెళితే ఉరుకోబోమని, దిక్కరణకు పాల్పడిన వారిని కోర్టుకు పిలిపించి కఠిన శిక్షలు వేస్తామని హైకోర్టు రంగనాథ్ ను హెచ్చరించింది. అనంతరం విచారణ సోమవారానికి వాయిదా పడింది.

బంజారాహిల్స్ పెద్దమ్మ గుడి కూల్చివేత

# వివరాలివ్వండి




● పెద్దమ్మ తల్లి విగ్రహాన్ని జాగ్రత్తగా భద్రపర్చాలి
● అధికారులకు హైకోర్టు కీలక ఆదేశాలు..
● తదుపరి విచారణను 18కు వాయిదా వేసిన ధర్మాసనం

హైదరాబాద్ : బంజారాహిల్స్ పెద్దమ్మ గుడి కూల్చివేతపై హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. రోడ్ నెం. 12 పెద్దమ్మ గుడి కూల్చివేతపై నేడు హైకోర్టులో విచారణ జరిగింది. ఈ విచారణ సందర్భంగా పెద్దమ్మ తల్లి విగ్రహాన్ని జాగ్రత్తగా భద్రపర్చాలని అధికారులకు హైకోర్టు ఆదేశించింది. పెద్దమ్మ తల్లి విగ్రహం కూల్చివేతపై పూర్తి వివరాలు సమర్పించాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను 18కు వాయిదా వేసింది. కొన్ని రోజుల క్రితం అధికారులు బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 12లో ఉన్న పెద్దమ్మ తల్లి ఆలయాన్ని కూల్చి వేసిన సంగతి తెలిసిందే. ఈ అంశంపై ఇక్కడి స్థానికులు, హిందూ సంఘాలు తీవ్రంగా వ్యతిరేకత వ్యక్తం చేశాయి. దీనిలో భాగంగానే ఇటీవల కుంకుమార్చాన పూజకు పిలువునివ్వడంతో తీవ్ర ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. ఈ క్రమంలో ముందే అప్రమత్తమైన పోలీసులు.. ముందు జాగ్రత్తగా పెద్దమ్మ తల్లి ఆలయం దగ్గరగా భారీ ఎత్తున పోలీసులను మోహరించారు. గతంలో ఈ అంశంపై బండి సంజయ్ సైతం స్పందించారు. తెలంగాణలో బోనాల పండుగ సందర్భంగా బంజారాహిల్స్లోని పెద్దమ్మ గుడిని కూల్చడం పట్ల కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, బీజేపీ సీనియర్ నేత బండి సంజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనను దారుణమైన చర్యగా అభివర్ణిస్తూ, దీని వెనుక రాజకీయ కుట్ర ఉందని, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఒక వర్గం ఓట్లను సంపాదించేందుకు కాంగ్రెస్ ఈ చర్యకు పాల్పడిందని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యంగా బీసీ రిజర్వేషన్ల విషయంలో తీవ్ర విమర్శలు చేశారు.

# ముంపు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి

● వారికి ఆహారం, ఇతర సౌకర్యాలు కల్పించాలి
● సీనియర్‌అధికారులను పర్యవేక్షణకు పంపాలి ● ముఖ్యమంత్రికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విజ్ఞప్తి

హైదరాబాద్, : గత రెండజులుగా తెలంగాణ రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రభుత్వ యంత్రాంగం అవసరమైన ప్రాంతాల్లో సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని, బీజేపీ కార్యకర్తలు కూడా ఈ సహాయక కార్యక్రమాల్లో ప్రజలకు అండగా నిలబడుతున్నారని, వరదముంపు ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, వారికి కావాల్సిన ఆహారం, మరియు అన్నిరకాల ఇతర సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నానని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. సీనియర్ ప్రభుత్వ అధికారులను వరద ప్రభావిత ప్రాంతాల సహాయ కార్యక్రమాల పర్యవేక్షణకు తక్షణం పంపించాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరుతున్నాను. వరద ప్రభావిత ప్రాంతాల్లో బాధిత ప్రజలకు సహాయం అందించడానికి కేంద్ర హోంమంత్రి ఆదేశాలతో ఇప్పటికే 7 నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎన్డిఆర్ఎఫ్) బృందాలను తెలంగాణ ప్రభుత్వ సూచన మేరకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో స్థానిక ప్రభుత్వ యంత్రాంగం కలిసి పాల్గొంటున్నాయి. ఖమ్మం జిల్లాలో ఒక బృందం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రెండు బృందాలు, నిర్మల్ జిల్లాలో ఒక బృందం,ములుగు జిల్లాలో ఒక బృందం, హైదరాబాద్ లో ఓ బృందం, మహబూబాబాద్లో మరో బృందం అందుబాటులో ఉన్నాయి. ఒక్కో బృందంలో.. 50 మంది సభ్యులుంటారు. ఇందులో స్ట్రక్చరల్ ఇంజనీర్లు, టెక్నీషియన్స్, ఎలక్ట్రీషియన్స్, కెనైన్ యూనిట్స్, మెకానికల్, పారామెడికల్ సిబ్బంది కూడా ఉంటారు. మరో రెండజులపాటు భారీ వర్ష సూచన నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ప్రజలను కోరుతున్నాను. ఆయా జిల్లాల్లోని నదులు, వాగుల అంచున ఉన్న గ్రామాల ప్రజలు అలర్ట్ గా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నానని పేర్కొన్నారు.



# పోడు భూముల కోసం పాదయాత్ర

● పోరాటం చేస్తున్న దిందా రైతుల అరెస్టులు
● గిరిజనుల హక్కుల కోసం పోరటం చేస్తున్న వారిని అణిచివేత ● ప్రభుత్వం స్పందన కరువైందంటూ ఆవేదన

ఆసిఫాబాద్ : కుమార్ భీమ్ ఆసిఫాబాద్ జిల్లా, చింతలమానేపల్లి వారి దిందా గ్రామంలో తరతరాలుగా పోడు భూముల వివాదం. తాము సాగు చేస్తున్న భూములకు హక్కులు కల్పించాలని ఈ రైతులు ప్రధానంగా డిమాండ్ చేస్తున్నారు. అయితే ఈ సమస్య ఏంటో, దాని పూర్తి వివరాలను ఈ కథనంలో తెలుసుకుందాం. ప్రాంతంలోని చెట్లను నరికి, ఆ భూమిని వ్యవసాయానికి అనుకూలంగా మార్చుకుని పంటలు పండించడాన్ని పోడు వ్యవసాయం అంటారు. ఏళ్లుగా నివాసం ఉండే అనేక ఆదివాసీ గిరిజనులు, గిరిజనులు ఈ పద్ధతిలో వ్యవసాయం చేసి జీవనం సాగిస్తారు. తరతరాలుగా వారి పూర్వీకుల నుంచి ఇదే పద్ధతిలో పోడు వ్యవసాయం జరుగుతోంది. అయితే ఈ భూములపై వారికి హక్కులు ఉండవు. ప్రభుత్వం నుంచి రైతులకు అందే ఏ పథకాలు కూడా వీరికి వర్తించవు. వీరి వ్యవసాయం కూడా ప్రాంతంలోని నీటి వనరులపై లేదా వర్షాధారంగానే సాగుతుంది.అయితే, తరచూ వ్యవసాయ సీజన్లో తాత్కాలిక శాఖ అధికారులు పోడు భూముల్లో వ్యవసాయం చేయకుండా అడ్డుకుంటారు. సాగు చేసుకున్న భూముల్లో మొక్కలు నాటుతారు. ఈ పరిహారం శాఖ అధికారులు, గిరిజన, గిరిజనేతర రైతులకు మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంటుంది. దిందా రైతులది కూడా ఇదే పరిస్థితి. పోడు భూముల సమస్యను పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వం హక్కుల చట్టం (అటవీ హక్కుల చట్టం – ), 2006ను తీసుకొచ్చింది. దీని ప్రకారం 2005 డిసెంబర్ 13వ తేదీకి ముందు పోడు భూములను సాగు చేసుకునే గిరిజనులకు హక్కు పత్రాలు (వ్యవసాయ భూమి పట్టాలు) ఇవ్వాలి. గిరిజనేతరులు అయితే మూడు తారలు, అంటే కనీసం 75 ఏళ్ల పాటు ఆ కుటుంబీకులు భూమిని సాగు చేసేందుకు ఆధారాలు చూపించాల్సి ఉంటుంది. ఈ చట్టానికి అనుగుణంగా ఉంటేనే భూముల్లో సాగు చేస్తే పోడు భూములకు పట్టాలు ఇస్తారు. దిందా గ్రామ రైతుల సమస్య విషయానికి వస్తే, వారు గత కొన్ని దశాబ్దాలుగా ఆ ప్రాంతంలోని పోడు భూముల్లో సాగు చేస్తున్నారు. 2006 చట్టం ప్రకారం పోడు భూములపై హక్కు పత్రాల కోసం ప్రభుత్వానికి దరఖాస్తు చేశారు. అయితే దరఖాస్తులను ప్రభుత్వం ఇంకా పరిష్కరించలేదు. ఈలోగా అక్కడి నాట శాఖ అధికారులు పోడు భూముల్లో మొక్కలకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ వ్యవసాయ సీజన్లో దిందా రైతులు పోడు భూముల్లో వ్యవసాయం చేయకుండా అడ్డుకునేందుకు ఈ చర్యలను పంట శాఖ అధికారులు చేపట్టారు. రైతులు ఆరోపిస్తున్నారు. దీన్ని అడ్డుకుని, దరఖాస్తులను పరిశీలించి తమ భూములకు హక్కు పత్రాలు అందించిందా రైతులు డిమాండ్ చేస్తున్నారు.
ప్రభుత్వం నుంచి సరైన స్పందన రా వారు కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా నుంచి హైదరాబాద్ వరకు పాదయాత్ర చేపట్టారు. పాదయాత్రగా వచ్చి తమ సమస్యను ముఖ్యమంత్రికి చెప్పుకోవాలన్నది దిందా రైతుల ప్రయత్నం. గత ఏడు రోజులుగా ఈ యాత్ర జరుగుతోంది. అయితే శామీర్పేట చేరుకోగానే పోలీసులు వారిని అరెస్టు చేసి తిరిగి వారి సొంత జిల్లాకు చేరుకున్నారు. ఈ ప్రయత్నాన్ని బీఆర్ఎస్ నేతలు అడ్డుకునేందుకు ప్రయత్నించారు, వారిని కూడా పోలీసులు అరెస్ట్ చేశారు.
పోడు భూముల సమస్యను పరిష్కరించి రైతులకు న్యాయం జరిగింది ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. అయితే దిందా రైతుల సమస్యపై అధికారికంగా ఇప్పటిదాకా కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి స్పష్టమైన ప్రకటన చేయలేదు. స్థానిక కాంగ్రెస్ నేతలు మాత్రం పోడు భూములపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని అంటున్నారు. ఇక బీఆర్ఎస్, బీజేపీలు చట్ట ప్రకారం దిందా రైతుల దరఖాస్తులను పరిశీలించి వారికి హక్కు పత్రాలు అందించాలని డిమాండ్ చేస్తున్నారు. పోడు రైతులను అరెస్ట్ చేయడం కాంగ్రెస్ సర్కార్కు రైతుల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని వారు విమర్శిస్తున్నారు.




# పరిగి మండలంలో స్వల్ప భూకంపం

బసిరెడ్డిపల్లి, రంగాపూర్, నామత్ నగర్, హనుమాన్ గండి ప్రాంతాలలో భూ ప్రకంపనలు

హైదరాబాద్‌: వికారాబాద్ జిల్లా పరిగి మండలంలో స్వల్ప భూకంపం చోటుచేసుకుంది. ఈరోజు తెల్లవారుజామున 4 గంటల ప్రాంతంలో మూడు గ్రామాలలో భూకంపం సంభవించింది. బసిరెడ్డిపల్లి, రంగాపూర్, నామత్ నగర్, హనుమాన్ గండి ప్రాంతాలలో భూ ప్రకంపనలు వచ్చాయని గ్రామస్తులు తెలిపారు. కొన్ని సెకన్లపాటు భూమి కంపించిందని ఇంట్లో ఉన్న సామాన్లు కిందపడినట్లు వెల్లడించారు. భూకంపం సంభవించిన వెంటనే ఇళ్లలోంచి బయటకు వచ్చామని తెలిపారు. ఓ వైపు వర్షాలతో బెంబేలెత్తుతుంటే మరోవైపు భూ ప్రకంపనలు వికారబాద్ జిల్లాలో భయాందోళనలు కలిగిస్తున్నాయి.



# ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ అరెస్ట్ అక్రమం

## మాజీ మంత్రి కేటీఆర్ ఫైర్

హైదరాబాద్ : బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ సహా ఇతర నాయకులను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పోడు భూముల పట్టాల కోసం ఉద్యమిస్తున్న కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా దిందా రైతన్నలకు మద్దతుగా నిలిచినందుకు అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రైతుల చేతులకు సంకెళ్లు వేసి, వారి పక్షాన పోరాడుతున్న వారిని అక్రమంగా నిర్బంధించడం రేవంత్ ప్రభుత్వ గుండాగిరికి నిదర్శనమని తెలిపారు. పోడు రైతులను వేధించడం ఆపి, వారికి వెంటనే పట్టాలు ఇవ్వాలని.. కుట్రపూరిత అరెస్టులను మానుకుని కౌటాల పోలీసుల అదుపులో ఉన్న ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ తో సహా బీఆర్ఎస్ నాయకులను తక్షణమే విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ, ప్రజల పక్షాన పోరాడుతున్న బీఆర్ఎస్ నాయకులపై కర్కశంగా విరుచుకుపడుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వ పతనం దగ్గర్లోనే ఉందని ఫైర్ అయ్యారు.

దిందా పోడు రైతులను అరెస్ట్ చేసి తరలిస్తుండగా బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, నాయకులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ను పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం కాగజ్నగర్ నుంచి సిర్పూర్ టీకి తరలించారు. అక్కడి నుంచి కౌటాలకు తరలిస్తుండగా పోలీసుల వాహనాన్ని బీఆర్ఎస్ శ్రేణులు అడ్డుకున్నారు. దీంతో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ను కౌటల వైపు తీసుకెళ్లినట్లు సమాచారం.

# ఈ సంవత్సరం 6 లక్షల మెట్రిక్ టన్నుల చేపల ఉత్పత్తి టార్గెట్

- 122 కోట్ల బడ్జెట్ కేటాయింపు - 33 జిల్లాలో 26,326 నీటివనరుల్లో 84.62 కోట్ల చేపపిల్లలు
- 300 చెరువుల్లో 10 కోట్ల రొయ్యలు - ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వినాయకుల వల్ల చేప పిల్లలు చనిపోయే ప్రమాదం ఉంది
- కోహెడలో అంతర్జాతీయ స్థాయిలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో హెూల్ సేల్ మార్కెట్
- యువజన, క్రీడా,డైరీ,పశుసంవర్ధక,మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి



హైదరాబాద్ – చేప పిల్లల ఉత్పత్తి మరియు ఉత్పాదకతను గణనీయంగా పెంచటమే లక్ష్యంగా ఈ సంవత్సరం 6 లక్షల మెట్రిక్ టన్నుల చేపల ఉత్పత్తి చేయటమే లక్ష్యంగా మత్స్య శాఖ ముందుకు వెళ్తుంది అని పశుసంవర్ధక,మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు.గురువారం నాడు డా బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తాను మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత మొదటి క్యాబినెట్లోనే తెలంగాణ ప్రభుత్వం చేపల పెంపకానికి,మత్స్యకారుల జీవనోపాధి కల్పించే విధంగా మత్స్యశాఖ అభివృద్ధికి గతంలో ఎన్నడూ లేని విధంగా 33 జిల్లాల్లోని 26,326 నీటివనరుల్లో93.62 కోట్ల రూపాయలతో 84.62కోట్ల చేప పిల్లలు,28.60కోట్ల రూపాయలతో 10 కోట్ల చేప పిల్లల పంపిణీకి చేప పిల్లల కోసం122 కోట్ల బడ్జెట్ కేటాయించడం సంతోషంగా ఉంది అన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి,మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్యవాదములు తెలిపారు.పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత మత్స్యకారుల సంక్షేమం కోసం తన మొదటి సంతకం మత్స్యకారులకు 1.34 కోట్ల రూపాయల ప్రమాద భీమా పథకంపై చేశాను అని ఈ సందర్భంగా గుర్తు చేశారు.టెండర్ ప్రక్రియ త్వరలోనే ఉంటుంది.ఈ చేప పిల్లల పంపిణీ కార్యక్రమం వల్ల ప్రత్యక్షంగా 4.21 మత్స్యకారులకి, పరోక్షంగా 10లక్షల మందికి జీవనోపాధి లభిస్తుంది.కేవలం చేప పిల్లల ఉత్పత్తి చేయడమే కాకుండా మార్కెటింగ్ చేయడానికి అంతర్జాతీయ స్థాయిలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన మార్కెట్ ను రంగారెడ్డి జిల్లా కోహెడ ప్రాంతంలో 47.03 కోట్ల రూపాయలతో హోల్ సేల్ మార్కెట్ నిర్మాణం చేపడుతున్నాం అన్నారు. కోహెడ మార్కెట్ శంషాబాద్ విమానాశ్రయానికి దగ్గరగా ఉన్న నేపథ్యంలో ఎగుమతులు పెరుగుతాయి అందుకే ఈ ప్రాంతాన్ని ఎంచుకున్నాం అని తెలిపారు.అంతకాకుండా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన మార్కెట్లను శెరిగూడ (రంగారెడ్డి జిల్లా),ఆర్పల్లి ( నిజామాబాద్ జిల్లా) ప్రాంతాల్లో 2 కోట్ల రూపాయలతో హోల్ సేల్ మార్కెట్ల రూపాయలతో నిర్మాణం చేపట్టపోతున్నాం అన్నారు.ఇప్పటికే మహిళా సాధికారతలో భాగంగా సెర్ప్ సహకారంతో మహిళా సంఘాలకు వంటకాల తయారీ,మార్కెటింగ్ ఎలా చేయాలి శిక్షణా ఇచ్చి 35 మొబైల్ చేపల రిటైల్ అవుట్లెట్ అందించాం.గత 10 ఏళ్లలో చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో అనేక అవకతవకలు జరిగాయి. జవాబుదారీ తనంలేకుండా పోయింది.వీటిపై విజిలెన్స్ విచారణ జరుగుతుంది.ఈ సారి ఏలాంటి లోటుపాట్లకి తావులేకుండా చేప పిల్లల పంపిణీ పారదర్శకంగా జరిగేలా 6 అధికారులు,మత్స్య కారులు సంఘాల అధ్యక్షుడు,సభ్యులతో కూడిన కమిటీ పర్యవేక్షణలో 80 మిల్లిమీటర్ నుండి 100 మిల్లిమీటర్ సైజ్ చేప పిల్లల పంపిణీ జరుగుతుంది.ఈ కమిటీ నిరంతరం చేప పిల్లల ఎదుగుదలను పర్యవేక్షిస్తుంది.తద్వారా పక్కదోవ పట్టించేందుకు ఆస్కారం ఉండదు.అంతేకాకుండా చేప పిల్లల పంపిణీ సంబంధించి పరిమాణం,ఎన్ని చేపలు,ఆ ప్రాంత సంఘం,షికం పరిణామం ఎంత,సంఘం అధ్యక్షుడు మొబైల్ నెంబర్ కనిపించే విధంగా చెరువుల వద్ద బోర్డు ఏర్పాటు చేస్తున్నాం.రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వామ్యం కావాలి అని కోరుతున్నాను.ఈ పత్రికా సమావేశంలో మత్స్య శాఖ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి,మత్స్యశాఖ అధికారులు పాల్గొన్నారు

## రాహుల్ గాంధీ నియోజకవర్గంలో

# 71 వేల 977 దొంగ ఓట్లు..!

### బీజేపీ ఎంపీ రఘునందన్రావు



హైదరాబాద్ : రాయబరేలి రాజీనామా చేసి బ్యాలెట్ పేపర్తో ఎన్నికకు సిద్ధమా? అని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీని బీజేపీ ఎంపీ రఘునందన్రావు ప్రశ్నించారు. తాజాగా ఆయన మీడియాతో మాట్లాడారు. మొదట్లో బీజేపీ ఈవీఎంలను వ్యతిరేకించింది.. కానీ శాస్త్రీయ అధ్యయనం చేసిన తర్వాత ఈవీఎంలకి మద్దతు ఇచ్చామన్నారు. కాంగ్రెస్ గెలిస్తే ఈవీఎంలు కరెక్ట్.. ఓడితే రాంగ్ అంటున్నారు.. రాజీవ్ గాంధీ ఆలోచన ప్రోగ్రెస్, రాహుల్ గాంధీ ఆలోచన డిస్ట్రక్టివ్ అని విమర్శించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ను కాంగ్రెస్ వ్యతిరేకిస్తుందని.. బంగ్లాదేశ్ అక్రమ వలస రాహుల్ గాంధీ గెలిచిన రాయబరెలిలో 2 లక్షల ఓట్లపై అనుమానం ఉందని.. 71 వేల 977 ఫేక్ ఓటర్స్ ఉన్నారనన్నారు ఎంపీ రఘునందన్రావు. 92 వేల 447 మాస్ ఓటర్ నమోదు చేశారని 54 వేల ఫేక్ బర్త్ డే సర్టిఫికేట్లు పెట్టారని ఆరోపించారు. వయనాడ్, డైమండ్ హార్బర్ నియోజక వర్గాలపై కూడా అనుమానం ఉందన్నారు. డింపుల్, అఖిలేష్ యాదవ్ నియోజక వర్గాల్లో కూడా దొంగ ఓట్లు ఉన్నాయని చెప్పారు. తన నియోజకవర్గంలో కూడా రోహింగ్యలకి ఓటు ఇచ్చారన్నారు. ఫారిన్ ఆర్గనైజేషన్ లు ఏజెన్సీలు దేశ ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నం చేస్తున్నాయని.. ఫండింగ్ చేస్తున్నాయన్నారు. దొంగ ఓట్లుతో గెలిచారని కోర్టు చెబితే ఇందిరా గాంధీ ముఖం చూపించలేక కొంగు కప్పుకొని పోయిందని విమర్శించారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు బ్యాలెట్ పేపర్తో నిర్వహించాలని సూచించారు.

# తెలంగాణలో భారీ వరదలు..

## ఏడుపాయల వన దుర్గామాత ఆలయం మూసివేత..



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఎప్పుడూ లేని విధంగా కొన్ని గ్రామాల్లోని చెరువులు అలుగు పారుతున్నాయి. దీంతో ఆయా గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అయితే మెదక్ జిల్లాలో ప్రసిద్ధ పుణ్య క్షేత్రం అయిన ఏడుపాయల అమ్మవారి ఆలయానికి వరద ముంపు పొంచి ఉంది. ఇక్కడ మంజీర నదిలోకి నీరు విపరీతంగా వచ్చి చేరడంతో అధికారులు నీటిని కిందకు వదిలారు. దీంతో ఆ వరద ఈ ఆలయానికి చేరే అవకాశం ఉందని.. ముందుగానే ఆలయాన్ని మూసేశారు.

మెదక్ జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల వన దుర్గామాత ఆలయాన్ని భారీ వర్షాల కారణంగా అధికారులు, పూజారులు తాత్కాలికంగా మూసివేశారు. ఈ నిర్ణయం భక్తుల భద్రత దృష్ట్యా తీసుకున్నట్లు తెలియజేశారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షాల వల్ల సింగూరు ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో అధికారులు ప్రాజెక్టు గేట్లను ఎత్తివేసి, నీటిని దిగువకు వదులుతున్నారు.

ఈ నీరు ఆలయం ముందున్న మంజీరా నదిలోకి చేరుతోంది. ఏ క్షణంలోనైనా నదిలో వరద ప్రవాహం పెరిగే అవకాశం ఉన్నందున.. ముందు జాగ్రత్తగా ఈ చర్యలు తీసుకున్నారు. ఇంతకు ముందు కూడా భారీ వర్షాల కారణంగా ఆలయం దాదావు మునిగిపోయింది. ఈ సారి కూడా అదే పరిస్థితి తలెత్తే అవకాశం ఉందని.. భక్తులు ఎవరూ ఆలయానికి రావొద్దని అధికారులు తెలిపారు.

వరదల వల్ల పెరిగిన ప్రమాదాలు..

మంజీరా నదికి వరద ఉద్ధృతి పెరగడం వల్ల ఆలయ పరిసరాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉంది. ఈ పరిస్థితుల్లో భక్తులు, ప్రజలు ఆలయ ప్రాంగణంలోకి.. నది సమీపంలోకి రాకుండా ఉండేందుకు అధికారులు గట్టి చర్యలు చేపట్టారు. నది వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి.. ఎవరూ వెళ్లడానికి వీలు లేకుండా చేశారు.

ఆలయానికి వచ్చే మార్గాల్లో హెచ్చరిక బోర్డులు పెట్టారు. గతంలో కూడా ఏడుపాయల ఆలయం వర్షాలకు ముంపునకు గురైన సందర్భాలు ఉన్నాయి. ఈసారి అలాంటి పరిస్థితి రాకుండా ఉండేందుకు ప్రభుత్వం, దేవాదాయ శాఖ అధికారులు, స్థానిక యంత్రాంగం కలిసి పనిచేస్తున్నాయి. పవిత్రమైన ఈ ప్రదేశానికి వచ్చే భక్తులు అధికారుల సూచనలు పాటించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

తెలంగాణలో కురుస్తున్న భారీ వర్షాలు కేవలం ఏడుపాయల ఆలయంపైనే కాకుండా, రాష్ట్రంలోని ఇతర నదులు, ప్రాజెక్టులపైనా ప్రభావం చూపుతున్నాయి. ప్రాజెక్టుల గేట్లు ఎత్తివేయడం వల్ల దిగువన ఉన్న గ్రామాలు, పంట పొలాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసి.. అవసరమైన సహాయక చర్యలను సిద్ధం చేసింది. నదీ ప్రవాహాల పక్కన నివసించే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని అధికారులు సూచిస్తున్నారు.

# 25న కృష్ణయ్య సత్యాగ్రహ దీక్ష

- మా సహనాన్ని పరీక్షించకండి...
- రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించాలంటే ఎందుకు అడ్డంకులు
- బీసీలకు రిజర్వేషన్లు అమలు చేసే సత్తా రాష్ట్ర ప్రభుత్వానికి లేదా?
- 42 శాతం బీసీ రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లాలి లేకపోతే యుద్ధమే..
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం అధ్యక్షతన జరిగిన 14 బీసీ సంఘాల సమావేశంలో ఎంపీ ఆర్ కృష్ణయ్య



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలకు ఎట్టి పరిస్థితులలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తూ ఎన్నికలకు వెళ్లాలని ముఖ్యమంత్రికి రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. గురువారం 14 బిసి సంఘాల సమావేశానికి బి.సి సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం అధ్యక్షత జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వంతో ఘర్షణ వైఖరితో కాకుండా సామరస్య పూర్వకంగా చర్చలు జరపాలి. అసలు దీనికి పద్ధతి ఏమిటి రాష్ట్రప్రభుత్వం మొదట తనకున్న పూర్తి అధికారం వినియోగించి చివరగా కేంద్ర ప్రభుత్వం సహకారం తీసుకోవాలి. 42 శాతం రిజర్వేషన్లు సాధించడానికి ప్రభుత్వం పై వత్తిడి పెంచడానికి ఈ నెల 25న కృష్ణయ్య హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద సత్యాగ్రహ దీక్ష జరపాలని నిర్ణయించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున పూర్తి అధికారాలు వినియోగించుకోవడం లేదు. కేంద్రంపై నెట్టి తప్పించుకునే మార్గాలు చూస్తుంది. కొందరు మేధావులు, రాజకీయ పార్టీలు కేంద్రంతో పార్టీ సిద్ధాంతపరమైన విభేదాలతో వాస్తవాలు మాట్లాడకుండా రాజకీయ ఘర్షణ వైఖరితో కేంద్రాన్ని విమర్శిస్తు ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారు. అసలు రాష్ట్ర ప్రభుత్వం తనకున్న పూర్తి అధికారాలు అస్త్రాలు ఉపయోగించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి ఇష్టం లేక సమస్య పక్కదారి పట్టించడానికి ప్రయత్నం చేస్తుంది. కేంద్రంపై వ్యతిరేక ప్రచారం చేస్తుందని ప్రజలు భావిస్తున్నారు. కేంద్రంపై నెట్టి తప్పించుకొని ప్రయత్నం చేస్తుంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 246 డి6 టి6 ప్రకారం స్థానిక సంస్థలోని బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగ అధికారం ఇచ్చింది కావున అసెంబ్లీ చట్టం చేశారు జీవో తీసి వెంటనే ఎన్నికలు జరపవచ్చు ఏమైనా న్యాయమైన సమస్యలు భావిస్తే సుప్రీంకోర్టుకు ఎవరైనా వెళ్లిన బీసీలు, కేసులు గెలిచే అవకాశం ఉంది ఎందుకంటే జనాభా లెక్కలు ఉన్నవి అసెంబ్లీ చట్టం చేశారు అలాగే సుప్రీంకోర్టు అగ్ర కులకు 10శాతం రిజర్వేషన్లు పెట్టినప్పుడు కేసులో 50% సీలింగ్ ఎత్తివేసింది. పైగా ఇందిరా సహానీ కేసులో ఎంపరికల్ డాటా ఉంటే 50% సీలింగ్ ను అధిగమించవచ్చునని సుప్రీం కోర్టు అభిప్రాయం కూడా ఉన్నది. ఎంపరికల్ డాటా కూడా ప్రభుత్వం వద్ద వుంది కేసు సందర్భంగా 50 శాతం సీలింగ్ ఎత్తి వేసారు. కనుక మనం సుప్రీం కోర్టును ఆశ్రయించడం లో ఎంత మాత్రం తప్పులేదు. ఒకవేళ మాండమస్ పిటిషన్ గెలిస్తే అది మరో చరిత్ర అవుతుంది. ఇప్పుడు అన్ని కోణాల్లో చూస్తే కేసు గెలిచే అవకాశం ఉంది. చట్ట ప్రకారమైన న్యాయప్రకారము రాజ్యాంగపరమైన అవరోధాలు లేవు కావున సుప్రీం కోర్టులో కేసు గెలుస్తుంది.ఎందుకంటే రిజర్వేషన్లు పెంచడానికి న్యాయపరమైన – చట్టపరమైన రాజ్యాంగ పరమైన అవరోధాలు ఏమీ లేవు కేసు బలంగాయుంది. రిజర్వేషన్లు పెంచడానికి కులాల వారీగా లెక్కలు తీశారు అసెంబ్లీలో చట్టం చేశారు జీవో తీయకుండా కోర్టు కొట్టి వేస్తుందని ఊహాగానాలతో పెండింగ్లో పెట్టారు. జీవో తీసి ముందుకు వెళ్ళాలి. స్థానిక సంస్థల ఎన్నికలు జరిపే అధికారం ఎవరికి యుందనే తెలుస్తుంది. రాజ్యాంగం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వానికి యుంది. బీసీ రిజర్వేషన్లు కూడా నిర్ణయించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి యుంది.42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కామారెడ్డి డిక్లరేషన్ ఎవరు చేసారు. కాంగ్రెస్ చేసింది. అమలు చేసే భాద్యత కాంగ్రెసుది.బీజేపీ పై నెట్టి తప్పించుకొనే ఆలోచన మానుకోవాలి. అన్ని పార్టీల మద్దతు కూడా తీసుకొని 42 శాతం రిజర్వేషన్ సాధించాలి. బీసీ బిల్లుల అమలు విషయమై ప్రజా పోరాటంతో పాటు న్యాయపోరాటం కూడా చేయాల్సి ఉంది. రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన రెండు బీసీ బిల్లులు గవర్నర్ వద్ద పెండింగులో వున్నాయి. మూడు నెలలు గడిచి పోయింది. ఆ బిల్లులను వారు తిరస్కరించడం గాని ఆమోదించడం గాని చేయలేదు. గతంలో ఇదే మాదిరి తమిళనాడు ప్రభుత్వం బిల్లులను గవర్నర్కు పంపినప్పుడు గవర్నర్ సుదీర్ఘకాలం పాటు పెండింగ్లో పెట్టడం జరిగింది. ఈ విషయంలో తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టుకు పోవడం జరిగింది. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం బిల్లు అంగీకరించారు. మరొక విషయం ఒకవేళ గవర్నర్ ఆ బిల్లులను తిరస్కరించి ఉంటే అసెంబ్లీ రెండోసారి గవర్నర్ రెండోసారి పంపి వుండేది. రెండో సారి ఆ బిల్లుల్ని గవర్నర్కు పంపితే ఆమోదించాల్సిందేనని రాజ్యాంగం చెబుతుంది. కాబట్టి వాళ్లు ఆమోదించడం కానీ తిరస్కరించడం గాని ఇప్పటి వరకు చేయడం లేదు. అయితే కోర్టులు బీసీ రిజర్వేషన్కు వ్యతిరేకంగా ఉందనే వాదన కూడా వస్తుంది. మరి బిల్లుల విషయంలో కోర్టులు కూడా వ్యతిరేకంగా ఉన్నాయనుకుంటే కోర్టులో కూడా న్యాయ పోరాటం జరుగాల్సిందే. ఈ సమావేశంలో బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్, బి.సి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు జిల్లపల్లి అంజి, రాష్ట్ర బి.సి విద్యార్థి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పగిళ్ళ సతీష్, బి.సి ఐక్య వేదిక అధ్యక్షు లు జి.అనంతయ్య, బి.సి సంఘం అద్యక్షులు రాజేందర్, బి.సి రాష్ట్ర నాయకులూ అనురాధ గౌడ్, శివ, నిఖిల్, పద్మ, కిషోర్ యాదవ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అరెస్టులతో అణిచివేయాలని చూస్తే ఊరుకోం..

- రేవంత్ రెడ్డికి ఒక న్యాయం,దిందా రైతులకు ఇంకో న్యాయమా?
- పోడు రైతులకు న్యాయం చేయకపోతే పాదయాత్ర చేస్తాం
- బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



ఆసీఫాబాద్ : అటవీ అధికారుల ఆగడాలు,దౌర్జన్యాలు ఆపాలని,పోడు వ్యవసాయం చేసుకోవడానికి అనుమతించాలని దిందా గ్రామ పోడు రైతులు 400 కిలోమీటర్లు కాలినడకన హైదరాబాద్ వెళ్తే కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసి,మహిళలని కూడా చూడకుండా ఇబ్బంది పెట్టడాన్ని ఖండిస్తే ఎలా అరెస్ట్ చేస్తారని బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. అరెస్ట్ అయిన తర్వాత కార్యకర్తలతో కలిసి కౌటాల కేంద్రంలోని కొమురంభీమ్ విగ్రహం వద్దకు ర్యాలీగా వచ్చి రైతులనుద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,అరెస్టులతో పోరాటాన్ని ఆపాలని చూస్తే రేవంత్ రెడ్డికి తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. కాంగ్రెస్,బిజెపి ప్రభుత్వాలు పోడు భూముల సమస్యను పట్టించుకోకుండా రైతులకు అన్యాయం చేస్తున్నారన్నారు. కంచ గచ్చిబౌలిలో వంద ఎకరాల భూమిని రాత్రికి రాత నాశనం చూస్తే రేవంత్ రెడ్డి పై ఎందుకు కేసులు నమోదు చేయలేదని నిలదీశారు. రేవంత్ రెడ్డికి ఒక న్యాయం, పోడు రైతులకు ఇంకో న్యాయమా? అంటూ ప్రశ్నించారు.అటవీ అధికారులు రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఎన్ని కేసులు పెట్టారని అడిగారు. గతంలో లగచర్ల రైతులపై కేసులు పెట్టారని,కుందారం రైతులపై కేసులు పెట్టారని,ఇపుడు దిందా రైతులపై కేసులు పెడుతున్నారని,కాంగ్రెస్ సర్కార్ రైతు వ్యతిరేక ప్రభుత్వమని స్పష్టం చేశారు.

ఒకపక్క సామాజిక న్యాయం,బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అంటూనే,మరో పక్క బిసి రైతులను అరెస్టు చేస్తుందన్నారు. ఫోర్త్ సిటీ పేరుతో భూములు కబ్జా చేస్తున్నారని,మరోపక్క కోడిగుడ్ల కుంభకోణం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. స్థానిక బిజెపి ఎమ్మెల్యే ఎందుకు రైతులను పట్టించుకోవడం లేదని,కేంద్ర అటవీశాఖ మంత్రికి,మోడీ,అమిత్ షా లకు చెప్పి ఎందుకు న్యాయం చేయడం లేదన్నారు. అందుకే చేతకాని ఎమ్మెల్యే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే దిందా గ్రామం నుండి అటవీ అధికారుల క్యాంపులు తొలగించాలని డిమాండ్ చేశారు.400 కుటుంబాలు,మనుషుల ప్రాణాల కంటే కేవలం 7 పులుల సంక్షేమమే ముఖ్యమా అంటూ ప్రభుత్వాన్ని తప్పుబట్టారు. ఫారెస్టు అధికారుల ఆగడాలను ఆపకపోతే,రైతులందరి సమస్యలు పరిష్కరించకపోతే దిందా ప్రజలందరితో కలిసి బిఆర్ఎస్ పార్టీ నాయకులందరం పాదయాత్ర చేపడుతామని హెచ్చరించారు. దిందా రైతులను వారి భూముల్లో విత్తనాలు పెట్టుకునేందుకు అనుమతించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు లెండుగురే శ్యాంరావు,అర్షద్ హుస్సేన్,బండు పటేల్,విశ్వనాథ్,దాసరి ఉష,వరలక్ష్మి,కార్తీక్,సాయి,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# వాహనాల లైఫ్ టాక్స్ పెంపుతో జనం నడ్డి విరుస్తున్న రేవంత్

- పన్నుల భారం వేసి పేద ప్రజల రక్తం పీల్చాలని చూస్తున్నారు
- కాంగ్రెస్ దుర్మార్గ వైఖరిని తీవ్రంగా ఖండించాలి
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు



హైదరాబాద్ ఆదాయం సమకూర్చుకోవడంలో కాంగ్రెస్ పార్టీకి అపారమైన అనుభవం ఉందని భట్టి గారు చెప్పిన మాటలను రేవంత్ రెడ్డి ఈ రకంగా నిజం చేసి చూపిస్తున్నడని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు రేవంత్పై ఫైర్ అయ్యారు.

జీవో 53, 54 లతో కొత్త వాహనాలపై లైఫ్ ట్యాక్స్ పెంచి ప్రజలపై భారం వేసిండు. పేద, మధ్య తరగతి ప్రజలను దొంగ దెబ్బ కొట్టిండు రేవంత్ రెడ్డి అని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈరోజుల్లో ఏ ద్విచక్ర వాహనం కొనుగోలు చేసినా లక్ష దాటి ఉంటది. రైతులు, చిరు వ్యాపారులు ద్విచక్ర వాహనాలను వృత్తి, ఉపాధి పరంగా కొనుగోలు చేస్తుంటారు. లక్ష దాటిన ద్విచక్ర వాహనాలపై లైఫ్ టాక్స్ ను 12శాతం నుంచి 15శాతానికి పెంచడం దుర్మార్గం.బైక్ ఎక్స్ షోరూం ధర లక్షా 10వేలు ఉంటే, ఇప్పటి వరకు 13,200 లైఫ్ టాక్స్ కట్టాల్సి ఉండేది. తాజా పెంపుతో ఇది 16,500 లకు పెరుగుతుంది. ఇంత పెద్ద మొత్తంలో అదనపు భారాన్ని పేద, మధ్య తరగతి ప్రజలపై కాంగ్రెస్ వేస్తున్నదన్నారు హరీష్.కారు కొనుక్కోవాలనేది సాధారణంగా ఎవరికైనా ఉండే కోరిక. అప్పు చేసో, లోన్ తీసుకొనో మధ్య తరగతి ప్రజలు కొనుగోలు చేస్తుంటారు. వారి ఆశలపై కాంగ్రెస్ నీళ్ళు చల్లింది. 10లక్షలు లేనిదే కారు రాని పరిస్థితి. అలాంటి కార్ల మీద కూడా లైఫ్ టాక్స్ వేసి ప్రజల కోరికలను సొమ్ము చేసుకుంటున్నడు రేవంత్ రెడ్డి. 10–20 లక్షల కారు కొంటే 17శాతంగా ఉన్న పన్ను శాతాన్ని 18శాతానికి పెంచిండు. అంటే దాదావు 20 వేల అధిక భారం కొనుగోలు దారులపై కాంగ్రెస్ ప్రభుత్వం వేస్తున్నది. 20లక్షలు దాటితే రెండు శాతం, 50లక్షలు దాటితే మూడు శాతం. ఇట్ల అడ్డగోలుగా పన్నులు పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నడు. కమర్షియల్ వాహనాల పన్నులు కూడా పెంచిండు. 20లక్షల పైగా ఉంటే 20శాతంగా ఉన్న పన్నును 22శాతానికి, 50లక్షలు దాటితే 25శాతం పన్ను కట్టాలని నిర్ణయించిండు.కమర్షియల్ వెహికిల్స్ పై పన్ను పెంచడం వల్ల, చివరకు అది మార్కెట్ పై, ప్రజలపైనే ఆ భారం కూడా పడుతుంది. హ్యామ్ మోడల్ పేరిట రోడ్లను ప్రైవేటు కంపెనీలకు 15 నుంచి 20 సంవత్సరాల వరకు అప్పజెప్పే నిర్ణయం జరిగింది. హేమ్ మోడల్ కోసం రుణాలు సేకరించేందుకు టాక్స్ పెంచడం శోచనీయం. కంపెనీలకు మొబిలైజేషన్ అడ్వాన్సులు యాన్యుటీలు చెల్లించడం కోసం టోల్ ద్వారా వసూలు చేయబోమని చెబుతూ మరోవైపు దొంగదారిలో ఈ పన్నుల పెంపు చేయడం సిగ్గుచేటు.లైఫ్ టైం టాక్సులు, రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచడం ద్వారా ప్రజల రక్తం పీల్చుతున్నడు రేవంత్ రెడ్డి. బ్యాంకుల వద్ద అణాపైసా అప్పు వుట్టట్లేదని.. ఢిల్లీకి వెళితే అపాయింట్మెంట్ కూడా ఇవ్వట్లేదని, చెప్పులు ఎత్తుకెళ్లేందుకు వచ్చిన దొంగల్లా చూస్తున్నారన్నారు అన్న రేవంత్ రెడ్డి ఆదాయం కోసం పన్నులు విధించటమే మార్గంగా భావిస్తున్నడు. పేద, మధ్య తరగతి ప్రజల నడ్డి విరుస్తున్నడు. ఈ దుర్మార్గ తీరును తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు హరీష్ రావు.

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ GHMC
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయం, డివిజన్-19, ఎస్ఎల్పి జోన్, GHMC
'ఇ' ప్రొక్యూర్మెంట్ ప్రకటన
నిట్ నెం.13/EE/DIV.No.19/SLPZ/GHMC/2025-26, తేది: 13-08-2025
పని పేరు: సివిల్ పనుల సంఖ్య 1. అంచనా వ్యయం రూ. లక్షలలో : 9.80 లక్షలు. బిడ్స్ స్వీకరణకు డౌన్లోడ్ ప్రారంభ/ముగింపు తేది మరియు సమయం : 14-08-2025 మ॥ 2.00 గం॥ల నుండి 23-08-2025 మ॥ 1.00 గం॥ల వరకు. అధికారి పేరు మరియు చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-19, GHMC, శ్రీ బి. భద్రు, సెల్: 99899 30549. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్మెంట్ అనగా https://www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-19, (SLPZ), GHMC
DIPR.RO.No.-PP/CL/Advt/1/2025-26 , Dt: 19-08-2025

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ GHMC
చీఫ్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్, ఎల్.బి.నగర్ జోన్
టెండరు ప్రకటన
నిట్ నెం.05/CTO/LBNZ/GHMC/2025-26, తేది: 14-08-2025
క్రమ సంఖ్య: 1. మొత్తం పనుల సంఖ్య: 2. పని పేరు: 1. LB నగర్ జోన్, GHMCలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి బొలెరో వాహన ట్యూబ్లు & టైర్ల (215X75 R15) సేకరణ. 2. LB నగర్ జోన్, GHMCలో 5 మొబైల్ టాయిలెట్ల వార్షిక నిర్వహణ. అంచనా వ్యయం రూ. లక్షలలో: 43.24 లక్షలు. బిడ్స్ స్వీకరణకు డౌన్లోడ్ ప్రారంభ తేది మరియు సమయం : 18-08-2025 మ॥ 3.00 గం॥లకు. బిడ్స్ స్వీకరణకు ముగింపు తేది మరియు సమయం: 21-08-2025 మ॥ 3.00 గం॥లకు. టెక్నికల్ బిడ్ తెరచు తేది మరియు సమయం: 21-08-2025 మ॥ 3.30 గం॥లకు. ప్రైస్ బిడ్ తెరచు తేది మరియు సమయం: 21-08-2025 మ॥ 3.45 గం॥లకు. అధికారి పేరు మరియు చిరునామా: సిటిఓ, ఎల్.బి.నగర్ GHMC, జోనల్ ఆఫీస్, గడ్డిఅన్నారం, హైదరాబాద్, dctolbnz@gmail.com సెల్: 7995009122. తదుపరి వివరములను https://tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
సం/- చీఫ్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్, L.B. నగర్ జోన్, GHMC
DIPR.RO.No.6551-PP/CL/Advt/1/2025-26 , Dt: 14-08-2025

Standard Glass™
Customer Inspired Excellence
STANDARD GLASS LINING TECHNOLOGY LIMITED
CIN: L29220TG2012PLC082904
Regd. Office: D.12, Phase I, IDA, Jeedimetla, Hyderabad, Telangana, India, 500055
Corp. Office: 10th Floor PNR High Nest, Hydernagar KPHB Colony, Hyderabad, Telangana, India, 500085; Phone: +040 35182204
Email: corporate@standardglr.com; Website: www.standardglr.com

NOTICE is hereby given that, pursuant to provisions of the Companies Act, 2013 and rules made thereunder read with the circulars issued by the Ministry of Corporate Affairs (MCA) and the Securities and Exchange Board of India (SEBI) allowing the companies to hold their Annual General Meetings (AGMs) through Video Conferencing (VC) or Other Audio Visual Means (OAVM) and dispatch of AGM Notice and Annual Report electronically, the 13th AGM of the Company is scheduled to be held on Friday, the 12th day of September, 2025 at 03:00 PM through VC/OAVM in compliance with the circulars of MCA and SEBI.
For the above purpose, the AGM Notice and the Annual Report will be dispatched electronically to the e-mail addresses of the members registered with their respective Depository Participants as per the circulars of MCA and SEBI.
In this regard, the members whose e-mail IDs for all communications are not registered with their respective Depository Participants are hereby requested to register / update their e-mail IDs with their respective Depository Participants.
The AGM Notice and the Annual Report will also be made available on the website of the Company at www.standardglr.com and the same can also be accessed from the websites of the Stock Exchanges i.e., BSE Limited and National Stock Exchange of India Ltd. at www.bseindia.com and www.nseindia.com respectively.
The Company is providing remote e-voting facility as well as e-voting facility during the meeting. The members who have not registered their e-mail addresses with their respective Depository Participants can also cast their vote through remote e-voting system or through the e-voting facility provided during the meeting and the detailed procedure for remote e-voting and e-voting during meeting shall be given in the AGM Notice.
For Standard Glass Lining Technology Limited
Sd/-
Date: 14th August 2025
Place: Hyderabad
Kallam Hima Priya
Company Secretary and Compliance Officer

AU SMALL FINANCE BANK
Registered Office:19-A Dhuleshwar Garden, Jaipur, Rajasthan, India, 302001.
www.aubank.in
LOAN AGAINST GOLD - AUCTION NOTICE ON "AS IS WHERE IS" BASIS
The below mentioned borrower/s have been issued notices to pay their outstanding amounts towards the loan against gold facilities availed from AU Small Finance Bank Limited ("Bank"). Since the borrower/s has/have failed to repay his/their dues, we are constrained to conduct an auction of pledged gold items/articles on 22 AUGUST 2025 between 11:00 AM – 3:00 PM (Time) at below mentioned branches according to the mode specified therein. In the case of deceased borrowers, all conditions will be applicable to legal heirs. Please note that in the event of failure of the above auction, the bank reserves its right to conduct another auction without prior intimation.
E-Auction Branch Details (E-auction will be conducted by using Weblink - https://gold.samil.in)
ACHAMPET - 24660002448270 | BHUPALPALLY - 25660000328189 25660000518872 24660002133623 | BODHAN - 24660002455846 24660002469350 25660000394053 | CHITYALA - 25660000420435 25660000419148 24660002475318 24660002475758 | GAJWEL - 25660000476219 | GHANPUR - 24660002489442 24660002489092 24660002459619 | HANAMKONDA - WARANGAL - 24660002492525 25660000425276 25660000096284 24660002241919 24660002735480 24660002446674 25660000308907 25660000447755 25660000489115 | HUZURABAD - 24660002450525 25660000087791 24660002454438 25660000431325 25660000394413 24660002487125 25660000506305 25660000490402 24660002721496 | JAGTIAL - 25660000438552 25660000449011 | JANGAON - 24660002459959 24660002440644 | JOGIPET - 24660002471295 24660002482494 24660002475578 | KAMAREDDY - 24660002477314 24660002443419 | KARIMNAGAR - 25660000271945 25660000111607 25660000111597 | KHAMMAM - 24660002743754 25660000487018 | KORUTLA - 25660000443662 | KOTHAGUDEM - 24660002407788 25660000348541 | MAHABUBABAD - 24660002489572 25660000176994 25660000260375 | MANTHANI - 25660000463304 24660002791403 | MEDAK - 24660002747347 | MEHBOOBNAGAR - 24660002465947 | MIRIYALGUDA - 24660002724391 25660000437314 25660000626728 25660000477097 25660000032145 25660000387886 | MOTHKUR - 25660000144345 24660002463411 25660000545330 | NAGARKURNOOL - 24660002500273 25660000189879 | NARAYANAPET - 24660002636326 | NARAYANKHED - 24660002494182 24660002560548 | NARSAMPET - 24660002491767 | PARKAL - 25660000392936 25660000225173 24660002488614 24660002455956 25660000406653 24660002471275 25660000187663 24660002495930 25660000064775 25660000437304 25660000426665 25660000260675 25660000436845 24660002489302 24660002650849 | PEDDAPALLE - 24660002478093 | SANGAREDDY - 24660002490949 | SHADNAGAR - 25660000488786 | THORRUR - 24660002003118 | VEMULAWADA - 25660000411453 25660000401662 25660000517594 25660000195067 24660002492035 | WANAPARTHY - 25660000382205 25660000459132 | YADADRI-BHONGIR - 24660002475438 |
Note: The auction is subject to certain terms and conditions mentioned in the bid form, which is made available before the commencement of auction.
Sd/-
Manager
AU Small Finance Bank Limited

సూర్య
హైదరాబాద్
శుక్రవారం
15 ఆగస్టు 2025



సంపాదకీయం
editpage@suryaa.com

## రిక్ 'సూపర్ రిక్' కాబోతుంది!

ప్రపంచ ఆర్థిక రంగం ఇప్పుడు వేగంగా మారిపోతోంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, వాణిజ్య సమస్యలకు ప్రధాన పరిష్కారంగా సుంకాల యుద్ధాన్ని మరింత దూకుడుగా ముందుకు తీసుకెళ్తున్న క్రమంలోబీదిగుమతులపై పెరుగుతున్న సుంకాలు, కఠిన వాణిజ్య ఆంక్షలు, ఒక్కొక్క దేశంపై పెరుగుతున్న ఆర్థిక ఒత్తిడి – ఇవన్నీ ట్రంప్ విధానాల ముఖ్య ఆయుధాలుగా మారాయి. ఆయన ఈ రేసులో వేగం పెంచుతున్న కొద్దీ, అమెరికా ఆధిపత్యానికి వ్యతిరేకంగా ఒక కొత్త శక్తి సమీకరణం పుట్టుకొస్తోంది.ఆ శక్తి పేరు–రిక్ కూటమి. రష్యా, భారత్, చైనా మూడు భిన్న భౌగోళిక ప్రాంతాలకు చెందిన ఈ మహాశక్తులు, ట్రంప్ సుంకాల ఒత్తిడిని తట్టుకునేందుకు మాత్రమే కాక, అమెరికా ఆర్థిక, రాజకీయ ఆధిపత్యానికి దీర్ఘకాలిక సవాలు విసరడానికి ఐక్యమవుతున్నాయి.

రిక్ కూటమి అంటే రష్యా, భారత్, చైనా. ఈ మూడు దేశాలు కలిసే సమ యంలో, వారి బలాలు ఒకదానికొకటి మద్దతుగా నిలుస్తాయి. దీంతో అమెరికా వంటి దేశానికి సవాలు ఇచ్చే స్థాయికి చేరతాయి.ఆయుధ బలంలో రష్యా అత్యాధునిక క్షిపణులు, సబ్మెరైన్లు, యుద్ధ విమానాలు తయారు చేస్తుంది. భారత్ పెద్ద సైనిక బలాన్ని, అణు సామర్థ్యాన్ని కలిగి ఉంది. చైనా నౌకాదళం, హైపర్సోనిక్ క్షిపణులు, సైబర్ యుద్ధ సామర్థ్యం పెంచుతోంది. ఈ మూడు దేశాలు కలసి ఆయుధ పరిశోధన, ఉత్పత్తి చేయడం వల్ల, అమెరికా రక్షణ బలానికి ధీటుగా నిలవొచ్చు. ఆర్థిక బలం విషయానికి వస్తే, చైనా ప్రపంచంలో రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశం, ఐటి, ఫార్మా, వ్యవ సాయంలో బలం ఎక్కువ. రష్యా ఇంధన వనరులలో (గ్యాస్, చమురు) బలమైన దేశం.సాంకేతిక బలంలో చైనా 5జి , ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం కంప్యూటింగ్ లో ముందుంది. భారత్ అంతరిక్ష పరిశోధన, సాఫ్ట్వేర్, ఔషధ పరిశ్రమలో బలం కలిగి ఉంది. రష్యా రక్షణ, అణు శక్తి, అంతరిక్ష సాంకేతికతలో నైపుణ్యం కలిగింది. వీరి సాంకేతిక బలం కలిస్తే, అమెరికా టెక్నాలజీ, రక్షణ రంగంలో గట్టి పోటీ ఎదుర్కోవాలి.రష్యా, భారత్, చైనా పరస్పర సైనిక శిక్షణ, ఆయుధ పరిశోధన, వ్యూహా త్మక కార్యకలాపాల్లో సహకరించుకునే అవకాశం ఉంటుంది. రక్షణ రంగంలో భాగస్వామ్యం పెరగడం వల్ల, రిక్ దేశాల సైనిక సామర్థ్యం మరిం త బలపడుతుంది. అమెరికా సుంకాల వల్ల వచ్చిన ఒత్తిడి కూడా ఈ సైనిక బలం ద్వారా ఎదుర్కోవచ్చు.రిక్ కూటమి విజయానికి ప్రధాన కారణం మూడు రంగాల్లో గల సహకారం. ఆయుధాలు, ఆర్థికం, సాంకే తికతలో వీరి బలాలు కలిసినప్పుడు, అమెరికా మీద నేరుగా ప్రభావం చూపగలరు.

ఆర్థిక సహకార పరంగా చూస్తే రిక్ దేశాలు పరస్పర వాణిజ్యాన్ని బ్రిక్స్ కరెన్సీతో నిర్వహిస్తాయి. డాలర్ ఆధారిత లావాదేవీలు తగ్గడం, మార్పిడి ఖర్చులు తగ్గడం, దేశాల మధ్య కొత్త ఆర్థిక ఒప్పందాలు ఏర్పడటం బీఇవన్నీ ట్రంప్ సుంకాల ప్రభావాన్ని తగ్గిస్తాయి. వీరు ఇతర దేశాలతో కూడా సహకారం పెంచడం ద్వారా, రిక్ వ్యవస్థను ప్రపంచంలో మరింత ఆకర్షణీయంగా మార్చుతారు.సాంకేతిక సహకార విషయంలో చూస్తే , చైనా, భారత్, రష్యా తమ పరిశోధన, అభివృద్ధి రంగాల్లో నైపుణ్యాలను పంచుకుం టున్నాయి. 5జి,ఏ ఐ, క్వాంటం కంప్యూటింగ్, అంతరిక్ష పరిశోధన, రక్షణ సాంకేతికత, ఫార్మా పరిశ్రమలో భాగస్వామ్యం పెరగడం వల్ల, రిక్ దేశాలు అమెరికా టెక్నాలజీ ఆధిపత్యాన్ని సవాలు చేయగలవు.మొత్తం మీద చూసుకుంటే, ఈ మూడు రంగాల్లో సహకారం రిక్ కూటమి శక్తిని మరింత సమగ్రంగా, సమర్ధవంతంగా తయారుచేస్తుంది. ట్రంప్ సుంకాలు ఎంత వేగంగా పెరిగినా, రిక్ వ్యూహాలు వాటిని ఎదుర్కొని, అమెరికా ప్రభావాన్ని తగ్గించగలవు.

రిక్ దేశాలు తమ ఆర్థిక సంబంధాలను మరింత బలంగా చేసుకునే దిశగా బ్రిక్స్ కరెన్సీని ప్రవేశపెట్టడానికి సిద్ధమవుతున్నాయి. దీని ప్రధాన లక్ష్యం ప్రపంచంలో వాణిజ్య మార్పిడి కోసం డాలర్ ఆధారిత వ్యవస్థను తగ్గించడం.డాలర్ ఆధిపత్యం కారణంగా, ప్రపంచ దేశాలు అమెరికా ఆర్థిక విధానాలపై ఆధారపడి ఉంటాయి. ప్రతి దేశం డాలర్ లావాదేవీల కోసం ఖర్చులు చెల్లించాలి. బ్రిక్స్ కరెన్సీ ఉంటే, రిక్ దేశాలు పరస్పర వాణిజ్యాన్ని తమ స్థానిక కరెన్సీల్లో చేయగలవు. ఇది డాలర్ ప్రభావాన్ని బలహీనపరుస్తుంది.

డాలర్ ఆధిపత్యం తగ్గితే, అమెరికా ట్రంప్ సుంకాల విధానం ప్రభావం తక్కువ అవుతుంది. మిగిలిన దేశాలు కూడా రిక్ కూటమిలో చేరడం వల్ల, అమెరికా ఒత్తిడికి వ్యతిరేకంగా నిలబడవచ్చు. బ్రిక్స్ కరెన్సీ ద్వారా లావాదేవీలు వేగవంతంగా, తక్కువ ఖర్చుతో జరగడం, ఇతర దేశాలకూ లాభదాయకంగా ఉంటుంది.అంతేకాక, ఈ కొత్త కరెన్సీ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో స్థిరత్వాన్ని ఇవ్వగలదు. డాలర్ ఆధారిత వ్యవస్థ తగ్గడం వలన, రిక్ దేశాలు ప్రపంచంలో కొత్త ఆర్థిక శక్తిగా ఎదుగుతాయి. దీని ప్రభావం ట్రంప్ సుంకాల యుద్ధానికి ప్రత్యామ్నాయం అవుతుంది.బ్రిక్స్ కరెన్సీ ప్రపంచ దేశాల ఆర్థిక స్వతంత్రానికి మార్గం చూపుతోంది. డాలర్ ఆధిపత్యం తగ్గడం, అమెరికా ఆర్థిక ఒత్తిడి ప్రభావం తగ్గడం, ట్రంప్ సుంకాలను ఎదుర్కోవడానికి రిక్ కూటమిని మరింత బలపరుస్తుంది.

ఇప్పుడు జరుగుతున్న పరిణామాలను గమనిస్తేబీ రిక్స్ కూటమి (రష్యా, భారత్, చైనా) భవిష్యత్తులో ప్రపంచంలో సూపర్ శక్తిగా ఎదుగుతుందనడం లో సందేహం లేదు. ట్రంప్ సుంకాలు, అమెరికా ఒత్తిడి, డాలర్ ఆధి పత్యం వంటి ప్రతిబంధకాల మధ్య, రిక్స్ వ్యూహాలు సైనిక, ఆర్థిక, సాంకేతిక రంగాల్లో సమగ్ర సమన్వయం ద్వారా ఒక బలమైన ప్రత్యామ్నాయాన్ని సృష్టిస్తున్నాయి. బ్రిక్స్ కరెన్సీ ప్రవేశం, వాణిజ్య మరియు పెట్టుబడి భాగస్వామ్యాల విస్తరణ, ఇతర దేశాల సభ్యత్వం ద్వారా, రిక్స్ కూటమి ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో స్థిరమైన, స్వతంత్ర కేంద్రంగా నిలవగలదు.

రిక్స్ వ్యూహం కేవలం శక్తి సమీకరణాన్ని మాత్రమే మార్చడం కాదు, ప్రపంచ దేశాలకు ఒక సుస్థిర, సమర్థవంతమైన, స్వతంత్ర మార్గాన్ని చూపించే దిక్సూచి కూడా. ఇది సైనిక భద్రత, ఆర్థిక స్వాతంత్ర్యం, సాంకేతిక ఆధిపత్యాన్ని సమీకరించడం ద్వారా, ప్రపంచ వ్యాప్తంగా శక్తి సమతుల్యతను సృష్టిస్తుంది. అమెరికా ఒత్తిడిని ఎదుర్కోవడం మాత్రమే కాక, రిక్స్ కూటమి భవిష్యత్తులో అంతర్జాతీయ ఆర్థిక, సాంకేతిక, రాజకీయ శక్తి సమీకరణలో కీలక పాత్ర పోషిస్తుంది.భవిష్యత్తులో, రిక్స్ కూటమి ప్రపంచంలో ఒక సూపర్ శక్తిగా ఎదిగి, అమెరికా ఆధిపత్యాన్ని సవాలు చేస్తూ, కొత్త శక్తి సమీకరణాన్ని సృష్టించిబీ ప్రపంచ దేశాలకు ఒక ప్రతిస్థిర, స్థిరమైన, స్వతంత్ర శక్తి కేంద్రం గా మారి, ప్రపంచానికి కొత్త దిశను చూపుతుందనడంలో సందేహం లేదు!

# భారతదేశం .. నెహ్రూ నుండి మోడీ దాకా!

తేజస్వి
హైదరాబాద్

- ఎనిమిది దశాబ్దాల భారతావని పయనం
- రాజకీయంగా,ఆర్థికంగా మున్ముందుకు
- ప్రజాస్వామ్య నిర్వహణలో అందెవేసిన ఘనత
- ఇతర దేశాలతో సమన్వయంతో వ్యవహారాలు
- అంతర్జాతీయ సంబందాల్లోను ముందుకు దూసుకుపోతున్న భారతావని
- ఈ దేశపురోగమనంలో నాయకులు చూపిన నాయకత్వ పటిమ

**భారతదేశం 79 వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటోంది ఈ రోజు. దాదాపు ఎనిమిది దశాబ్దాలభారతదేశ పయనం రాజకీ యందగా, ఆర్థికంగా కూడా గొప్పగా ఉంది. ప్రజాస్వామ్య నిర్వహణలోనూ, అనిశ్చిత పరిస్థితుల్లో సమన్వయంతో వ్యవహరించడంలో నూబీ అంతర్జాతీయ సంబందాల్లోను భారత్ ముందుకు దూసుకుపోతూ ఉంది. దీనికినాటి నాయకుల నుండి నేటి నాయకుల వరకూ అందరి కృషి ఉంది.**

ఈ సందర్భంగా వారి కృషిని స్మరించుకోవడం అంటే ఈ స్వాతం త్ర్య స్ఫూర్తిని పాటించడమే. మహాత్మాగాంధీ,నెహ్రూ,ఇందిరా గాంధీ, వల్లభాయి పటేల్,సుబాష్ చంద్రబోస్ ,ఇందిరా గాంధీ నుండి నేటి మోడి వరకూ నాయకులు చూపిన నాయకత్వ పటిమను గుర్తు చేసుకుందాం.

**మహాత్మా గాంధీ:**



భారత స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీ ఒక అసాధారణ నాయకుడు. ఆయన అహింసా, సత్యాగ్రహం, త్యాగం, ప్రజల అవగాహన వంటి నైతిక, ఆధ్యాత్మిక సిద్ధాంతాల ద్వారా దేశ ప్రజలను స్వాతంత్ర్య సాధనలో ముందుకు నడిపించారు. గాంధీ దార్శనికత మరియు సూత్రప్రాయ దృక్పథం భారతీయులకి కేవలం రాజకీయ మార్గదర్శకత్వం మాత్రమే కాక, జీవన విధానంలోనూ మార్గనిర్దేశకంగా నిలిచింది. మహాత్మా గాంధీ నాయకత్వంలో భారత ప్రజలు సహనశీలత, సామూహిక చైతన్యం వంటి విలువలను అలవర్చుకున్నారు. ఆయన ఉద్దేశ్యం ఒక దేశాన్ని ఆధ్యాత్మిక, సామాజిక, రాజకీయ పరంగా సమర్థవంతంగా నిర్మించడం. గాంధీ సత్యాగ్రహ, అహింసా ఉద్యమాలు బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా ఉండే శక్తి, సమర్ధతను సృష్టించాయి. సులభమైన, ప్రజలకు సానుకూలమైన మార్గంలో స్వాతంత్ర్య సాధనానికి ఆయన ప్రజలను ప్రేరేపించారు.

మహాత్మా గాంధీ సామాజిక సమానత్వాన్ని కూడా ప్రోత్సహించారు. ప్రజలలో మధ్యతరగతి, దళిత, మహిళల హక్కులు, వలసల, ఆర్థిక అసమానతలు వంటి సమస్యలను పరిష్కరించడానికి ఆయన పాలనలో చట్టసమ్మత మార్గాలను సూచించారు. ఆయన నాయకత్వం భారతీయ సమాజంలో సామాజిక సమానత్వం, న్యాయం, సామూహిక చైతన్యంని పెంపొందించడంలో కీలకంగా నిలిచింది.గాంధీ నాయకత్వం భారతదేశాన్ని అంతర్జాతీయ వేదికలో గౌరవనీయ దేశంగా నిలిపింది. బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా అహింసా ఆధారిత ఉద్యమాలు, సామూహిక నిరసనలు ప్రపంచానికి చూపిన ప్రత్యేకత, భారత స్వాతంత్ర్య సాధనానికి గ్లోబల్ గుర్తింపు తెచ్చాయి. ఆయన సూత్రాలు, దార్శనికత భవిష్యత్తులో భారత రాజకీయ, సామాజిక, సాంస్కృతిక నిర్మాణానికి స్థిరమైన ఆధారమయ్యాయి.

మహాత్మా గాంధీ గొప్పతనం భారతీయులకు ప్రేరణ మాత్రమే కాక, సమకాలీన నాయకుల, స్వాతంత్ర్యోద్యమానికి ఎదుర్కొన్న ప్రతి దశలో ధైర్యం, పట్టుదల, సత్యానికి అంకితభావం అందించింది. ఆయన సూత్రాల ద్వారా దేశం సామాజిక, రాజకీయ, ఆర్థిక, సాంకేతిక అభివృద్ధికి మౌలిక పునాది ఏర్పడింది.

మహాత్మా గాంధీ నాయకత్వం భారత స్వాతంత్ర్య పోరాటంలో, ప్రజల చైతన్యంలో, సమాజ అభివృద్ధిలో, భవిష్యత్తు దిశానిర్దేశంలో ఒక మౌలిక, స్థిరమైన, అక్షయ ప్రభావం చూపింది. ఆయన సూత్రాలు, దార్శనికత, నాయకత్వం భారతదేశం అంతర్జాతీయ స్థాయిలో గౌరవనీయ, సమర్థవంతమైన దేశంగా ఎదగడానికి నిరంతరం ప్రేరణనిస్తాయి.

**జవహర్లాల్ నెహ్రూ:**



భారత స్వాతంత్ర్యం సాధించిన తర్వాత, జవహర్లాల్ నెహ్రూ దేశానికి ప్రథమ ప్రధానమంత్రి గా ఎన్నికయ్యారు. ఆయన నాయకత్వం భారతదేశం సమగ్ర అభివృద్ధి దిశలో నడిపేం దుకు కీలకమైంది. నెహ్రూ యొక్క ప్రధాన దృష్టి దేశానికి ఆధునిక, పరిశోధన, వి ద్య , పారిశ్రామిక మరియు సాంకేతిక అభివృద్ధిని తీసుకొచ్చే దానిలో కేంద్రీకృతమైంది. ఆయన సమగ్ర దృష్టి దేశ రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల స్థిరత్వాన్ని సృష్టించడమే కాకుండా, భవిష్యత్తులో భారత్ గ్లోబల్ స్థాయిలో ఒక ప్రభావవంతమైన దేశంగా నిలవడానికి పునాది పడించింది.

నెహ్రూ సోషలిజం విధానాలు, ప్రణాళికా విధానాలు దేశంలో సమానత్వాన్ని, సమగ్ర అభివృద్ధిని ప్రేరేపించాయి. ఆయన మౌలిక సౌకర్యాల అభివృద్ధి, కొత్త పరిశ్రమల స్థాపన, విద్యా కేంద్రాల ఏర్పాటు, రహదారుల, విద్యుత్ ప్రాజెక్టుల ప్రారంభం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థను బలపరచడం ప్రారంభించారు. భారతదేశంలో మొదటి పంచ వర్ష ప్రణాళికలు నెహ్రూ ఆధ్వర్యంలో రూపుదిద్దాయి, ఇవి దేశంలోని వ్యవసాయం, పారిశ్రామిక రంగం, శాస్త్ర పరిశోధనలను సమన్వయం చేస్తూ, సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్నవి.ప్రధానంగా, నెహ్రూ భారతీయ విద్యా వ్యవస్థకు ముఖ్యమైన మార్గదర్శకత్వం అందించారు. ఆయన ఆధ్వర్యంలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, ఐఐటిలు మరియు అనేక పరిశోధనా కేంద్రాలు స్థాపించబడ్డాయి. దేశానికి శాస్త్ర, సాంకేతిక, అంత రిక్ష పరిశోధనలో ఆధునికత ఇవ్వడం ద్వారా, నెహ్రూ దేశాన్ని భవిష్యత్తులో అంతర్జాతీయ వేదికపై నిలిపే దిశలో పని చేశారు. ఆయన పరిష్కరించిన విద్యా విధానాలు, పరిశ్రమలు, మౌలిక సౌకర్యాల ప్రాజెక్టులు భారతదేశం ఆధునికత దిశలో ముందుకు రావడంలో నైపుణ్యం తో కూడిన దిశానిర్దేశకంగా నిలిచాయి.

సామాజిక విధానాల విషయంలో, నెహ్రూ ధర్మనిరపేక్షత, సమానత్వం, సామాజిక న్యాయం పై దృష్టి పెట్టారు. మతపరమైన మరియు సామాజిక విభిన్నతను సమతు ల్యం చేయడం, దళిత, మహిళల హక్కులను ముందుకు తెచ్చడం ద్వారా సమాజంలో సమానత్వాన్ని పెంచారు. ఆయన నాయకత్వంలో భారతదేశం రాజకీయ, సామాజిక భవన నిర్మాణం, చట్ట పరిరక్షణ వ్యవస్థలో స్థిరత్వం సాధించింది.

నెహ్రూ అంతర్జాతీయ విధానాలు కూడా దేశానికి ప్రపంచ గుర్తింపు తెచ్చాయి. జవహర్లాల్ నెహ్రూ నాయకత్వం భారతదేశం స్వతంత్ర, ఆధునిక, సమగ్ర అభివృద్ధి దిశలో ముందుకు నడిపించడంలో మైలురాయిగా నిలిచింది. ఆయన సమగ్ర, స్థిరమైన, భవిష్యత్తు దృష్టికోణం దేశానికి గౌరవం, సామాజిక సమానత్వం, సాంకేతిక ప్రగతి, ఆర్థిక స్థిరత్వం అన్నీ అందించడానికి కీలకమయ్యాయి.

**సర్దార్ వల్లభాయ్ పటేల్:**



స్వతంత్ర భారతదేశానికి నెహ్రూ తర్వాతి ముఖ్య నాయకుల్లో ఒకరు సర్దార్ వల్లభాయ్ పటేల్. దేశ భూభాగ ఐక్యత, రాష్ట్రాల విలీన స్థిరత్వం, కేంద్ర–రాష్ట్ర సంబంధాల సమతుల్యం కోసం ఆయన చేసిన కృషి అత్యంత గౌరవనీయ–ంమైనది. స్వాతంత్ర్యం తర్వాత భారతదేశంలో అనేక రాష్ట్రాలు, ప్రిన్స్ లి స్టేట్స్ (ప్రిన్సు ఆధీనంలో ఉన్న రాష్ట్రాలు) స్వతంత్రంగా ఉండే అవకాశాలు ఉన్నప్పుడు,దేశం ఒకటిగా, సమగ్రంగా ఉండేలా చేయడం %–% పటేల్ యొక్క ప్రధాన లక్ష్యం. పటేల్ యొక్క నాయకత్వం రాజకీయ, భౌగోళిక స్థిరత్వం కోసం కీలకంగా నిలిచింది. ఆయనే భారతదేశంలోని 562 ప్రిన్స్ లి స్టేట్స్ విలీనానికి దిశానిర్దేశం చేశారు. "ఐరన్ మాన్ ఆఫ్ ఇండియా"గా పిలవబడిన ఆయన, ఆయన పట్టుదల, దృఢ సంకల్పం, రాజకీయ చతురత ద్వారా రాష్ట్రాలను భారతపదంలోకి విలీనం చేయించారు. ఈ విధానం ద్వారా కేంద్రం–రాష్ట్ర వ్యవహారాల సమతౌల్యం, దేశ భద్రత, భూభాగ ఐక్యత సాధించబడింది.

పటేల్ కృషితో దేశంలో కేంద్ర పాలనకు, రాష్ట్ర పాలనకు మధ్య సమన్వయం ఏర్పడింది. కేంద్రం–రాష్ట్ర సమస్యల పరిష్కారంలో పటేల్ చూపిన వ్యూహాత్మకత, నిర్ణయదక్షత, నెహ్రూ పాలనకు బలమైన మద్దతుగా నిలిచింది. రాయల రాష్ట్రాల విలీన ప్రక్రియ, సాంఘిక మరియు ఆర్థిక సమీకరణలో సజావుగా జరుగుతున్నదని నిర్ధారించడం %–% ఇది పటేల్ నేతృత్వంలో సాధించబడింది.

వల్లభాయ్ పటేల్ భారత భద్రత, ఐక్యత, ప్రజాస్వామ్య వ్యవస్థను బలపర్చడంలో కూడా కీలక పాత్ర పోషించారు. దేశంలో ఏకగ్రీవ సైనిక, పోలీసులు, న్యాయ, ఆర్థిక వ్యవస్థలకు సరైన ప్రణాళికలు అమలు చేశారు. రాష్ట్రాల సమస్యలను సమతౌల్యంగా, శాంతియుతంగా పరిష్కరించడం ద్వారా భద్రతా వాతావరణాన్ని సృష్టించారు. ఆయన నాయకత్వంలో భారతదేశం ఏకైక దేశంగా, ఆర్థిక మరియు రాజకీయ స్థిరత్వంతో ముందుకు సాగింది.పటేల్ నాయకత్వం సామాజిక దిశలోనూ ప్రాముఖ్యత కలిగింది. వివిధ ప్రాంతాల ప్రజల మధ్య భేదాలు, సాంస్కృతిక, భాషా వైవిధ్యాలను సమతౌల్యం చేయడం, సమాన హక్కులను కల్పించడం %–% ఇవన్నీ ఆయన ప్రధాన కృషి. సాంఘిక సమన్వయం, భద్రతా మరియు ఆర్థిక అభివృద్ధి పటేల్ ధ్యేయాల్లో ఒకటిగా నిలిచాయి.

మొత్తం మీద, వల్లభాయ్ పటేల్ దేశ ఐక్యత, రాజకీయ స్థిరత్వం, భవిష్యత్తు అభివృద్ధి కోసం సుస్థిర పునాది వేసిన నాయకుడు. ఆయన పట్టుదల, చతురత, దృఢ సంకల్పం దేశాన్ని గ్లోబల్ రాజకీయ, భౌగోళిక, సామాజిక స్థిరత్వం కలిగిన అభివృద్ధి దిశలో నడిపించడంలో అసాధారణమైన ప్రేరణ. పటేల్ కార్యాచరణ ద్వారా భారతదేశం ఒక సమగ్ర, ఐక్యమైన, బలమైన, స్థిరమైన దేశంగా నిలిచింది.

**సుభాష్ చంద్రబోస్:**



భారత స్వాతంత్ర్య ఉద్యమంలో సుభాష్ చంద్రబోస్ ఒక అత్యంత సాహసోపేత, దృఢమైన నాయకుడు. ఆయన నాయకత్వం భారత స్వాతంత్ర్య పోరాటానికి శక్తివంతమైన మద్దతు, వ్యూహాత్మక దిశ, ప్రపంచ గుర్తింపు తెచ్చింది. బోస్ తన జీవితాన్ని, ప్రజల కోసం నిష్ఠ, దేశభక్తితో సమర్పించారు. ఆయనకు 'నేతాజీ' అనే గౌరవపూర్వక హోదా ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది.

సుభాష్ చంద్రబోస్ ప్రధానంగా భారత నేషనల్ ఆర్మీ స్థాపన ద్వారా భారత ప్రజలలో ధైర్యం, సంకల్పం, స్వాతంత్ర్య కోసం పోరాట ఆవేశాన్ని రేకెత్తించారు. ఐ ఎన్ ఏ ఏర్పాటు చేయడం ద్వారా భారతీయులలో రాజకీయ అవగాహన, సైనిక సమర్థత, ప్రపంచ గుర్తింపు ఏర్పడింది. బోస్ సైనిక వ్యూహాల, దేశీయ మరియు అంతర్జాతీయ సంబంధాల ద్వారా భారత స్వాతంత్ర్య ఉద్యమాన్ని మరింత వేగవంతం చేశారు. బోస్ నాయకత్వంలోని ఐ ఎన్ ఏ ద్వారా సైనిక, వ్యూహాత్మక ప్రణాళికలు భారత స్వాతంత్ర్య పోరాటానికి ఉపయోగపడ్డాయి. ఆయన యూరప్, జపాన్, బర్మా వంటి ప్రాంతాల్లో గ్లోబల్ మద్దతు సంపాదించి, బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా వ్యూహాత్మక ప్రయత్నాలు చేశారు. ఆయన ప్రజలకు ధైర్యం, ఉత్సాహం, దేశభక్తిని ప్రసాదించడం ద్వారా స్వాతంత్ర్య ఉద్యమానికి కొత్త ఊతాన్ని ఇచ్చారు.

సుభాష్ చంద్రబోస్ నాయకత్వం దేశీయంగా మాత్రమే కాక, అంతర్జాతీయంగా భారత స్వాతంత్ర్య ఉద్యమానికి గుర్తింపు తీసుకొచ్చింది. ఆయన వ్యూహాత్మక ఆలోచనలు, సైనిక ప్రణాళికలు, గ్లోబల్ నాయకులతో చేసిన సంబంధాలు భారత స్వాతంత్ర్య సాధనంలో కీలక ఘట్టంగా నిలిచాయి. ఆయన ధైర్యం, పట్టుదల, నాయకత్వం భారత ప్రజలందరికీ స్ఫూర్తి అయ్యింది.

బోస్ సామాజికంగా కూడా ప్రభావవంతంగా ఉన్నారు. జాతి, మత, ప్రాంతం పరమైన భేదాలను దాటుతూ, ప్రతి భారతీయుడిని స్వాతంత్ర్య పోరాటంలో భాగస్వామ్యంగా మార్చడంబీఆయన ప్రత్యేకత. ఆయన నాయకత్వం దేశ ప్రజలను ఒకతిరిగి, సమగ్ర సమాజాన్ని నిర్మించడానికి ప్రేరేపించింది. సుభాష్ చంద్రబోస్ నాయకత్వం భారత స్వాతంత్ర్య ఉద్యమంలో శక్తివంతమైన, సాహసోపేత, వ్యూహాత్మక ఘట్టం. ఆయన సైనిక, రాజకీయ, గ్లోబల్ వ్యూహాలు భారత దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో, భవిష్యత్తులో స్థిరమైన, సమగ్ర, గౌరవనీయమైన దేశం నిర్మించడంలో అనన్యమైన ప్రేరణగా నిలిచాయి. బోస్ గొప్పతనం భారత ప్రజలకు ధైర్యం, పట్టుదల, దేశభక్తి, స్వతంత్ర భావన %–% ఇవన్నీ నిరంతరం ప్రేరణనిస్తాయి.

**ఇందిరా గాంధీ:**



భారత రాజకీయ చరిత్రలో ఇందిరా గాంధీ ఒక అసాధారణ నాయకురాలిగా నిలిచింది. 1966లో ప్రధాన మంత్రి పదవీ అధికారం చేపట్టిన తర్వాత, ఆమె దేశానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు, రాజకీయ స్థిరత్వం, భద్రత, ఆర్థిక స్వాతంత్ర్యం అందించడంలో కీలక పాత్ర పోషించారు. ఆమె నాయకత్వంలో భారతదేశం ఒక ప్రభావవంతమైన, స్వతంత్ర నిర్ణయాలు తీసుకునే దేశంగా ప్రపంచానికి తెలిసింది.

1971లో జరిగిన బంగ్లాదేశ్ (అప్పుడు ఈస్ట్ పాకిస్తాన్) విభజనలో, ఇందిరా గాంధీ చూపిన ధైర్యం, నాయకత్వ నైపుణ్యం ప్రత్యేకంగా గుర్తించదగినవి. అప్పటికి పాకిస్తాన్లో సాంఘిక, రాజకీయ ఉద్రిక్తతలు ఉన్నప్పటికీ, ఆమె భారతదేశ ప్రజల రక్షణ, స్థిరత్వం కోసం సైనిక, రాజకీయ వ్యూహాలను సమర్ధంగా అమలు చేశారు. భారత సైన్యం, ఆర్మీ, వ్యూహాత్మక ప్రణాళికలు ద్వారా బంగ్లాదేశ్లో ప్రజల రక్షణ, స్వాతంత్ర్య ఉద్యమానికి మార్గం ఏర్పడింది.

ఇందిరా గాంధీ ఈ నిర్ణయంలో అమెరికా ఒత్తిడిని పట్టించుకోకుండా, దేశ గౌరవం, ప్రజల రక్షణ, స్వతంత్ర నిర్ణయాలను అగ్ర ప్రాధాన్యం ఇచ్చారు. అప్పటి పరిస్థితుల్లో అమెరికా పాకిస్తాన్కు మద్దతు ఇవ్వగా, ఆమె ధైర్యవంతంగా, స్వతంత్ర, దేశభక్తి దృష్టితో భారతదేశ ప్రయోజనాలను ముందుకు నెట్టారు. ఈ నిర్ణయం భారతదేశ రాజకీయ ప్రామాణ్యాన్ని, అంతర్జాతీయ స్థాయిలో గౌరవాన్ని పెంచింది.

ఇందిరా గాంధీ నాయకత్వం దేశీయంగా కూడా గొప్పది. ఆర్థిక సంస్కరణలు, పారిశ్రామిక అభివృద్ధి, సాంకేతిక ప్రగతి, విద్య, మౌలిక సౌకర్యాల విస్తరణ %–% ఇవన్నీ ఆమె పాలనలో ప్రత్యేకత. దేశంలో విద్య, ఆరోగ్యం, పరిశ్రమ, వ్యవసాయం, రహదారులు, విద్యుత్ ప్రాజెక్టులు అభివృద్ధి చెందాయి. ఆమె ప్రతీ ప్రాజెక్ట్ దేశాభివృద్ధికి, ప్రజల జీవన ప్రమాణాల పెంపుకు దోహదం చేసింది.

ఇందిరా గాంధీ సామాజిక విధానాలు కూడా ప్రేరణాత్మకంగా ఉన్నాయి. మహిళల హక్కులు, దళితుల సంక్షేమం , మతపరమైన సమానత్వం %–% ఇవన్నీ ఆమె పాలనలో ప్రాధాన్యత పొందాయి. దేశంలో సామాజిక సమానత్వాన్ని పెంచడంలో, వివిధ ప్రాంతాల ప్రజల మధ్య ఐక్యతను స్థిరపరచడంలో ఆమె కృషి ప్రత్యేకమైనది.

ఇందిరా గాంధీ నాయకత్వంలో దేశంలో కేంద్ర పాలన, రాష్ట్రాల మధ్య సమన్వయం, ఆర్థిక సమతుల్యత %–% ఇవన్నీ మెరుగుపడ్డాయి. ఆమె పాలనలో పేద, మధ్యతరగతి, గ్రామీణ ప్రజల పక్షంలో అనేక సంక్షేమ పథకాలు అమలు అయ్యాయి. దీని ద్వారా ప్రజల జీవితాలు మెరుగైనవయ్యాయి, దేశాభివృద్ధికి స్థిరమైన పునాది ఏర్పడింది.

ఇందిరా గాంధీ నాయకత్వం భారతదేశాన్ని అంతర్జాతీయ రాజకీయాల్లో ధైర్యవంతమైన, స్వతంత్ర నిర్ణయాలు తీసుకునే, ప్రజాస్వామ్య పరంగా స్థిరమైన దేశంగా తీర్చిదిద్దింది. బంగ్లాదేశ్ విభజనలో చూపిన ధైర్యం, అంతర్జాతీయ ఒత్తిడులను ఎదుర్కోవడం, దేశ గౌరవాన్ని నిలిపి ఉంచడం %–% ఇవన్నీ ఆమె గొప్పతనాన్ని, నిర్దయిత నాయకత్వాన్ని విశేషంగా చూపాయి. ఆమె పాలన భారతీయులకోసం ప్రేరణ, భవిష్యత్ నాయకులకోసం దార్శనిక, సాహసోపేత నమూనా గా నిలిచింది.ఎందఱో నాయకులు ఇందిరా గాంధీని ఈ ధైర్యం వల్లే 'ఆది శక్తి' అని కూడా కీర్తించారు.

**నరేంద్ర మోడీ:**



నాటి నెహ్రూ ,ఇందిరా గాంధీల తర్వాత అదే స్థాయిలో భారత్ ను ముందుకు తీసుకువెళున్న నాయకుడు మోడీ. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో, భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఒకటిగా మారింది. 2014 లో ప్రధాని పదవి స్వీకరించిన తర్వాత, మోడీ ప్రభుత్వ ప్రతీ కార్యక్రమంలో ఆధునికీకరణ, సాంకేతిక ప్రగతి, మౌలిక సదుపాయాల విస్తరణ, అంతర్జాతీయ రాజకీయాల్లో ప్రభావం అన్నీ ప్రత్యేకంగా ప్రాధాన్యత పొందాయి. దేశంలోని అనేక రంగాలలో ఆయన తీసుకున్న నిర్ణయాలు, ప్రాజెక్టులు, పథకాలు భారతీయుల జీవితాలను మార్చడం మాత్రమే కాక, అంతర్జాతీయ స్థాయిలో దేశానికి గుర్తింపు తెచ్చాయి.

మోడీ పాలనలో మహత్తరమైన మౌలిక సదుపాయాలు నిర్మాణం జరిగింది. బులెట్ ట్రైన్లు, డీప్ పోర్టులు, అంతర్జాతీయ స్థాయి విమానాశ్రయాలు, ప్రముఖ రహదారులు, బ్రిడ్జు, పవర్ ప్రాజెక్టులు %–% ఇవన్నీ దేశ ఆర్థిక వ్యవస్థను ఒకటి చేసి, పారిశ్రామిక, వాణిజ్య, సాంకేతిక అభివృద్ధికి మార్గం సృష్టించాయి. బులెట్ ట్రైన్ ప్రాజెక్ట్ ద్వారా ప్రయాణ వేగం, సౌకర్యం, ప్రాంతాల మధ్య వ్యాపార సంబంధాలు మెరుగుపడ్డాయి. లోతైన పోర్టులు భారత దేశానికి అంతర్జాతీయ వాణిజ్యానికి కీలక కేంద్రంగా నిలవడానికి సహాయపడ్డాయి.

సాంకేతిక రంగంలో, మోడీ ప్రభుత్వం డిజిటల్ ఇండియా, మెకానిజేషన్, స్మార్ట్ సిటీల అభివృద్ధి, ఐటి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, స్పేస్ టెక్నాలజీ వంటి రంగాలలో విశేష ప్రగతి సాధించింది. డిజిటల్ ఇండియా ప్రాజెక్ట్ ద్వారా ప్రభుత్వ సేవలు ప్రజలకు సులభంగా, పారదర్శకంగా అందుతున్నాయి. ఉపగ్రహ, అంతరిక్ష పరిశోధన, న్యూ టెక్నాలజీల వినియోగం దేశాన్ని శక్తివంతంగా మార్చింది.

మోడీ పాలనలో ఆర్థిక సంస్కరణలు దేశ అభివృద్ధికి దోహదపడ్డాయి. గుడ్ అండ్ సర్వీస్ ట్యాక్స్, మోది కేర్, స్టార్టప్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా వంటి పథకాలు, దేశంలోని వాణిజ్య, పారిశ్రామిక, నూతన వ్యాపార కార్యకలాపాలను పెంపొందించాయి. ఈ పథకాల ద్వారా దేశానికి విదేశీ పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు, ఆర్థిక స్థిరత్వం లభించాయి.

మోడీ పాలనలో సామాజిక సదుపాయాలు, పేదల సంక్షేమ పథకాలు, మహిళల అభివృద్ధి, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి అన్నీ ప్రత్యేక ప్రాధాన్యం పొందాయి. ప్రధాన మంత్రి జన ధన యోజన, స్వచ్ఛ భారత్, ఉజ్జ్వల యోజన, ఆయుష్మాన్ భారత్ వంటి కార్యక్రమాలు సామాజిక సమానత్వం, ప్రజల జీవిత ప్రమాణాలను మెరుగుపరిచాయి. అంతర్జాతీయ రాజకీయాల్లో, మోడీ భారతదేశం అంతర్జాతీయ కేంద్రంగా నిలవడానికి, వ్యాపార, భద్రత, సాంకేతిక, మౌలిక సదుపాయాల్లో ఆధిక్యత సాధించడానికి వ్యూహాత్మక సంబంధాలు పెంచారు. అమెరికా, చైనా, రష్యా, యూరోప్, మధ్యప్రాచ్య దేశాలతో ఘనమైన మౌలిక, వ్యాపార, సైనిక సంబంధాలను మెరుగుపరచి, భారత్ అంతర్జాతీయ స్థాయిలో గౌరవాన్ని పొందింది.

నరేంద్ర మోడీ నాయకత్వం ఆధునిక భారతదేశాన్ని సాంకేతిక, ఆర్థిక, సామాజిక, అంతర్జాతీయ స్థాయిలో సమర్థవంతమైన, ప్రభావవంతమైన దేశంగా తీర్చిదిద్దింది. దేశ అభివృద్ధిలో ప్రగతి, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల, అంతర్జాతీయ గుర్తింపు %–% ఇవన్నీ ఆయన నాయకత్వానికి నిదర్శనం. మోడీ పాలన భారతీయులకోసం ప్రేరణ, భవిష్యత్ నాయకులకోసం సాహసోపేత, వ్యూహాత్మక నమూనాగా నిలిచింది.

భారతదేశం ప్రజల శక్తిని, సాంకేతిక పరిజ్ఞానాన్ని, ఆర్థిక సామర్థ్యాన్ని, అంతర్జాతీయ గుర్తింపును సమీకరిస్తూ కొనసాగితే, భవిష్యత్తులో ప్రపంచంలో సూపర్ పవర్ గా నిలవడం అసాధ్యం కాదు. ప్రతి భారతీయుడు, ప్రతి నాయకుడు, ప్రతి వర్గం దేశాభివృద్ధి, సామాజిక సమానత్వం, అంతర్జాతీయ గుర్తింపు కోసం కృషి చేయాలి. ఇలాంటి నిరంతర అభివృద్ధి, దేశ భక్తి, సాంకేతిక ప్రగతి ద్వారా భారత్ భవిష్యత్తులో ప్రపంచ రాజకీయ, ఆర్థిక, సాంకేతిక, సైనిక రంగాల్లో శక్తివంతమైన సూపర్పవర్గా ఎదగగలదు. దేశ భవిష్యత్తుకు మార్గం.ఇదే ఈ 79 వ స్వాతంత్ర్య దినోత్సవ ఆశయం సూపర్ పవర్ గా ఎదిగే దిశలో పనిచేయడమే కావాలి.

# బిజినెస్

## ఇన్‌ఫినిక్స్ జీటీ 30 5జీం ప్రత్యేక ధరతో ప్రారంభం




ఇన్‌ఫినిక్స్ జీటీ 30 5జీం ఫోన్‌ను ఆగస్టు 14 నుండి ఫ్లిప్‌కార్ట్‌లో ప్రత్యేకంగా విక్రయిస్తున్నారు. ప్రారంభ ఆఫర్లతో 8జీబీ ం 128జీబీ మోడల్ ₹17,999కి, 8జీబీ ం 256జీబీ మోడల్ ₹19,499కి లభించనుంది. ఐసీఐసీఐ బ్యాంక్ డెబిట్/క్రెడిట్ కార్డ్ లేదా ఎక్స్ఛేంజ్ బోనస్ ద్వారా అదనంగా ₹1500 తగ్గింపు లభిస్తుంది. పరిమిత యూనిట్ల వరకు మాత్రమే ఈ ధరలు అమల్లో ఉంటాయి.
ఈ మొబైల్‌లో సైబర్ మెకా 2.0 డిజైన్‌తో పాటు శక్తివంతమైన మీడియాటెక్ డైమెన్సిటీ 7400 ప్రాసెసర్, 779కేం యాంటుటు స్కోర్, 144హెర్ట్జ్ 1.5కే ఎమోలెడ్ డిస్‌ప్లే, 5500ఎంఏహెచ్ బ్యాటరీ మరియు 45వాట్ ఫాస్ట్ చార్జింగ్ వంటి ఫీచర్లు ఉన్నాయి. మొబైల్ గేమింగ్‌ను దృష్టిలో పెట్టుకుని, సెగ్మెంట్‌లో తొలిసారిగా గేమింగ్ షోల్డర్ ట్రిగర్స్ కూడా అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ ఫోన్‌లో 64మెగాపిక్సెల్ సోనీ కెమెరా, 8మెగాపిక్సెల్ అల్ట్రా వైడ్, 13మెగాపిక్సెల్ ఫ్రంట్ కెమెరా ఉన్నాయి. ఎక్స్‌ఓఎస్ 15 ఆధారంగా ఆండ్రాయిడ్ 15తో నడిచే ఈ ఫోన్‌కు రెండు ప్రధాన ఆండ్రాయిడ్ అప్‌డేట్లు, మూడు సంవత్సరాల సెక్యూరిటీ ప్యాచ్లు లభిస్తాయి. దీన్ని ఫ్లిప్‌కార్ట్‌తో పాటు ఎంపిక చేసిన రిటైల్ స్టోర్లలో కూడా కొనుగోలు చేయవచ్చు. ఈ డిస్‌ప్లే పోటీ ప్రయోజనం మరియు లీనమయ్యే వీక్షణ అనుభవం కోసం నిర్మించబడింది, 144హెర్ట్జ్ రిఫ్రెష్ రేట్, 2160హెర్ట్జ్ టచ్ శాంప్లింగ్ రేట్ మరియు 4500నిట్స్ పీక్ బ్రైట్‌నెస్‌తో 6.78-అంగుళాల 1.5కె అమోలెడ్ ప్యానెల్‌ను కలిగి ఉంది. ఇది అల్ట్రా-స్మూత్ ఫ్రేమ్ రేట్లను, వంరియు నిజమైన పోటీతత్వ అంచు కోసం తగ్గిన ఇన్‌పుట్ లాగ్‌ను అందిస్తుంది. 93.7% స్క్రీన్-టు-బాడీ నిష్పత్తి, టువ్ రీన్‌ల్యాండ్ ఐ కేర్ సర్టిఫికేషన్ మరియు కార్నింగ్ గొరిల్లా గ్లాస్ ఐ రక్షణ దీనిని దీర్ఘ, సౌకర్యవంతమైన గేమింగ్ మరియు రోజువారీ మన్నికకు సమానంగా సరిపోతాయి. ఈ ఫోన్ ఆండ్రాయిడ్ 15 ఆధారంగా ఎక్స్‌ఓఎస్ 15ని నడుపుతుంది.

### ఎంజీ విండ్సర్ - భారతదేశంలో టాప్ ఈవీ విజయగాథ



జేఎస్‌డబ్ల్యూఎం జీ మోటార్ ఇండియా తాజాగా ప్రకటించిన ప్రకారం, ఎంజీ విండ్సర్ జూలై 2025లో 4,308 యూనిట్లతో అత్యధిక విక్రయాలు నమోదుచేసింది. ఇది దాని ఆవిష్కరణ తరువాత ఇప్పటివరకు 36,000కి పైగా యూనిట్లు విక్రయించడంలో సహాయపడింది. కంపెనీ ఈ విజయంతో క్వార్టర్ 2లో 4% మార్కెట్ షేర్ పెంచుకొని 32%కు చేరింది. ఇదే సమయంలో విండ్సర్ విక్రయాలు 17%, ఈవీ మొత్తం విక్రయాలు 28% పెరిగాయి. 30కి పైగా అవార్డులను గెలుచుకున్న ఈ కార్, గ్రీన్ కార్ అవార్డ్ 2025ను కూడా అందుకుంది. 100 కిలోవాట్ల శక్తి, 200 ఎన్‌ఎమ్ టార్క్‌తో కూడిన ఈ కార్, సెడాన్, ఎస్‌యూవీ మిశ్రమ లక్షణాలతో బిజినెస్ క్లాస్ సౌకర్యం కలిగించడంతో వినియోగదారుల మనసులు గెలుచుకుంది.

### జీనా & కంపెనీ - సేల్స్‌ఫోర్స్‌తో ఏఐ ఆధారిత మార్పు



భారతదేశపు ప్రముఖ లాజిస్టిక్స్ సంస్థ జీనా & కంపెనీ, తన డిజిటల్ మార్పు ప్రయాణాన్ని వేగవంతం చేసేందుకు ప్రపంచంలో అగ్రగామి ఏఐ సంస్థ అయిన సేల్స్‌ఫోర్స్‌తో భాగస్వామ్యం ఏర్పరిచింది. ఈ భాగస్వామ్యం ద్వారా విక్రయ వ్యవస్థల్లో పూర్ణ పారదర్శకత, వేగవంతమైన డీల్ మూసివేతలు, మరియు వ్యక్తిగతీకరించిన కస్టమర్ అనుభవాలు సాధ్యమవుతాయి. ప్రారంభ దశలో సేల్స్ క్లౌడ్ వినియోగంతో, సంస్థ సేల్స్ టీమ్‌కి రియల్ టైం డేటా అందుబాటులో ఉండటం వల్ల మరింత సమర్థవంతమైన సేవలందించగలుగుతుంది. 125 సంవత్సరాల వారసత్వంతో ఉన్న జీనా కంపెనీ, ఈ ఆధునిక ఏఐ వేదిక ద్వారా తన కార్యకలాపాల్లో తెలివైన, అనుసంధానమైన, డేటా ఆధారిత వర్క్‌ఫ్లోలను స్థాపిస్తూ భవిష్యత్తును సిద్ధం చేసుకుంటోంది.

### ఏయూ బ్యాంక్ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విస్తరణ

AU SMALL FINANCE BANK

భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని, ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ దేశవ్యాప్తంగా 51 కొత్త శాఖలను ప్రారంభించింది. ఇందులో 30 లైబిలిటీ మరియు 21 మైక్రోఫైనాన్స్ బ్రాంచ్‌లు ఉండగా, ఇవి పశ్చిమ బెంగాల్, గుజరాత్, తెలంగాణ, తమిళనాడు వంటి రాష్ట్రాలలో ఏర్పాటు చేశారు. ఈ విస్తరణ, సమగ్ర బ్యాంకింగ్ సేవలను అందుబాటులోకి తేవడమే కాకుండా, బ్యాంక్ యొక్క సామాజిక శ్రేయస్సుపై ఉన్న కట్టుబాటును సూచిస్తుంది. యూనివర్సల్ బ్యాంక్‌గా మారేందుకు 'ఇన్-ప్రిన్సిపల్' ఆమోదం పొందిన తర్వాత చేసిన ఈ నిర్ణయం, ప్రజలకు ఆర్థిక స్వేచ్ఛను అందించే దిశగా పెద్ద అడుగుగా నిలిచింది.

### బంగంగా పేపర్ ఇండస్ట్రీస్ విజయవంతంగా ప్రారంభం

BANGANGA PAPER INDUSTRIES LIMITED

బంగంగా పేపర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ తన ఎఫ్‌వై26 మొదటి త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. కంపెనీ రూ. 21.17 కోట్ల ఆదాయాన్ని, రూ. 1.57 కోట్ల ఈబిటిడీఏ, రూ. 0.65 కోట్ల నికర లాభాన్ని సాధించింది. పునర్వినియోగం, వనరుల తిరిగి పొందటం, మరియు జీరో లిక్విడ్ డిశ్చార్జ్ విధానాల ద్వారా పర్యావరణాన్ని కాపాడటంలో విశేష కృషి చేస్తోంది. దిండిగల్‌లో ఉన్న సంస్థ సుమారు 100 మెట్రిక్ టన్నుల ప్రతిరోజు ఉత్పత్తి సామర్థ్యంతో పలు రకాల కరిగే పేపర్ ఉత్పత్తులు చేస్తోంది. పునర్వినియోగ పేపర్‌ను ఉపయోగించి ఆహారానికి అనుకూలమైన, పర్యావరణ హిత ఉత్పత్తులను తయారు చేస్తోంది. %ఈ%25లో రూ. 58.24 కోట్ల ఆదాయంతో, కంపెనీ స్థిరమైన ఆర్థిక పురోగతిని కొనసాగిస్తోంది.

### టాటా స్టీల్ ఫ్లాట్ ఉత్పత్తులకు ఈపీడీ ప్రకటించింది



టాటా స్టీల్ తన మూడు ఫ్లాట్ స్టీల్ ఉత్పత్తులైన స్టీల్ స్లాబ్, సీఆర్‌సీఏ స్టీల్, గెల్వనైజ్డ్ స్టీల్‌కు ఎన్విరాన్‌మెంటల్ ప్రొడక్ట్ డిక్లరేషన్ (ఈపీడీ) విడుదల చేసింది. ఇది లైఫ్ సైకిల్ అసెస్మెంట్ అధ్యయనంపై ఆధారపడిన ధృవీకృత పత్రం, ఇది ఉత్పత్తుల పర్యావరణ ప్రభావాలపై పారదర్శకతను అందిస్తుంది. గ్రీన్ బిల్డింగ్ రంగంలో విశ్వసనీయతగా ఉపయోగించే ఈపీడీ, పర్యావరణ అనుకూల కొనుగోళ్లకు మద్దతు ఇస్తుంది. ఈ ప్రక్రియ అంతర్జాతీయ ప్రమాణాలు అయిన ఐఎస్ఓ 14025, ఇఎన్15804, ఐఎస్ఓ 14040 మరియు ఐఎస్ఓ 14044 ప్రకారం సాగుతుంది. గతంలో టాటా స్టీల్ స్టీల్ రీబార్‌కు ఈపీడీ విడుదల చేసి, ఇప్పుడు మరిన్ని ఉత్పత్తులకు ఈ ప్రక్రియను విస్తరించేందుకు కృషి చేస్తోంది.

### వీఐ యాప్ లో స్వాతంత్ర్య దినోత్సవ ప్రసారం



భారత 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని, వీఐ సినిమాలు - టీవీ యాప్ ద్వారా ఢిల్లీ ఎర్ర కోట నుండి ప్రత్యక్షంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని వీఐ వినియోగదారులు ఉచితంగా వీక్షించవచ్చు. అంతేకాకుండా, జియో హాట్‌స్టార్, సోనీలైవ్, జీ5 వంటి ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫారమ్‌ల నుండి వీరత్వ కథలు, దేశభక్తి సినిమాలు, ధైర్య గాథలు వంటి ప్రత్యేక సినిమాలు మరియు సిరీస్‌లను ఒకే చోట వీక్షించేందుకు ప్రత్యేక వాచ్‌లిస్ట్‌ను రూపొందించారు. ఉరి, సామ్ బహదూర్, నీర్జా, ముఖ్‌బీర్ వంటి చిత్రాలు అందుబాటులో ఉన్నాయి. కేవలం రూ.154 ప్రారంభ రీఛార్జ్‌తో 17 టాప్ ఓటీటీ ప్లాట్‌ఫారమ్‌లకు యాక్సెస్ అందించడం వీఐ సినిమాలు %టీవీని వినియోగదారులకు మరింత సులభతరం చేస్తోంది.

### ఒరవడికి వ్యతిరేకంగా జన్మించిన 2025 యెజ్డీ రోడ్‌స్టర్



2025 యెజ్డీ రోడ్‌స్టర్‌ను "బోర్న్ అవుట్ ఆఫ్ లైన్" అనే కాన్సెప్ట్‌తో జావా యెజ్డీ మోటార్‌సైకిళ్లు విడుదల చేసింది. ఇది పవర్‌ఫుల్ పెర్ఫార్మెన్స్, విభిన్నమైన డిజైన్, మరియు విస్తృత కస్టమైజేషన్ ఎంపికలతో క్లాసిక్ సెగ్మెంట్‌లో విప్లవాత్మకంగా నిలుస్తోంది. కొత్తగా రూపొందించిన 350సిసి అల్ఫా2 లిక్విడ్-కూల్డ్ ఇంజిన్, 6-స్పీడ్ గేర్‌బాక్స్‌తో పాటు అసిస్ట్ %& స్లిప్పర్ క్లచ్‌ను కలిగి ఉంది. మాడ్యులర్ సీటింగ్ ఆప్షన్లు, 50కి పైగా కస్టమ్ కాంబినేషన్లు, మరియు 20 ప్లగ్-అండ్-ప్లే యాక్సెసరీస్‌తో రైడర్‌కు వ్యక్తిగతీకరించుకునే అవకాశం లభిస్తుంది. ట్రావెలర్‌కు అనుకూలంగా డిజైన్ చేసిన ఈ బైక్ 12.5 లీటర్ల ఫ్యూయల్ ట్యాంక్‌తో 350 కి.మీ. రేంజ్‌ను అందిస్తుంది. జంట చానెల్ ఏబీఎస్, 320మిమీ ముందు బ్రేకులు మరియు 240మిమీ వెనుక బ్రేకులతో అధిక భద్రతను కల్పిస్తుంది. స్పోర్టర్ మరియు ప్రీమియం వేరియంట్లలో ఐదు రంగుల ఎంపికలతో, రూ. 2.09 లక్షల ప్రారంభ ధర వద్ద అందుబాటులో ఉంది. 4 సంవత్సరాల వారంటీ, రోడ్డు పక్కన సహాయం, 450 సర్వీస్ సెంటర్ల మద్దతుతో దీన్ని అత్యంత విశ్వసనీయ మరియు ఫైల్-ఫస్ట్ క్రూయిజర్‌గా నిలిపింది. సులభంగా అందుబాటులో ఉండేందుకు మరియు మెయింటెనెన్స్ ను సులువుగా అందించేందుకు కంపెనీ తన విక్రయాల మరియు సర్వీస్ నెట్ వర్క్ ను 300కు పైగా టచ్ పాయింట్లకు విస్తరింపజేసింది.

## కీలక భేటీ వేళ మదుపర్ల అప్రమత్తత.. ఫ్లాట్‌గా ముగిసిన సూచీలు



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి. రష్యా- ఉక్రెయిన్ యుద్ధం విషయంలో ఆగస్టు 15న ట్రంప్, పుతిన్ కీలక భేటీ వేళ మదుపర్లు అప్రమత్తత పాటించారు. దీంతో సూచీలు రోజంతా ఓ మోస్తరు శ్రేణిలో కదలాడాయి. స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా మన మార్కెట్లు రేపు పనిచేయవు. దీంతో మన మార్కెట్‌కు మూడు రోజుల పాటు వరుస సెలవులు రానున్నాయి. ఇది కూడా మదుపర్ల అప్రమత్తతకు మరో కారణమని విశ్లేషకులు పేర్కొంటున్నారు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఇన్ఫోసిస్, ఎటెర్నల్ షేర్లు రాణించాయి. సెన్సెక్స్ ఉదయం 80,625.28 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 80,539.91) లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 80,489.86 - 80,751.18 పాయింట్ల మధ్య కదలాడింది. చివరికి 57.75 పాయింట్ల లాభంతో 80,597.66 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 11.95 పాయింట్ల లాభంతో 24,631 పాయింట్ల వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 87.57గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఎటెర్నల్, ఇన్ఫోసిస్, ఏషియన్ పెయింట్స్, టైటాన్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. టాటా స్టీల్, టెక్ మహీంద్రా, అదానీ పోర్ట్స్, బీఈఎల్, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లు నష్టపోయాయి. నిన్నటి అమెరికా మార్కెట్లు లాభాల్లో ముగియగా.. కోస్పీ మినహా మిగిలిన అన్ని మార్కెట్లూ నష్టాల్లో ముగిశాయి. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 65.95 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 3,357 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

## రిటైల్ జ్యువెలర్ ఇండియా అవార్డ్స్ 2025 లో కీర్తిలాల్స్ కి ప్రత్యేక అవార్డ్



హైదరాబాద్: - ప్రముఖ వజ్రాభరణాల సంస్థ కీర్తిలాల్స్ కి రిటైల్ జ్యువెలర్ ఇండియా అవార్డ్స్ 2025 లో ప్రత్యేక అవార్డ్ లభించింది. ఈ మేరకు జరిగిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో సంవత్సరపు సహజ వజ్ర చెవిపోగులు (నేచురల్ డైమండ్ ఇయర్ రింగ్స్ ఆఫ్ ది ఇయర్) అవార్డును అతిథులైన ప్రమోద్ మెహతా, పులికిట్ మెహతా చేతుల మీదుగా కీర్తిలాల్స్ బిజినెస్ స్ట్రాటజీ డైరెక్టర్ సూరజ్ శాంతకుమార్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యువెలరీ రంగంలో ప్రతిష్టాత్మకంగా పేరుగాంచిన రిటైల్ జ్యువెలర్ ఇండియా అవార్డులలో 2025 లో సహజ డైమండ్ చెవిరింగుల విభాగంలో అవార్డు లభించడం ప్రత్యేక గుర్తింపుగా చెప్పారు. భారతదేశం యొక్క ప్రధాన ఆభరణాల బ్రాండ్స్ గా కీర్తిలాల్స్ కి జరిగిన సత్కారం అన్నారు. ఈ గుర్తింపు ఆభరణాల హస్తకళ, ఆవిష్కరణలలో రాణించడానికి బ్రాండ్ యొక్క నిబద్ధతను హైలైట్ చేస్తుందన్నారు. కీర్తిలాల్స్ అభిరుచి మరియు హస్తకళకు గుర్తింపు పొందడం ఈ అవార్డు తో తమ బృందం యొక్క కృషి దూర దృష్టికి నిదర్శనం అని, తమ కస్టమర్ల ఇష్టమైన మరియు విశ్వసించే సున్నితమైన ఆభరణాలను సృష్టించడం కొనసాగించడానికి తాము పునరంకితమవుతామని చెప్పారు. ఈ రిటైల్ జ్యువెలర్ ఇండియా అవార్డుల కార్యక్రమంలో దేశంలోని పలు ప్రాంతాలకు చెందిన ఆభరణాల పరిశ్రమ నాయకులు, డిజైనర్లు మరియు చేతివృత్తుల వారు పాల్గొన్నారు.

## టఫే మాసే డైనాస్టార్ పోటీ విజేతల ఎంపిక



హైదరాబాద్:ప్రపంచంలోని అతిపెద్ద ట్రాక్టర్ తయారీదారులలో ఒకటి మరియు భారతదేశంలో ప్రసిద్ధి చెందిన ఫెర్గూసన్ ట్రాక్టర్ల తయారీదారు అయిన ట్రాక్టర్స్ అండ్ ఫార్మ్ ఎక్విప్‌మెంట్ లిమిటెడ్ (టఫే) తన మాసే డైనాస్టార్ పోటీ యొక్క సీజన్ 2ని సీజన్ 2025 ను విజయవంతంగా ముగించినట్లు వెల్లడించింది. టఫే మాసే డైనాస్టార్ పోటీ యొక్క సీజన్ 2కోసం 26 రాష్ట్రాలు మరియు 5 కేంద్రపాలిత ప్రాంతాల నుండి 16 వేల కి పైగా అత్యధిక ఎంట్రీలను అందుకున్నట్లు ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు. ఇది భారతదేశ వ్యవసాయ ప్రదేశం యొక్క అద్భుతమైన వైవిధ్యాన్ని ప్రతిబింబిస్తుందన్నారు.
ఈ ఎంట్రీల సమూహం నుండి, అస్సాం, గుజరాత్, కర్ణాటక, మధ్యప్రదేశ్, పంజాబ్, తమిళనాడు మరియు ఉత్తరప్రదేశ్ అనే 7 రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహించే 12 మంది ఫైనలిస్టులను ఎంపిక చేశామన్నారు. పాల్గొన్నవారిలో రైతులు, గ్రామీణ వ్యవస్థాపకులు మరియు ఉత్సాహభరితమైన వ్యవసాయ విద్యార్థులు ఉన్నారని, వారు పునరుద్ధిస్తాయి ఆవిష్కరణల యొక్క శక్తివంతమైన సంస్కృతిని ప్రదర్శిస్తున్నారన్నారు.
ఇటీవల జరిగిన గ్రాండ్ ఫినాలేలో, అమ్మకాలు మరియు మార్కెటింగ్, ఆపరేషన్లు మరియు ఉత్పత్తి నిర్వహణ పరిధుల నుండి పరిశ్రమ అనుభవజ్ఞులతో కూడిన ప్రతిష్టాత్మక గ్రాండ్ జ్యూరీని కలిగి ఉన్నారన్నారు. ఫైనలిస్టులను ఆవిష్కరణ, సాధ్యాసాధ్యాలు, సమర్థత, ఆదాయ ఉత్పత్తి సామర్థ్యం మరియు సామాజిక ప్రభావశీలతల ఆధారంగా మూల్యాంకనం చేశామని చెప్పారు.
ప్రధాన అవార్డును ఐటీ ఉద్యోగ నుండి రైతుగా మారిన కర్ణాటకలోని బెల్గాం నివాసి అవినాష్ దేశాయ్ అందుకున్నారని, మాసే ఫెర్గూసన్ డైనాట్రాక్ 241 శక్తితో నడిచే మొబైల్ స్ట్రీట్ డీవాటరింగ్ మెషిన్ కోసం ఆయన ఒక వినూత్న ఆలోచనను సమర్పించారన్నారు. ఆయనకు దాదాపు రూ. 8.2 లక్షల విలువ చేసే సరికొత్త ఎం ఎఫ్ 254 డైనా స్మార్ట్ 2 డబ్ల్యూ డీ ట్రాక్టర్ లభించిందన్నారు
రెండవ బహుమతి గా అస్సాంలోని హొజై నివాసి అయిన ప్రతీక్ అగర్వాల్, మూడవ బహుమతిని పంజాబ్ లోని పాటియాలా నివాసి అయిన అమృత్ జోత్ సింగ్ పొందారని, వీరికి 8 గ్రాముల బంగారు నాణెం లభించిందన్నారు.
జ్యూరీ ఛాయిస్ అవార్డును అస్సాంలోని కామ్‌రూప్ మెట్రోపాలిటన్ నివాసి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అయిన డాక్టర్ జయకుమార్ కరువ్వసామికి లభించిందన్నారు, ఆయన బహుళార్థసాధక వ్యవసాయ యంత్రాన్ని ప్రతిపాదించారని, ఆయన 50 గ్రాముల వెండి నాణెం బహుమతిగా అందుకున్నారని చెప్పారు.

## షారుక్ ఖాన్ తో సన్ ఫీస్ట్ డార్క్ ఫాంటసీ నూతన యాడ్ ఫిలిం




హైదరాబాద్: మన రోజువారీ లంచ్ దినచర్యల్లో తీపి లోటును గుర్తించి, సన్ ఫీస్ట్ డార్క్ ఫాంటసీ హృదయాన్ని తాకే కొత్త యాడ్ ఫిల్మ్ ను విడుదల చేసింది. ఈ సందర్భంగా ఐటీసీ లిమిటెడ్ ఫుడ్స్ డివిజన్ బిస్కట్స్ %& కేక్స్ క్లస్టర్ విభాగ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అలీ హారిస్ షేర్ మాట్లాడుతూ కొంచెం తీపి అనే 'హార్ టిఫిన్ కి స్వీట్ ఎండింగ్' కాంపైన్ లో భాగంగా షా రుఖ్ ఖాన్ ను ఈ యాడ్ చూపిస్తున్నారు. ఇంట్లో లేదా రెస్టారెంట్లలో భోజనాల తరువాత డిజర్ట్ తో ముగుస్తుందని, టిఫిన్ లో డిజర్ట్ ఉండటం చాలా అరుదు అని సంబంధిత అవగాహన పొందుతూ బ్రాండ్ 'హర్ టిఫిన్ కి స్వీట్ ఎండింగ్'ని పరిచయం చేసింది. ఈ కొత్త ఫిల్మ్ రోజువారీ తల్లిదండ్రుల ప్రేమను, డార్క్ ఫాంటసీని నిర్వచించే ఆహ్లాదకరమైన వినోదంతో అద్భుతంగా అల్లుకుందని అన్నారు. జీవిత కథనంలో, మనం షారుఖ్ ఖాన్ ను తండ్రి పాత్రలో తన కొడుకుకి లంచ్ గా టిఫిన్ లో డార్క్ ఫాంటసీ కుకీని రహస్యంగా పెట్టడం చూస్తామని, అయితే వారి కంటే ముందుగానే ఉందని గ్రహిస్తారన్నారు. ఈ ఫిల్మ్ కనక్షన్ మరియు ఆనందాల యొక్క ఈ చిన్న క్షణాలను సంబరం చేస్తుంది, డార్క్ ఫాంటసీతో తియ్యని ముగింపుకు ఎల్లప్పుడూ హామీ చేకూరుతుందని ఇది బలపరుస్తున్నారు. తమ స్నిప్పర్ మెల్టెన్ చాకో ఫిల్లింగ్ మరియు స్మార్ట్, సింగిల్ సర్వ్ ప్యాకేజింగ్ తో డార్క్ ఫాంటసీ చాకో ఫిల్స్ ఆధునిక రోజుల టిఫిన్ కోసం రూపొందించబడిందన్నారు. ఇది సమృద్ధియైన, లాలసత్వం అందిస్తుంది, ఇది తీపి తిన్నాలని కోరికను సంతృప్తిపరచడమే కాకుండా స్కూల్ కు వెళ్లే పిల్లలైనా లేదా కార్యాలయాలకు వెళ్లే ప్రొఫెషనల్స్ కోసమైనా లంచ్ విరామాలకు ఆనందకరమైన ఆశ్చర్యాలను కూడా చేకూరుస్తున్నారు. "సన్ ఫీస్ట్ డార్క్ ఫాంటసీలో, రోజువారీ క్షణాల్లోకి లాలసత్వం తీసుకురావడానికి మేము గణనీయమైన పద్ధతుల కోసం తాము ఎల్లప్పుడూ అన్వేషిస్తూంటాము అని, ఈ కాంపైన్ తో షారుఖ్ ఖాన్ ఈ ఆందమైన రుచికరమైన కథకు ఉదారంగా భాగస్వామిగా ఉండటం ఎంతో ఉపయుక్తమన్నారు. డార్క్ ఫాంటసీతో పని చేయడం అంటే ఆ ట్రీట్ లో లీనమవడం అని ఎఫ్‌సీబీ ఉల్కా నేషనల్ క్రియేటివ్ డైరెక్టర్ సుదీప్త గుహ్లాట్ తెలిపారు.

## కేర్ ఎడ్జ్ గ్లోబల్ 50వ గ్లోబల్ స్కేల్ రేటింగ్ సాధన

CareEdge GLOBAL RATINGS
A subsidiary of CARE Ratings Limited

గుజరాత్ గిఫ్ట్ సిటీలోని కేర్ ఎడ్జ్ గ్లోబల్ ఐఎఫ్‌ఎస్‌సీ లిమిటెడ్, అక్టోబర్ 2024లో ప్రారంభమైన తరువాత కేవలం ఒక్క సంవత్సరంలో 50వ గ్లోబల్ స్కేల్ పబ్లిక్ రేటింగ్‌ను విజయవంతంగా ప్రకటించింది. ప్రపంచ స్థాయి స్థిరత్వం, వైవిధ్యమైన విశ్లేషణ దృష్టికోణం కారణంగా, కేర్ ఎడ్జ్ గ్లోబల్‌కి పెరుగుతున్న విశ్వాసాన్ని ఇది ప్రతిబింబిస్తుంది.
ఇది ఇప్పటివరకు 39 దేశాలకు సార్వభౌమ రేటింగ్‌లను అందించింది, ఇది ప్రపంచ జీడీపీలో 85% కు పైగా కవర్ చేస్తుంది. బిగ్ త్రీ క్రెడిట్ రేటింగ్ సంస్థలతో పోలిస్తే 50% వరకు వేరియన్స్ చూపిస్తూ, కొత్త విశ్లేషణా విధానాన్ని అభివృద్ధి చేసింది. కార్పొరేట్ రంగంలోనూ, పునరుత్పత్తి శక్తి, విమానాశ్రయాలు, పవర్, బ్యాంకింగ్, ఎన్‌బీఎఫ్‌సీలు, ఇన్‌ఫ్రా ఫైనాన్సింగ్ రంగాల్లో 11 పబ్లిక్ రేటింగ్‌లు ఇచ్చింది.
దాదాపు 4 బిలియన్‌కు పైగా డెట్‌ను ఇప్పటికే రేట్ చేసిన సంస్థగా, ఇది ప్రపంచవ్యాప్తంగా రేటింగ్ ప్రాసెస్‌లో తన సామర్థ్యాన్ని చూపింది. ఐఎఫ్‌ఎస్‌సీఏ అనుమతించిన మొదటి రేటింగ్ ఏజెన్సీగా గిఫ్ట్ సిటీలో కార్యకలాపాలు ప్రారంభించి, ప్రపంచ రేటింగ్ మార్కెట్లో తమ ప్రత్యేకతను చూపించగలిగింది. సంస్థ నాయకత్వం రేటింగ్ నాణ్యత, విధాన బలంతో రాబోయే రోజుల్లో మరింత విస్తరణ కోసం కృషి చేస్తోంది.

## టాటా మోటార్స్ డొమినికన్ రిపబ్లిక్‌లో ప్రవేశం



భారతదేశపు అతిపెద్ద వాణిజ్య వాహన తయారీ సంస్థ టాటా మోటార్స్, డొమినికన్ రిపబ్లిక్ మార్కెట్‌లో అధికారికంగా ప్రవేశించింది. ఈ ఉత్సాహభరిత ప్రారంభానికి భాగస్వామిగా ఎక్విమ్యాక్స్‌ను నియమించుకుంది.
దేశంలో లాజిస్టిక్స్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, చివరి మైలు డెలివరీ అవసరాలను దృష్టిలో ఉ ంచుకుని టాటా మోటార్స్ ప్రత్యేకంగా రూపొందించిన వాహన శ్రేణిని ప్రవేశపెట్టింది.
ప్రధానంగా సూపర్ ఏస్, జెనాన్, అల్ట్రా ట్రక్కులు (టి.6, టి.7, టి.9) మరియు నిర్మాణ రంగానికి అనువైన ఎల్‌పిటి 613 వాహనాలను పరిచయం చేసింది. ఇవి అధిక పనితీరు, మన్నిక, మరియు తక్కువ నిర్వహణ ఖర్చుతో వ్యాపార అవసరాలను తీర్చేందుకు తయారుచేయబడ్డాయి. ఎక్విమ్యాక్స్ సేవా కేంద్రాలు విశ్వసనీయమైన సేవలను అందించడానికి సిద్ధంగా ఉన్నాయి.
సంస్థ అంతర్జాతీయంగా 40కిపైగా దేశాల్లో వ్యాపారాన్ని కలిగి ఉంది. ఈ ప్రవేశంతో డొమినికన్ రిపబ్లిక్‌లో వాణిజ్య రవాణా రంగానికి నూతన శక్తిని జతచేస్తూ, టాటా మోటార్స్ యొక్క ప్రదర్శన, విశ్వసనీయత, మరియు వినియోగదారుడి అవసరాలకు తగినవిధంగా తయారైన వాహనాలతో మార్కెట్‌లో విశ్వాసాన్ని బలపరుస్తోంది.
5 సంవత్సరాలు లేదా 2 లక్షల కిలోమీటర్ల వారంటీతో, వినియోగదారులకు మన్నికైన సేవా మద్దతును అందిస్తోంది.

## సిఎస్బి బ్యాంక్ బ్యాంక్ ఆర్థిక ఫలితాలు



బ్యాంక్ జూన్ 30, 2025తో ముగిసిన త్రైమాసికానికి సంబంధించిన ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. ఇది సెబీ(లిస్టింగ్ ఒబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్మెంట్స్) నిబంధనల ప్రకారం, ఆగస్టు 13, 2025న ఇచ్చిన ముందస్తు సమాచారానికి అనుగుణంగా విడుదలైంది. ఈ పత్రికా ప్రకటనలో త్రైమాసిక ఆర్థిక ప్రదర్శనతో పాటు వ్యాపార అభివృద్ధిపై కీలక వివరాలు పొందుపరచబడ్డాయి.

### వర్షాకాల మొటిమలకు చెక్ చెప్పే ఆయుర్వేద సూపర్‌ఫుడ్స్



వర్షాకాలంలో వాతావరణ మార్పుల వల్ల చర్మం పై మొటిమలు, ఇన్ఫ్లమేషన్, తైలం అధికంగా విడుదల కావడం వంటి సమస్యలు పెరుగుతాయి. ఆయుర్వేదం ప్రకారం, ఈ కాలంలో వాత మరియు పిత్త దోషాలు అధికమవడం వల్ల చర్మ సమస్యలు వస్తాయి. వీటిని నియంత్రించేందుకు డైట్‌లో కొన్ని ఆయుర్వేద సూపర్‌ఫుడ్స్‌ను చేర్చాలి. ఆయుర్వేద నిపుణులు డా. మధుమిత కృష్ణన్ సూచించినటువంటి బాదం, హల్దీ, ఆమ్లా, నిమ్మ, వెల్లుల్లి వంటి ఆహార పదార్థాలు చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఇవి రక్తాన్ని శుభ్రపరచడం, దోషాలను సమతుల్యం చేయడం, మరియు అంతర్గతంగా పోషణను అందించడం ద్వారా మొటిమలు తక్కువయ్యేలా చేస్తాయి. చర్మాన్ని లోపలినుండే ఆరోగ్యంగా ఉంచేందుకు వీటిని ఆహారంలో చేర్చుకోవడం చాలా మేలు చేస్తుంది.

### కియా కారెన్స్ క్లావిస్, ఇవి కు 21,000 బుకింగ్స్



కియా ఇండియా తాజాగా విడుదల చేసిన కారెన్స్ క్లావిస్ మరియు క్లావిస్ ఇవి మోడల్స్ నాలుగు నెలలలోపే 21,000కు పైగా బుకింగ్స్ నమోదు చేసుకోవడం ద్వారా బ్రాండ్‌కు వినియోగదారుల ఆదరణ ఎంతగానో పెరిగిందని స్పష్టమవుతోంది. ఇందులో కారెన్స్ క్లావిస్ 20,000కు, క్లావిస్ ఇవికు 1000కు బుకింగ్స్ ఉండగా, ఈ రెండు మోడల్స్ సురక్షిత, సౌలభ్యం, మరియు ఆధునిక సాంకేతికతలతో కూడిన మాస్-ప్రీమియం సెగ్మెంట్‌లో కొత్త ప్రమాణాలు స్థాపించాయి. క్లావిస్ ఐస్ మరియు ఇవి మోడల్స్ రెండింటిలోనూ 'సెకండ్ రో బాస్ మోడ్, డ్యుయల్ 12.3" డిస్ప్లేలు, 64 కలర్ అంబియెంట్ లైటింగ్ వంటి ఫీచర్లు అందించబడగా, ఇవి వేరియంట్లో రెండు బ్యాటరీ ఎంపికలు (51.4 కిలోవాట్ %& 42 కిలోవాట్), 490కి.మీ వరకు రేంజ్, 100కిలోవాట్ డీసి ఫాస్ట్ ఛార్జింగ్ వంటి విశిష్టతలు ఉన్నాయి. సేఫ్టీ పరంగా కూడా, 20కి పైగా అడాస్ ఫీచర్లు, 6 ఎయిర్‌బ్యాగ్స్, 360° వ్యూ మానిటర్ వంటి అధునాతన సౌకర్యాలు కలిగి ఉన్నాయి.

### మారుతి సుజుకి-పంజాబ్ నేషనల్ బ్యాంక్ భాగస్వామ్యం



మారుతి సుజుకి ఇండియా సంస్థ తన డీలర్ నెట్‌వర్క్‌కు పని మూలధన అవసరాల కోసం ప్రత్యేక ఆర్థిక సహాయాన్ని అందించేందుకు పంజాబ్ నేషనల్ బ్యాంక్‌తో ఒప్పందం చేసుకుంది. ఈ భాగస్వామ్యం డీలర్ల ఆర్థిక వ్యవస్థను మరింత బలపరచడంలో సహాయపడుతూ, వారి వ్యాపార నిర్వహణ సౌలభ్యాలను పెంచి, భారతీయ వాహన రంగానికి అభివృద్ధిని తీసుకురావడానికి దోహదపడుతుంది. బ్యాంకు మరియు కంపెనీ అధికారుల ఈ ఒప్పందం ద్వారా డీలర్లు త్వరితగతిన ఆర్థిక సాయం పొందగలుగుతారు.

### ఆర్ఆర్ కేబుల్ కొత్త తరం వైర్లు ప్రదర్శన



ఆర్ఆర్ కేబుల్ భారతీయ ఇళ్ల భవిష్యత్తు అవసరాలను తీర్చేందుకు ఫ్లేమెక్స్ హెచ్ఆర్ఎఫ్ఆర్, సూపెక్స్ గ్రీన్ హెచ్ఎఫ్ఎఫ్ఆర్, ఫైరెక్స్ ఎల్ఎస్ హెచ్-ఇబిఎక్స్‌ఎల్ వంటి అధునాతన వైర్ల శ్రేణిని ప్రారంభించింది. ఈ వైర్లు అధిక ఉష్ణోగ్రతలను తట్టుకోగలవు, అధిక విద్యుత్ లోడ్ల కోసం రూపొందించబడ్డాయి మరియు మౌలిక సదుపాయాల కోసం అత్యుత్తమ భద్రత, దీర్ఘకాలిక దీర్ఘాయుష్షు మరియు పర్యావరణ స్పూర్తితో ఉంటాయి. 100% ప్యూర్ ఎలక్ట్రోలిటిక్ కాపర్, రోడెంట్ నిరోధకత, మరియు అంతర్జాతీయ ప్రమాణాలు పాటించడం వంటి లక్షణాలతో ఈ వైర్లు భవిష్యత్ విద్యుత్ అవసరాలకు సమర్థవంతంగా నిలుస్తాయి.

### కాగ్నిజెంట్ సిబ్బందికి జీతం పెరుగుదల




హైదరాబాద్: -ప్రముఖ ఐటీ సేవల దిగ్గజ సంస్థ కాగ్నిజెంట్ లో తమ ఉద్యోగులలో అర్హులైన వారికి సుమారు 80 శాతం మంది జీతం పెంపును పొందుతారని ఆ సంస్థ ప్రతినిధి తెలిపారు. ఈ ఏడాది నవంబర్ ఒకటవ తేదీ నుండి జీతం పెంపు అమలులోకి వస్తుందన్నారు. ఇది రెండవ త్రైమాసిక ఆదాయంలో తన ప్రకటనతో సమం చేస్తుందన్నారు. కాగ్నిజెంట్ 2025 రెండవ భాగంలో మెరిట్ ఆధారిత జీతం పెరుగుదలను చాలా మంది ఉద్యోగులకు ఇవ్వాలని యోచిస్తోందన్నారు. జీతం పెరుగుదల సీనియర్ అసోసియేట్ స్థాయిలతో సహా పంపిణీ చేయబడుతుందన్నారు. వ్యక్తిగత పనితీరు రేటింగ్ దేశాన్ని బట్టి ఈ పెరుగుదల మొత్తం లో మార్పులు ఉంటాయని చెప్పారు. భారతదేశంలో తమ స్థిరమైన అత్యధిక ప్రదర్శనకారులకు చెల్లింపు పెరుగుదల అధిక సింగిల్ అంకెల్లో ఉంటుందన్నారు. అగ్రశ్రేణి ప్రదర్శనకారులు అత్యధిక పెరుగుదలను అందుకుంటారని, ఈ సంవత్సరం ప్రారంభంలో, కాగ్నిజెంట్ తన సహచరులలో ఎక్కువ మందికి 18 మూడేళ్లలో అత్యుత్తమ బోనస్‌లను చెల్లించినట్లు వెల్లడించారు.

### రెనో న్యూ'ఆర్' షోరూమ్ విజయవాడలో గ్రాండ్ ప్రారంభం



ఫ్రెంచ్ కార్ల తయారీ సంస్థ రెనో ఇండియా తమ బ్రాండ్ మార్పుల కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో తొలి న్యూ'ఆర్' షోరూమ్‌ను విజయవాడలో ప్రారంభించింది. 21,720 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మితమైన ఈ షోరూమ్, 5 కార్ల ప్రదర్శన స్థలంతో ఆధునిక, డిజైన్, డిజిటల్ అనుభూతిని సమ్మిళితం చేస్తూ వినియోగదారులకు ప్రపంచ స్థాయి సేవలను అందించనుంది. ఇది రెనో యొక్క భారత మార్కెట్లో అభివృద్ధి, వినియోగదారుల అనుభవాలను మెరుగుపరచాలన్న దీర్ఘకాలిక కృతనిశ్చయాన్ని సూచిస్తుంది.

### ఐబీఎం ముంబై సెంటర్ ప్రారంభం



ముంబైలో ఐబీఎం ఇండియా క్వాంటమ్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ప్రారంభించిన ఐబీఎం సంస్థ, మేఘాలయ, ఏఐ మరియు క్వాంటమ్ కంప్యూటింగ్ పరిష్కారాలను భారత సంస్థలు వినియోగించేందుకు ఇది ఓ కీలక కేంద్రంగా పనిచేస్తుంది. మహారాష్ట్ర ప్రభుత్వంతో క్వాంటమ్ అభివృద్ధికి మద్దతుగా లేఖ ఆఫ్ ఇంటెంట్ (ఎల్ఓఐ)ని సంతకం చేసింది. ఈ భాగస్వామ్యం ద్వారా రాష్ట్రానికి నైపుణ్యాభివృద్ధి, వర్క్‌షాపులు, మరియు స్టార్టప్‌లకు మద్దతు లభించనుంది. ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ మాట్లాడుతూ ఈ కేంద్రం వికసిత భారత్ దిశగా కీలక ముందడుగుగా నిలుస్తుందని అన్నారు.

### యూఫ్లెక్స్ క్యూ1 ఫలితాలు లాభం

యూఫ్లెక్స్ లిమిటెడ్ 2025-26 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో ₹39,219 మిలియన్ల కలిసి ఆదాయాన్ని నమోదు చేసింది. ₹4,698 మిలియన్ల నార్మలైజ్డ్ ఈబిటిడా, ₹580 మిలియన్ల లాభం సాధించింది. విక్రయ పరిమాణం వార్షిక ప్రాతిపదికన 7.9% పెరిగింది. ప్యాకేజింగ్ ఫిల్మ్స్, ఫ్లెక్సిబుల్ ప్యాకేజింగ్ విభాగాల్లో పెరుగుదల కొనసాగింది. భారత్ 49.1% ఆదాయాన్ని అందించగా, యూరోప్, సిఐఎస్ దేశాల నుండి విదేశీ వృద్ధి జరిగింది. సేవల్లలో, వినియోగంలో మెరుగుదలకి అవకాశముంది.



# లోకల్ ఆథారిటీ వల్లే వీధికుక్కల సమస్య : సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ : వీధి కుక్కల వివాదంపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు త్రిసభ్య ధర్మాసనం స్థానిక అధికారుల (లోకల్ అథారిటీస్) తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. జంతు సంతతి నియంత్రణ చర్యలు అమలు చేయకపోవడం వల్లనే ఈ సమస్య తలెత్తిందని పేర్కొంది.ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపిస్తూ, దేశ రాజధాని ప్రాంతం (ఢిల్లీ) నుంచి వీధి కుక్కలన్నింటినీ తరలించాలనే సుప్రీం కోర్టు తీర్పును సమర్థించారు. శునకాల తరలింపు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్న వారి సంఖ్య చాలా తక్కువగా ఉందని, కానీ బాధితుల సంఖ్య భారీ ఉందని ఆయన అన్నారు. అంతేకాదు మాంసాహారం తింటూ, జంతువులపై ప్రేమ ఒలకబోస్తున్న వారిని ఆయన దుయ్యబట్టారు. మాంసాహారం తినేవారు కూడా నేడు జంతు ప్రేమికులమని ప్రకటించుకుంటున్నారని తుషార్ మెహతా సుప్రీం ధర్మాసనం ముందు ప్రస్తావించారు."ప్రభుత్వ గణాంకాల ప్రకారం ప్రతి సంవత్సరం సుమారుగా 37 లక్షల కుక్కకాటు కేసులు నమోదవుతున్నాయి. అంటే రోజుకు దాదాపు 10వేల కుక్క కాటు కేసులు నమోదు అవుతున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, వందల సంఖ్యలో రేబిస్ మరణాలు నమోదవుతున్నాయి. వాస్తవానికి జంతువులను ఎవరూ ద్వేషించరు. కానీ ఎంతో మంది చిన్నారులు వీధి కుక్కల దాడుల్లో ప్రాణాలు కోల్పోతున్నారు. వాస్తవానికి స్టెరిలైజేషన్ చేయడం వల్ల రేబిస్ను అరికట్టలేము. కానీ ఈ సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం మాంసాహారం తినేవారు కూడా జంతు ప్రేమికులమని ప్రకటించుకుంటున్నారు." అని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ వాటిని స్వయంగా నిర్మిస్తుందా? అనే ప్రశ్నలు లేవనెత్తారు. దీనిపై మరింత లోతుగా విచారణ జరగాలని కపిల్ సిబల్ అన్నారు.

# ప్రపంచంలో బలంగా దేశ ఆర్థిక వ్యవస్థ



- 'ఆపరేషన్ సిందూర్'తో ఉగ్రమూకలకు గుణపాఠం త్వరలో స్వావలంబన దేశంగా అవతరించే అవకాశం
- 2047లోగా అభివృద్ధి చెందిన దేశాల జాబితాలో భారత్ ఉండబోతోంది
- దేశంలో పట్టణీకరణ గణనీయంగా పెరుగుతోంది
- కశ్మీర్ లోయలో రైలు మార్గం వాణిజ్యం, పర్యాటకం మరింత మెరుగు
- స్వాతంత్య్ర దినోత్సవం పురస్కరించుకుని రాష్ట్రపతి ముర్ము ప్రసంగం
- త్వరలో స్వావలంబన దేశంగా అవతరించే అవకాశం

న్యూఢిల్లీ : స్వావలంబన దేశంగా అవతరించే దిశగా భారత్ దృఢమైన విశ్వాసంతో ముందుకు సాగుతోందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు. ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టిందని, ఎగుమతులు పెరిగాయని, అన్ని కీలక సూచీలు దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉందని చూపిస్తున్నాయని తెలిపారు. స్వాతంత్య్ర దినోత్సవం పురస్కరించుకుని రాష్ట్రపతి ముర్ము జాతినుద్దేశించి ఈమేరకు ప్రసంగించారు.

దేశ ప్రజలు స్వాతంత్య్ర ఫలాలు అనుభవిస్తున్నారని అన్నారు. మన రాజ్యాంగం ప్రపంచానికి ఆదర్శం అని భారత ప్రజాస్వామ్యం ఎన్నో సవాళ్లను అధిగమించిందని తెలిపారు. మువ్వన్నెల జెండా చూస్తే మన హృదయం ఉప్పొంగుతుందన్నారు. 2047లోగా అభివృద్ధి చెందిన దేశాల జాబితాలో భారత్ ఉండాలంటూ ఆకాంక్షించారు. భారత్ ప్రపంచంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ అని రాష్ట్రపతి ముర్ము తెలిపారు. ప్రస్తుతం భారత జీడీపీ 6.5 శాతంగా ఉందన్నారు. భారత ప్రజలు ఎంతో సంతోషంగా స్వాతంత్య్ర దినోత్సవాన్ని, గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకోవడం మనందరికీ గర్వకారణం అని అన్నారు. దేశ విభజన సమయంలో భారత్ ఎంతో బాధ, శోకాన్ని అనుభవించిందని తెలిపారు. విధ్వంసంతో పాటు లక్షలమంది బలవంతంగా వేరే ప్రాంతాలకు తరలించబడ్డారని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తెలిపారు. దేశానికి స్వాతంత్య్రం వచ్చిన తర్వాత ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టామని అన్నారు. దేశంలో పట్టణీకరణ గణనీయంగా పెరుగుతోందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తెలిపారు. నగరాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మెట్రో సేవలు విస్తరించాయన్నారు. అమృత్ పథకంలో భాగంగా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరు చేరుతోందన్నారు. పహల్గాంలో అమాయక పౌరులపై జరిగిన ఉగ్రదాడిని అమానుషమైన, పిరికిపంద చర్యగా పేర్కొన్నారు. ఉగ్రవాదంపై మానవాళి పోరాటంలో 'ఆపరేషన్ సిందూర్' ఒక ఉదాహరణగా చరిత్రలో నిలిచిపోతుందని చెప్పారు. భారత ప్రజలు ఎంతో సంతోషంగా స్వాతంత్య్ర దినోత్సవాన్ని, గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకోవడం మనందరికీ గర్వకారణం అని అన్నారు. దేశ విభజన సమయంలో భారత్ ఎంతో బాధ, శోకాన్ని అనుభవించిందని తెలిపారు. విధ్వంసంతో పాటు లక్షలమంది బలవంతంగా వేరే ప్రాంతాలకు తరలించబడ్డారని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తెలిపారు. దేశానికి స్వాతంత్య్రం వచ్చిన తర్వాత ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టామని అన్నారు."పహల్గాం ఉగ్రదాడిని దేశమంతా ముక్తకంఠంతో ఖండించింది. మనల్ని విభజించాలనుకునే వారికి దీటైన జవాబు ఇచ్చింది. 'ఆపరేషన్ సిందూర్' ద్వారా ఉగ్రమూకలకు గుణపాఠం నేర్పింది. దేశాన్ని కాపాడే విషయంలో మన సాయుధ బలగాలు ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాయని ఈ ఆపరేషన్ చాటింది. సుపరిపాలన, అవినీతిని సహించని విధానాలతో భవిష్యత్తు దిశగా దేశం పయనిస్తోంది. గత ఆర్థిక సంవత్సరంలో 6.5 శాతం జీడీపీ వృద్ధి రేటుతో.. ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోంది. కశ్మీర్ లోయలో రైలు మార్గంతో స్థానికంగా వాణిజ్యం, పర్యాటకం మరింత మెరుగుపడతాయి" అని రాష్ట్రపతి ముర్ము పేర్కొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ హీరోలకు మెడల్స్



న్యూఢిల్లీ : భారతదేశం 79వ స్వాతంత్య్ర దినోత్సవంలోకి అడుగుపెట్టబోతోంది. ఈ సందర్భంగా ఆపరేషన్ సింధూర్లో తమ పరాక్రమాన్ని ప్రదర్శించిన దేశ భద్రతా దళాల సైనికులను వారి అసాధారణ ధైర్యసాహసాలు, విశిష్ట సేవలకు గుర్తింపుగా వారిని కేంద్రం సత్కరించనుంది. భారత వైమానిక దళానికి చెందిన 13 మంది అధికారులకు 'యుద్ధ సేవా పతకం', 9 మంది అధికారులకు 'వీర్ చక్ర' అవార్డులు లభించాయి. పహల్గాం ఉగ్ర దాడికి ప్రతీకారంగా భారతదేశం పాక్లో 9 ఉగ్ర స్థావరాలపై 'ఆపరేషన్ సింధూర్'లో భాగంగా దాడి చేసిన విషయం తెలిసిందే. వీర్ చక్ర అవార్డులు.. 9 మందికి ఆపరేషన్ సింధూర్లో ఉగ్రవాద గ్రూపుల ప్రధాన కార్యాలయాలు లక్ష్యంగా చేసుకున్న యుద్ధ పైలట్లు సహా 9 మంది అధికారులకు 'వీర్ చక్ర' అవార్డులను భారత ప్రభుత్వం ప్రకటించింది. ఈ అవార్డులు భారతదేశ మూడవ అత్యున్నత యుద్ధకాల శౌర్య పురస్కారం. అవార్డులు పొందిన అధికారులు పాకిస్తాన్లోని మురిద్కే, బహవల్పూర్లోని ఉగ్రవాద స్థావరాలపై కచ్చితమైన దాడులు చేశారు. దీనితో పాటు వారు పాకిస్తాన్ సైనిక ఆస్తులకు కూడా భారీ నష్టం చేశారు. ఈ ఆపరేషన్ సమయంలో భారత వైమానిక దళం కనీసం ఆరు పాకిస్తాన్ విమానాలను కూల్చివేసింది.

**వీర్ చక్ర పురస్కారం పొందిన వారు..** : 1.రంజిత్ సింగ్ సిద్ధూ ,2. మనీష్ అరోరా, ఎస్ఎం,3. అనిమేష్ పట్నీ,4. కునాల్ కల్రా,5. జాయ్ చంద్ర,6. సార్థక్ కుమార్,7. సిద్ధాంత్ సింగ్,8. రిజ్వాన్ మాలిక్,9. అర్షీర్ సింగ్ ఠాకూర్.

**యుద్ధ్ సేవా పతకం.. 13 మందికి :** రక్షణ, వైమానిక దాడులను విజయవంతంగా నిర్వహించినందుకు 13 మంది అధికారులకు 'యుద్ధ సేవా పతకం' లభించింది. ఈ గౌరవం పొందిన అధికారులలో ఎయిర్ వైస్ మార్షల్ జోసెఫ్ సువారెస్, ఎయిర్ వైస్ మార్షల్ ప్రజ్వల్ సింగ్, ఎయిర్ కమోడోర్ అశోక్ రాజ్ ఠాకూర్ వంటి సీనియర్ అధికారులు ఉన్నారు.

**ఉత్తమ యుద్ధ సేవక 4 అవార్డులు :** ఆపరేషన్ సిందూర్ కోసం నలుగురు భారత వైమానిక దళ అధికారులకు సర్వోత్తమ యుద్ధ సేవా పతకం లభించింది. వీరిలో వైమానిక దళం వైస్ చీఫ్ ఎయిర్ మార్షల్ నరేంద్రకుమార్ తివారీ, వెస్టర్న్ ఎయిర్ కమాండ్ కమాండర్ ఎయిర్ మార్షల్ జితేంద్ర మిశ్రా, ఎయిర్ ఆపరేషన్స్ డైరెక్టర్ జనరల్ ఎయిర్ మార్షల్ అవధేశ్ భారతి ఉన్నారు.

**భారత సైన్యానికి లభించిన పతకాలు :** ఉత్తమ యుద్ధ సేవా పతకం– 2,కీర్తి చక్రం – 4,ఉత్తమ్ యుద్ధ్ సేవా పతకం– 3 ,వీర్ చక్రం– 4,శౌర్య చక్రం – 8,యుద్ధ సేవా పతకాలు – 9,బార్ టు ఆర్మీ మెడల్ – 2,ఆర్మీ పతకాలు – 58,డిస్పాచెస్లో ప్రస్తావనలు: 115

# జమ్మూకశ్మీర్‌ను ముంచెత్తిన ఆకస్మిక వరదలు



- 10 మంది మృతి , పలువురికి గాయాలు
- కిష్టావర్, రాజోరీ ప్రాంతాల్లో మెరుపు వరదలతో అపారనష్టం
- వరదల కారణంగా చాలా ఇళ్లు ధ్వంసం
- రాజోరీలో ప్రమాదస్థాయిని దాటి ప్రవహిస్తున్న వాగులు, వంకలు
- భారీ సహాయక చర్యలు చేపట్టిన . అధికారులు

జమ్మూ: జమ్మూకశ్మీర్ను ఆకస్మిక వరదలు ముంచెత్తాయి. కిష్టావర్, రాజోరీ ప్రాంతాల్లో మెరుపు వరదలతో అపారనష్టం జరిగింది. భక్తుల టెంట్లు కొట్టుకుపోవడంతో 10 మంది చనిపోయారు. పలువురికి గాయాలయ్యాయి. వరదల కారణంగా చాలా ఇళ్లు ధ్వంసమయ్యాయి. రాజోరీలో వాగులు, వంకలు ప్రమాదస్థాయిని దాటి ప్రవహిస్తున్నాయి . అధికారులు వెంటనే భారీ సహాయక చర్యలు చేపట్టారు. గత మూడు రోజుల నుంచి కశ్మీర్ లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. మచైల్ మాత ఆలయానికి వెళ్లే దారిలో భారీగా కొండచరియలు విరిగిపడ్డాయి. భారీ సంఖ్యలో ఆ సమయంలో భక్తులు ఉన్నట్లు తెలుస్తోంది. ఎన్డీఆర్ఎఫ్ బృందాలతో పాటు పోలీసులు కూడా సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు.జమ్మూ కాశ్మీర్లోని చసోటి ప్రాంతంలో గురువారం(ఆగస్టు 14) మధ్యాహ్నం భారీ క్లౌడ్బర్స్ట్ కారణంగా వరదలు సంభవించి కనీసం 10 మంది మరణించి ఉండవచ్చని అధికారులు తెలిపారు. రెస్క్యూ బృందాలు సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. వరదల్లో చిక్కుకున్న యాత్రికులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. కిష్త్వార్లోని హిమాలయ పుణ్యక్షేత్రం మాతా చండికి మచైల్ మాతా యాత్రకు చసోటి ప్రారంభ స్థానం. కిష్త్వార్లోని చసోటి ప్రాంతంలో ఆకస్మిక వరదలు సంభవించాయి. వెంటనే సహాయక చర్యలు ప్రారంభించినట్లు డిప్యూటీ కమిషనర్ కిష్త్వార్ పంకజ్ శర్మ తెలిపారు. బాధితులకు సాధ్యమైన అన్ని సహాయం అందించాలని పౌర, పోలీసు, సైన్యం, ఏజెన్సీ మరియు ఇతర అధికారులను ఆదేశించారు. అటు హిమాచల్ప్రదేశ్లో వరదల బీభత్సం కొనసాగుతోంది. కొండ ప్రాంతంలో క్లౌడ్బరస్ట్ కారణంగా కుండపోత వర్షం కురిసింది. భారీ వర్షాలతో అనేక వంతెనలు కొట్టుకుపోయాయి. రోడ్లు ధ్వంసమయ్యాయి. సిమ్లా, లాహౌల్, స్పితి జిల్లాల్లో వాగా వంతెనలు కొట్టుకుపోయాయి. భారీ వరదలతో హిమాచల్లో 300 రోడ్లను మూసివేశారు. గన్వి రావైన్లో వరదలకు ఓ పోలీసు పోస్ట్ కూడా కొట్టుకుపోయింది. అయితే వరదల కారణంగా లో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని అధికారులు తెలిపారు. సిమ్లా సమీపంలో కొండచరియలు విరిగిపడటంతో కార్లు ధ్వంసమయ్యాయి.కోట్కర్ గ్రామానికి ప్రమాదం పొంచి ఉందని అధికారులు అలర్ట్ చేశారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. భారీ వర్షాల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా రెండు జాతీయ రహదారులను సహా మొత్తం 325 రోడ్లను మూసివేసినట్లు అధికారులు తెలిపారు. స్టేట్ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ ప్రకారం.. మండి జిల్లాలో 179, కులు జిల్లాలో 71 రోడ్లు ఉన్నాయి. జూన్ 20న రుతుపవనాలు ప్రారంభమైనప్పటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలకు రూ.2,031 కోట్ల నష్టం వాటిల్లిందని అధికారులు అంచనా వేశారు.

# తొలగించిన 65లక్షల మంది పేర్లను ప్రచురిస్తాం

## సుప్రీంకు తెలిపిన ఈసీ



న్యూఢిల్లీ : బీహార్లో ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ద్వారా తొలగించిన 65 లక్షల మంది పేర్ల జాబితాను బూత్ వారీగా ప్రదర్శిస్తామని ఎలక్షన్ కమిషన్ సుప్రీంకోర్టుకు తెలిపింది.ఎలక్షన్ కమిషన్ బీహార్ ఎస్ఐఆర్ చేపట్టి ఒక ముసాయిదా జాబితాను ప్రచురించింది. అందులో ఏకంగా 65 లక్షల మంది పేర్లను తొలగించినట్లు పేర్కొంది. దీనిపై ప్రతిపక్షాలు తీవ్రస్థాయిలో మండిపడ్డాయి. ఓట్ల చోరీ జరిగిందని ఆరోపించాయి. దీనిపై కొందరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం, తొలగించిన 65 లక్షల మంది ఓటర్ల జాబితాను ప్రచురించాలని ఈసీని ఆదేశించింది. వలస వెళ్లడం, డబుల్ రిజిస్ట్రేషన్, మరణం– ఇలా తొలగింపునకు గల కారణాలను కూడా పేర్కొనాలని ఈసీకి స్పష్టం చేసింది. దీనికి తాజాగా ఈసీ అంగీకారం తెలిపింది.

**బూత్ వారీగా!**

తాజా నిర్ణయంతో బిహార్లో తొలగించిన 65 లక్షల మంది పేర్లను బూత్ వారీగా ప్రదర్శించనున్నారు. అంటే బూత్ స్థాయి అధికారి కార్యాలయాల్లో, బ్లాక్ డెవలప్మెంట్/ పంచాయతీ కార్యాలయాల్లోని నోటీస్ బోర్డుల్లో ఓటర్ జాబితా నుంచి తొలగించిన వారి పేర్లను ప్రదర్శించనున్నారు. దీని వల్ల ప్రజలు నేరుగా (మాన్యువల్గా) తమ పేర్లను చూసుకోవడానికి వీలవుతుంది. ఒక వేళ తొలగించబడిన వ్యక్తుల జాబితాలో ఎవరైనా అర్హులైన ఓటర్లు ఉంటే, వారు కచ్చితంగా తమ వాదనలను ఈసీ ఎదుట వినిపించవచ్చు. ఇందుకోసం వారు ఆధార్ కార్డు కాపీతో తమ విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించాల్సి ఉంటుంది.

**మీడియాలో ప్రచురణ**

సుప్రీం ఆదేశాల మేరకు, తొలగించిన ఓటర్ల జాబితాను బూత్ వారీగా జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో ప్రదర్శించాలి. అంతేకాదు జిల్లా ఎన్నికల అధికారి దీనిని తమ సోషల్ మీడియా వెబ్సైట్లలో పొందుపరచాలి. అలాగే ఈ సమాచారాన్ని వార్తాపత్రికలు, రేడియో, టీవీల్లో ప్రకటనల ద్వారా ప్రచారం చేయాలి. అంతేకాదు ఈ జాబితాను బీఎల్ఓ (బూత్ లెవెల్ ఆఫీసర్), పంచాయితీ కార్యాలయాల్లోనూ ప్రదర్శించాలి. వచ్చే మంగళవారం నాటికి కచ్చితంగా ఈ చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది.

**2003లో పరిగణించిన 'పత్రాల' గురించి మాకు చెప్పండి :** బిహార్లో 2003లో చేపట్టిన ఓటర్ల జాబితా సవరణ సమయంలో పరిగణించిన గుర్తింపు పత్రాల గురించి తమకు తెలియజేయాలని సుప్రీంకోర్టు గురువారం భారత ఎన్నికల సంఘం (ఈసీ)ని కోరింది.2025 జూన్ 24న బిహార్లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) నిర్వహించాలని ఈసీ నిర్ణయించింది. దీనిని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు అయ్యాయి. వీటిపై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్మాల్య బాగ్చిలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం తిరిగి విచారణను ప్రారంభించింది. ఈ సందర్భంగా 2003 నాటి జాబితా సవరణ సమయంలో ఏ పత్రాలు తీసుకున్నారో తమకు తెలపాలని ఈసీని కోరింది.సుప్రీం కోర్టు.ఎస్ఐఆర్ను వ్యతిరేకిస్తూ పిటిషన్లు దాఖలు చేసిన పార్టీల్లో ఒకరి తరఫున హాజరైన న్యాయవాది నిజాం పాషా, "2023 జనవరి 1 నాటికి వెళ్తే, అప్పుడు ఈసీ బిహార్లో ఓటర్ జాబితా సవరణ చేసింది. ఆ తరువాత ఓటర్ కార్డులను జారీ చేసింది. తాజాగా ఎస్ఐఆర్ చేపట్టింది. దీనితో అప్పట్లో జారీ చేసిన కొన్ని ఓటరు కార్డులు చెల్లకుండా పోయాయి. ఇదేం సాధ్యం. ఇంటెన్సివ్, ఎస్ఐఆర్లలో నమోదు ప్రక్రియ ఒకేలా ఉంటే, అంతకు ముందు జారీ చేసిన ఎపిక్ కార్డులను ఎలా విస్మరించగలుగుతారు" అని వాదించారు."ఓటరు నమోదు ఫారమ్ దాఖలు చేసిన తరువాత ఈసీ ఎలాంటి రసీదు ఇవ్వడం లేదు. బేదా రసీదును అంగీకరించే పత్రాలు ఏమీ ఇవ్వలేదు. అందువల్ల బూత్ స్థాయి అధికారులు అప్లోడ్ చేస్తారని చెప్పారు. దిగువ స్థాయి అధికారులు ఫారాన్ని తీసుకోవాలా, వద్దా అనే దానిపై చాలా విచక్షణ ఉంది' అని న్యాయవాది నిజాం పాషా అన్నారు.మరో పిటిషనర్ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది షోయబ్ ఆలం, ఈసీ నోటిఫికేషన్లో కనిపించిన 'సమ్మరీ', 'ఇంటెన్సివ్' పదాల గురించి మాట్లాడారు. "ఇది (ఎస్ఐఆర్) ఓటరు నమోదు ప్రక్రియ మాత్రమే. అసలైన ప్రక్రియ కాదు. ఇది స్వాగతించదగిన ప్రక్రియగా మార్చుకూడదు" అన్నారు.ఆగస్టు 13న అత్యున్నత న్యాయస్థానం 'ఓటర్ జాబితాలు స్థిరంగా ఉండకూడదని, దీనికి కాలానుగుణంగా సవరణలు జరగాల్సి ఉంటుందని పేర్కొంది. బిహార్ ఎస్ఐఆర్ ఓటర్ల జాబితా కోసం 7 నుంచి 11 వరకు ఆమోదయోగ్యమైన గుర్తింపు పత్రాలను అంగీకరిస్తున్నారని, ఇది ఓటర్లకు అనుకూలమైన అంశమేనని పేర్కొంది. అంతేకాదు ఈసీకి ఓటర్ల జాబితా సవరణ కోసం ఎస్ఐఆర్ నిర్వహించే అధికారం ఉంటుందని స్పష్టం చేసింది.త్వరలో ఎన్నికలు జరగనున్న బిహార్లో ఎస్ఐఆర్ చేపట్టకూడదని, దాన్ని రద్దు చేయాలని ఒక పిటిషనర్ చేసిన వాదనతో బెంచ్ విభేదించింది. రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్జేడీ), కాంగ్రెస్, ఎన్సీపీ, అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్)లు బిహార్లో చేపట్టిన 'ఎస్ఐఆర్' ప్రక్రియను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి.

## కుటుంబ సభ్యుల అభ్యంతరాలు ఉన్నా పెళ్లాడవచ్చు

**ఆ హక్కు యువతీ యువకులకు ఉంది**

**యువజంటలకు ఢిల్లీ హైకోర్టు భరోసా**



న్యూఢిల్లీ : ప్రేమించి పెళ్లి చేసుకున్న యువజంటలకు ఢిల్లీ హైకోర్టు భరోసా ఇచ్చింది. ఇద్దరు యువతీ యువకులకు ఇష్టపూర్వకంగా పెళ్లి చేసుకోవడానికి,'లివి ప్రకారంగా జీవించడానికి పూర్తి స్వేచ్ఛ ఉందని కోర్టు స్పష్టం చేసింది. కుటుంబ సభ్యుల వ్యతిరేకత ఈస్వేచ్ఛను అడ్డుకోలేదని కోర్టు తేల్చిచెప్పింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం వ్యక్తిగత స్వేచ్ఛ, గౌరవం, జీవించే హక్కులకు పూర్తి రక్షణ ఉంటుందని హైకోర్టు పేర్కొంది.

**పోలీసు రక్షణ కల్పించాలని ఆదేశాలు**

ఈ కేసులో, ఒక యువ జంట తమ కుటుంబ సభ్యుల నుంచి వేధింపులు ఎదురవుతాయని కోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ జరిపిన జస్టిస్ సంజీవ్ నరులా, యువజంటకు పోలీసు రక్షణ కల్పించాలని ఆదేశాలు జారీ చేశారు. సుప్రీం కోర్టు కూడా గతంలో ఇలాంటి కేసుల్లో ఇదే సూత్రాన్ని సమర్థించిందని, బెదిరింపులు లేదా బలవంతం నుంచి ప్రేమ వివాహాలు చేసుకున్న జంటలను రక్షించాలని ఆదేశించినట్లు ఆయన గుర్తు చేశారు.

**కేసు పూర్వాపరాల పరిశీలన :** ఈ జంట జూలై 23, 2025న ఢిల్లీలోని ఒక ఆర్య సమాజ్ ఆలయంలో హిందూ సంప్రదాయాల ప్రకారం పెళ్లి చేసుకున్నారు. అయితే, యువతి ఇంట్లోంచి వెళ్లిపోయిన తర్వాత, ఆమె తల్లిదండ్రులు ఒత్తిడి చేయడం మొదలుపెట్టారు. ఈ విషయంలో పోలీసుల విచారణలో ఆ మహిళ తాను స్వచ్ఛందంగానే వెళ్లానని, తమ వివాహం పట్ల ఆమె సంతోషంగా ఉన్నానని చెప్పింది. అయినప్పటికీ, బెదిరింపులు ఎదురవడంతో ఈ జంట కోర్టును ఆశ్రయించారు. మహిళ తండ్రి ఇచ్చిన 'కనిపించడం లేదు' అనే ఫిర్యాదును పోలీసులు విచారణ తర్వాత క్లోజ్ చేశారు.

**భద్రతకు పటిష్టమైన చర్యలు :** ఈ జంట భద్రత కోసం, స్థానిక పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ (%ూవా%)కు హైకోర్టు కొన్ని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. ఒక బీట్ ఆఫీసర్ను నియమించాలని, కోర్టు ఆదేశాల గురించి అతనికి వివరించి, అత్యవసర సమయాల్లో సంప్రదించడానికి వీలుగా ఆ జంటకు అత్యవసర ఫోన్ నంబర్లు ఇవ్వాలని సూచించింది. ఏదైనా సమస్యలు వస్తే వెంటనే వాటిని రికార్డ్ చేసి, తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ఈ కేసులో కోర్టు ఆరోపణల నిజానిజాలను నిర్ధారించడం లేదని, కేవలం ఆ జంట ప్రాథమిక హక్కులైన జీవించే హక్కు, స్వేచ్ఛ, గౌరవం వంటి వాటికి రక్షణ కల్పించడంపైనే దృష్టి పెట్టిందని జస్టిస్ నరులా స్పష్టం చేశారు.

# చనిపోయిన ఓటర్ల తోటీ తాగే ఛాన్స్

- ఇచ్చిన ఈసీ కి థ్యాంక్స్ అంటూ రాహుల్ వ్యంగ్యాస్త్రం
- బిహార్లో ఓటర్ల జాబితాలో లోపాలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు



పట్నా : బిహార్లో ఓటర్ల జాబితాలో లోపాలపై లోక్సభ ప్రతిపక్షనేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. 'చనిపోయిన' ఓటర్లతో చాయ్ తాగానంటూ తాజాగా 'ఎక్స్' వేదికగా ఓ వీడియో పోస్ట్ చేశారు. ఈ ప్రత్యేకమైన అనుభవాన్ని అందించినందుకు ఎన్నికల సంఘానికి ధన్యవాదాలు అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. అయితే ఉన్నప్పటికీ, బిహార్ ముసాయిదా ఓటరు జాబితాలో 'మృతిచెందినట్లు'గా తేలిన పలువురు ఓటర్లను రాహుల్ గాంధీ ఢిల్లీలోని తన నివాసానికి పిలిపించి మాట్లాడారు. అనంతరం దీనికి సంబంధించిన వీడియోను పోస్ట్ చేశారు. జీవితంలో అనేక ఆసక్తికర అనుభవాలు ఉన్నప్పటికీ, 'చనిపోయిన' వారితో టీ తాగే ఛాన్స్ ఎప్పటికీ రాలేదు. ఈ ప్రత్యేక అనుభవం కల్పించిన ఎన్నికల సంఘానికి ధన్యవాదాలు" అని రాసుకొచ్చారు. బిహార్లో ఓట్లను చోరీ కానివ్వబోమని తెలిపారు.కాగా, బిహార్లో ఓటరు జాబితా నుంచి దాదాపు 65 లక్షల మంది ఓటర్లను తొలగించామని పేర్కొంటూ ఎన్నికల సంఘం ఇటీవల ముసాయిదాను విడుదల చేసింది. అయితే, ఈ ఓటర్ల జాబితాలో అక్రమాలు జరిగాయంటూ విపక్ష పార్టీలు ఆరోపిస్తున్నాయి. గుజరాత్ వ్యక్తులు బిహార్లో ఓటర్లుగా మారుతున్నారని ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ విమర్శించారు. కానీ, ఈ ఆరోపణలను బీజేపీ తిప్పికొడుతోంది. భారత పౌరసత్వం పొందకముందే ఓటర్ల జాబితాలో కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ పేరు ఉందని, అలాంటి వారికి ఓటు హక్కు ఎలా కల్పించారో చెప్పాలంటూ ప్రశ్నించింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ఆ విధంగా పౌరసత్వం లేని వారికి ఓటు హక్కు ఎలా కల్పించారో చెప్పాలని ప్రశ్నించడం ఇప్పటికే ఎస్ఐఆర్ను సవాల్చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టులో విచారణ నడుస్తోంది. ఎన్నికల సంఘం (ఈసీ) చేపట్టిన ఈ కసరత్తు పై 'విశ్వాస లోపం' కోల్పోవడమే అసలు సమస్య అని, అంతకుమించి ఏమీ లేదని ధర్మాసనం అభిప్రాయపడింది. వాస్తవానికి, గణాంకాలతో సిద్ధంగా ఉండాలని ఎన్నికల సంఘానికి ఆదేశించింది. ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభానికి ముందు ఎంతమంది ఓటర్లు ఉన్నారు? గతంలో నమోదైన మరణాల సంఖ్య ఎంత? ఇప్పుడు నమోదు చేసిన మరణాల సంఖ్య ఎంత? వంటి వివరాలపై ప్రశ్నలు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపింది.

# బిహార్ నుంచి ప్రత్యక్ష పోరాటం



- సర్ ఓటర్ల జాబితాలో లోపాలపై రాహుల్ 'ఓట్ అధికార్ యాత్ర'
- ఆగస్టు 17 నుంచి 'ఓటు చోరీ'కి వ్యతిరేకంగా యాత్ర

న్యూఢిల్లీ : ఓటర్ల జాబితాలో లోపాలపై ఈసీ, అధికార బీజేపీపై విమర్శలు గుప్పిస్తున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరింత దూకుడు పెంచారు. బిహార్లో 'ఓట్ అధికార్ యాత్ర'ను చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు. ఓటర్ల జాబితాల సవరణ, ఓటు చోరీకి వ్యతిరేకంగా తాను చేస్తున్న పోరాటాన్ని ప్రజా ఉద్యమంగా మార్చేందుకు ప్రణాళికలు చేశారు. ఈ క్రమంలో బిహార్లో పార్టీ నాయకులతో కలిసి రాహుల్ గాంధీ ఆగస్టు 17 నుంచి రాష్ట్రవ్యాప్తంగా 'ఓట్ అధికార్ యాత్ర' చేపట్టనున్నారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ప్రకటించారు.ఆగస్టు 17న యాత్ర ప్రారంభం దేశ ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి పోరాటం వీధుల్లోకి వస్తుందని కేసీ వేణుగోపాల్ తెలిపారు. ఆగస్టు 17 నుంచి లోక్ సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ, ఇండియా కూటమి నాయకులు బిహార్ అంతటా ఓటు అధికార్ యాత్రను చేపడతారని పేర్కొన్నారు. "ప్రమాదకరమైన ఎస్ఐఆర్, ఓటు చోరీకి వ్యతిరేకంగా ఈ యుద్ధాన్ని ప్రజా ఉద్యమంగా మార్చడానికి ఈ యాత్ర. యాత్రకు సన్నాహాలు, జన సమీకరణ వంటి ఏర్పాట్లపై చర్చించేందుకు బుధవారం ససారంలో ఇండియా కూటమి నాయకులు కలిశారు. ఓటు అధికార్ యాత్ర సెప్టెంబర్ 1న పట్నాలోని గాంధీ మైదానంలో జరిగే ర్యాలీతో ముగుస్తుంది" అని కేసీ వేణుగోపాల్ ఎక్స్ పోస్ట్ పేర్కొన్నారు."అది మాకు దూకుడిగా ఉంది. ఈ సమస్య ఓటు చోరీ అనేది తమకు దూ ఆర్ దై సమస్య అని కాంగ్రెస్ పార్టీ మంగళవారం పేర్కొంది. ఆగస్టు 14 సాయంత్రం 'లోక్ తంత్ర బచావో మషాల్ మార్చ్'తో సహా వివిధ కార్యక్రమాలను ద్వారా ఓటు చోరీపై తమ గొంతుకను ప్రజల్లోకి తీసుకెళ్లనుంది. ఒక రోడ్ మ్యాప్ను ప్రకటించింది. పార్టీ ప్రధాన కార్యదర్శులు, ఇన్ ఛార్జ్ లతో సమావేశం అనంతరం కాంగ్రెస్ పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గే ఈ ప్రకటన చేశారు.కాంగ్రెస్ పార్టీ ఓటు చోరీ, ఎస్ఐఆర్ ను మూడు ముఖ్యమైన కార్యక్రమాలతో ప్రజల్లోకి తీసుకెళ్లు ంచని హస్తం పార్టీ నాయకుడు కన్హయ్య కుమార్ తెలిపారు. "ఆగస్టు 14న స్వాతంత్య్ర దినోత్సవానికి ముందు రోజు, అన్ని జిల్లా ప్రధాన కార్యాలయాలలో 'లోక్ తంత్ర బచావో మషాల్ మార్చ్' జరుగుతుంది. ఆగస్టు 22- సెప్టెంబర్ 7 మధ్య అన్ని రాష్ట్ర ప్రధాన కార్యాలయాలలో కాంగ్రెస్ 'ఓట్ చోర్, గద్దీ చోర్' (ఓటు దొంగలు, అధికారాన్ని వదులుకోండి) ర్యాలీలను నిర్వహిస్తుంది. సెప్టెంబర్ 15– అక్టోబర్ 15 మధ్య ప్రజలు తమ ఓటు హక్కును కాపాడుకోవడానికి సంతకాలు చేసే కార్యక్రమానికి చేపడతాం. ఈ కార్యక్రమాలపై ఇండియా కూటమి ఒకే మాటపై ఉంది" అని కన్హయ్య కుమార్ తెలిపారు.ఈసీ, బీజేపీపై రాహుల్ ఆరోపణలు బిహార్లో ఓటర్ల జాబితా నుంచి దాదాపు 65 లక్షల మంది ఓటర్లను తొలగించింది ఈసీ. ఈ మేరకు ఇటీవల ముసాయిదాను రిలీజ్ చేసింది. దీంతో ఓటర్ల జాబితాలో అక్రమాలు జరిగాయని విపక్ష పార్టీలు ఆరోపణలు గుప్పిస్తున్నాయి. ప్రియాంక గాంధీ సహా విపక్ష ఎంపీలను అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి బస్సులో తరలించారు పోలీసులు. ఒక్కసారిగా అప్పుడు ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది.

## 'ఓటు చోరీ' అనడం కాదు.. ఆధారాలివ్వండి

**రాహుల్‌కు ఈసీ కౌంటర్**



న్యూఢిల్లీ : దేశంలో అనేక చోట్ల ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సహ విపక్ష పార్టీలు చేస్తున్న ప్రచారంపై కేంద్ర ఎన్నికల సంఘం మరోసారి తీవ్రంగా స్పందించింది. ఈ క్రమంలో 'ఓటు చోరీ' అనే పదాన్ని పదే పదే వినియోగించడాన్ని తప్పుపట్టిన ఈసీ.. తప్పుడు కథనాలకు కారణమయ్యే 'అసభ్యకర పదాలు' ప్రచారం చేసే బదులు ఆధారాలు చూపించాలని పేర్కొంది."ఒక వ్యక్తి–ఒకే ఓటు'కు సంబంధించిన నిబంధన తొలి ఎన్నికలు జరిగిన 1951–52 నాటి నుంచి అమల్లో ఉంది. ఏ ఎన్నికల్లోనైనా ఎవరైనా రెండుసార్లు ఓటు వేసినట్లు ఆధారాలు ఉంటే లిఖితపూర్వక అఫిడవిట్ ఎన్నికల సంఘానికి ఇవ్వండి. ఎటువంటి ఆధారాలు లేకుండా దేశంలోని ఓటర్లందర్నీ 'దొంగ'గా పిలవడం సరికాదు" అని ఎన్నికల సంఘం పేర్కొంది. ఇటువంటి చెడు పదజాలాలను ప్రచారం చేయడం కోట్లాది మంది ఓటర్లపై, లక్షలాది మంది ఎన్నికల సిబ్బందిపై దాడిగా అభివర్ణించింది. ఆరోపణలకు లిఖితపూర్వంగా డిక్లరేషన్ ఇవ్వాలని కోరిన విషయం తెలిసిందే. అయినప్పటికీ ఓటరు జాబితాల్లో తప్పిదాలకు సంబంధించి వివిధ అంశాలను లేవనెత్తుతూ ఎన్నికల సంఘం పనితీరుపై కాంగ్రెస్ నేత విమర్శలు గుప్పిస్తూనే ఉన్నారు.



# భూముల మార్కెట్ విలువ పెంపు

హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం అమలుకు సిద్ధమైంది. రాష్ట్రంలో భూముల మార్కెట్ విలువ పెంచాలని డిసైడ్ అయింది. ముందుగా కోర్ అర్బన్ రీజియన్ (ఓఆర్ఆర్ లోపల) పరిధిలో భూముల మార్కెట్ విలువలు పెంచాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఆ తరువాత రాష్ట్ర వ్యాప్తంగా అమలుకు సిద్ధం అవుతోంది. ఈ మేరకు వచ్చే కేబినెట్ భేటీలో చర్చించి ఆమోద ముద్ర వేయనున్నారు. దీని పైన సీఎం రేవంత్ అధికారులకు మార్గనిర్దేశం చేసారు. కీలక ప్రతిపాదన ముఖ్యమంత్రి రేవంత మరో కీలక ప్రతిపాదన చేసారు. క్యాబినెట్ సమావేశంలో చర్చించిన తర్వాత భూముల విలువలను పెంచుదామని పేర్కొన్నారు. తొలుత కోర్ అర్బన్ రీజియన్ (ఓఆర్ఆర్ లోపల) పరిధిలో భూముల మార్కెట్ విలువలు పెంచాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు తెలుస్తోంది. కోర్ అర్బన్ పరిధిలో ఉన్న ప్రతి ప్రాంతం మీద సమగ్ర అధ్యయనం చేయాలని సూచించారు. ఎక్కడా ఇబ్బందికర పరిస్థితులు తలెత్తకుండా చూసుకోవాలని సీఎం రేవంత్ మార్గనిర్దేశం చేసినట్లు సమాచారం. భూముల విలువల పెంపుపై జిల్లా కమిటీల నుంచి నివేదికలు వచ్చాక.. వాటిపై రాబోయే మంత్రివర్గ సమావేశంలో చర్చించి తుది నిర్ణయం తీసుకోవాలని డిసైడ్ అయ్యారు. రెండు రెట్ల మేర విలువల పెంపును కోర్ అర్బన్ రీజియన్లో తొలుత అమలు చేసి, తర్వాత రాష్ట్రవ్యాప్తంగా అమలుపై నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు ఇచ్చిన ప్రతిపాదనలపై సీఎం సుదీర్ఘంగా చర్చించారు. వ్యవసాయ భూముల విలువలు ఇప్పటికీ కోర్ అర్బన్ రీజియన్లో ఎకరా రూ.20 లక్షలు ఉందని.. బహిరంగ మార్కెట్లో మాత్రం ఎకరా రూ.10–20 కోట్ల మధ్య ఉందనే అంశం చర్చకు వచ్చినట్లు తెలిసింది. ఇలాంటి విలువలను రెండు, మూడు రెట్లు వరకు పెంచాలనే దానిపై క్యాబినెట్ భేటీలో చర్చించి నిర్ణయం తీసుకుందామనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసినట్లు సమాచారం. ధరల పైనా కాగా, ఓఆర్ఆర్ లోపల చాలా ప్రాంతాల్లో గజం భూమి ధర (రిజిస్ట్రేషన్ బుక్ వాల్యూ) రూ.2000–2500 లోపు ఉందని, అదే భూమి గజం రూ.30–50వేల మధ్య విక్రయాలు జరుగుతున్నాయని అధికారులు వివరించినట్లు తెలిసింది.

## తెలంగాణలోనే యూరియా కొరత ఎందుకు

● డిబేట్‌కు నేను సిద్ధం.. దమ్ముంటే మీరు రండి!
● యూరియా ఏమవుతుంది, ఎవరు తింటున్నారు
● కాంగ్రెస్ ఎక్కడ ఉంటే అక్కడ కృత్రిమ కొరత



హైదరాబాద్: ఏ రాష్ట్రంలో రాని యూరియా కొరత తెలంగాణలోనే ఎందుకు వస్తుందని తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ప్రశ్నించారు. గతం కన్నా ఎక్కువ తెలంగాణకు కేంద్రం ఇచ్చిందని, ఇంకా కొంత మొత్తమే ఇవ్వాల్సి ఉందన్నారు. యూరియా ఏమవుతుంది, ఎవరు తింటున్నారు అని మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులే ఫెర్టిలైజర్ షావులకు వెళ్లకుండా డైవర్ట్ చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ఎక్కడ ఉంటే అక్కడ కృఎత్రిమ కొరత సృఎష్టిస్తుందని ఎద్దేవా చేశారు. యూరియా కొరతపై తాను డిబేట్కు సిద్ధం అని, దమ్ముంటే కాంగ్రెస్ నాయకులు చర్చకు రండని రాంచందర్ రావు సవాల్ విసిరారు. ఏ రాష్ట్రంలో రాని యూరియా కొరత తెలంగాణలోనే ఎందుకు వస్తుంది. యూరియాను గతం కన్నా ఎక్కువగా తెలంగాణకు కేంద్రం ఇచ్చింది. ఇంకా కొంత మాత్రమే ఇవ్వాల్సి ఉంది.

యూరియా ఏమవుతుంది, ఎవరు తింటున్నారు. కాంగ్రెస్ నాయకులే ఫెర్టిలైజర్ షావులకు వెళ్లకుండా డైవర్ట్ చేస్తున్నారు. కేంద్రం రైతులకి మేలు చేస్తుంది. కాంగ్రెస్ మాత్రం రైతులకు ద్రోహం చేస్తుంది. ఎరువులు ఎటు వెళ్తున్నాయో దమ్ముంటే దర్యాప్తు చేయండి, లేదంటే సీబీఐకి అనుమతి ఇవ్వండి. దర్యాప్తుకు ఇవ్వడానికి ఈ ప్రభుత్వంకు దమ్ము లేదు. కాంగ్రెస్ ఎక్కడ అధికారంలోకి వస్తె అక్కడ ఆ పార్టీ నాయకులే దళారులు. నాయకులే బ్లాక్ మార్కెట్ చేస్తారు. ఏ రాష్ట్రానికి ఎంత కోటా అనేది ముందే ఫిక్స్ అయి ఉంటుంది. బీఆర్ఎస్ ఆరోపణలు కరెక్ట్ కాదు. కాంగ్రెస్ ఎక్కడ ఉంటే అక్కడ కృఎత్రిమ కొరత సృఎష్టిస్తుంది. నేను డిబేట్కు సిద్ధంగా ఉన్నా, దమ్ముంటే రండి అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు సవాల్ విసిరారు.

# సింగిల్ పాయింట్ అజెండాతో కేటీఆర్

● తిట్ల దండకానికి కేటీఆర్, హరీష్ రావు టైం టేబుల్
● పదేపదే కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు ● సిఎం రేవంత్ రెడ్డిపై వ్యక్తిగతంగా బాణాలు



హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సింగిల్ పాయింట్ అజెండా ఒకటేలాగుంది. అదేమిటంటే సంబంధంలేకపోయినా సరే కాంగ్రెస్ పై బురదచల్లేయటం. ప్రతిరోజు ఏదో ఒక అంశంమీద టైం టేబుల్ వేసుకున్నట్లుగా కేటీఆర్ హరీష్ రావు పదేపదే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, ఎనుముల రేవంత్ రెడ్డి ని వ్యక్తిగతంగాను టార్గెట్ చేస్తున్నారు. దీనికి తాజా ఉదాహరణ ఏమిటంటే కాంగ్రెస్ ప్రభుత్వంలో నియమించిన ఇద్దరు ఎంఎల్సీల నియామకంపై సుప్రింకోర్టు స్టే పై కేటీఆర్ రియాక్షనే. 2023 ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ ) హయాంలో గవర్నర్ కోటాలో దాసోజు శ్రవణ్, కుర్రా సత్యానారాయణను ఎంఎల్సీలుగా నియమిస్తు కేసీఆర్ ప్రభుత్వం సిఫారసుచేసింది. అయితే దాసోజు, కుర్రా ఇద్దరూ రాజకీయనేతలే కాబట్టి వీళ్ళ నియామకాలను గవర్నర్ తమిళిసై ఆమోదించలేదు.

గవర్నర్ కోటాలో నియమితులయ్యేవారు ఏదైనా కళలు, లేదా రంగాల్లో నిష్ణాతులై ఉండాలి. రాజకీయాలకు సంబంధంలేకుండా నిపుణులను చట్టసభల్లోకి పంపటానికి ఉద్దేశించిందే గవర్నర్ కోటా. అయితే కాలక్రమేణా ఆ కోటాకు గ్రహణంపట్టేసి రాజకీయనేతలే ఈకోటాలో కూడా ఎంఎల్సీలు అయిపోతున్నారు. కారణాలు ఏదైనా కేసీఆర్ ప్రభుత్వం సిఫారసుచేసిన రెండుపేర్లను తమిళిసై ఆమోదించలేదు. ఫైలు పెండింగులో ఉండగానే ఎన్నికలు రావటం, బీఆర్ఎస్ ఓడిపోయి కాంగ్రెస్ అధికారంలోకి రావటం జరిగిపోయింది.

రేవంత్ ప్రభుత్వం ఖాళీగా ఉన్న రెండుసీట్లను భర్తీచేసేందుకు ప్రొఫెసర్ కోదండరామ్, అమీర్ అలీఖాన్ పేర్లను సిఫారసు చేస్తే గవర్నర్ వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారు. గవర్నర్ సంతకం అయిపోగానే ఇద్దరూ ఎంఎల్సీలుగా ప్రమాణస్వీకారం కూడా చేసేశారు. గవర్నర్ చర్యను చాలెంజ్ చేస్తు దాసోజు, కుర్రా కోర్టులో పిటీషన్లు దాఖలుచేశారు. దాని పర్యవసానమే తాజాగా సుప్రింకోర్టు కోదండరామ్, అమీర్ నియామకాలపై స్టే విధించింది. సుప్రింకోర్టు ఎప్పుడైతే ఎంఎల్సీల నియామకాలపై స్టే విధించిందో వెంటనే కేటీఆర్ రెచ్చిపోయారు. కాంగ్రెస్, బీజేపీ రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతున్నాయని, తాజా తీర్పు కాంగ్రెస్, బీజేపీలకు చెంపపెట్టని ట్విట్టర్లో తెగ రెచ్చిపోయారు.

ఇక్కడ గమనించాల్సింది ఏమిటంటే ఈహోలు మొత్తంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాత్ర ఏమీలేదు. బీఆర్ఎస్ హయాంలో ఇద్దరి పేర్లను సిఫారసుచేసింది కేసీఆర్. దాన్ని పెండింగులో పెట్టింది గవర్నర్ తమిళిసై. తర్వాత జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. అప్పుడు రేవంత్ కోదండరామ్, అమీర్ పేర్లను ఎంఎల్సీలుగా సిఫారసు చేస్తే గవర్నర్ ఆమోదించారు. ఇదంతా రికార్డెడుగా జరిగిన వ్యవహారాలే. మరిందులో కాంగ్రెస్ రాజ్యాంగాన్ని తుంగలో తొక్కేదేముంది ? సుప్రింకోర్టు తీర్పు కాంగ్రెస్ కు చెంపపెట్టు ఏమిటి ? ఇక్కడే మరో పాయింట్ కూడా ఉంది. అదేమిటంటే తెరవెనుక నుండి గవర్నర్ కు చెప్పి దాసోజు, కుర్రాల అపాయింట్మెంట్ ను బీజేపీ అడ్డుకున్నది అనేందుకు ఆధారాలు కూడా లేవు. అప్పట్లో గవర్నర్–కేసీఆర్ మధ్య వ్యవహారం ఉప్పు నిప్పులాగుండేదన్న విషయం ప్రపంచం మొత్తానికి తెలుసు. చాలా విషయాల్లో గవర్నర్ తమిళిసైని కేసీఆర్ ఉద్దేశ్యపూర్వకంగానే అవమానించారనే ప్రచారం జరిగింది. తన పర్యటనలకు ప్రభుత్వం ప్రోటోకాల్ కూడా పాటించలేదని గవర్నర్ అప్పట్లోనే కేంద్రప్రభుత్వానికి ఫిర్యాదు కూడా చేశారు. ఈ స్ధాయిలో ఇద్దరి మధ్యా గొడవలవుతుండటంతో ఎవరికి అవకాశం వస్తే వాళ్ళు తమఅధికారాలను చూపించేవారు. ఈ నేపధ్యంలోనే కేసీఆర్ ప్రభుత్వం పంపిన ఇద్దరి పేర్లకు తమిళిసై ఆమోదముద్ర వేయకుండా పెండింగులో పెట్టేశారు. వాస్తవం ఇదైతే కేటీఆర్ కాంగ్రెస్ పై బురదచల్లేయటమే విచిత్రంగా ఉంది. దీంతోనే కాంగ్రెస్ విషయంలో కేటీఆర్ సింగిల్ పాయింట్ అజెండా ఏమిటో అర్ధమైపోతోంది.

## హైదరాబాద్‌లోకి భారీగా చొరబడ్డ బంగ్లాదేశ్ వాసులు

● 20 మంది వలస దారులను పట్టుకున్న పోలీసులు
● బీఎస్ఎస్‌కు అప్పగించిన తెలంగాణ పోలీసులు



హైదరాబాద్: హైదరాబాద్ నగరంలోకి బంగ్లాదేశ్ వాసులు భారీగా చొరబడ్డారు. హైదరాబాద్, సైబరాబాద్ శివారు ప్రాంతాల్లో అక్రమ వలసదారులు భారీ సంఖ్యలో నివసిస్తున్నారు. హైదరాబాద్లోకి అక్రమంగా వచ్చిన వారిని పోలీసులు గుర్తిస్తున్నారు. ఇప్పటికే 20 మంది అక్రమ బంగ్లాదేశ్ వలస దారులను పోలీసులు పట్టుకున్నారు. 20 మంది బంగ్లాదేశ్ వాసులను పట్టుకొని.. భారత సరిహద్దు ప్రాంతంలో ఉన్న బీఎస్ఎఫ్కు తెలంగాణ పోలీసులు అప్పగించారు. హైదరాబాద్ నగరంలో ఇదివరకే పలుమార్లు బంగ్లాదేశీయులను తెలంగాణ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎప్పటికప్పుడు అక్రమ వలసదారులను బీఎస్ఎఫ్కు అప్పగిస్తున్నారు. హైదరాబాద్ నగరంతో పాటు దేశవ్యాప్తంగా అక్రమంగా నివసిస్తున్న బంగ్లాదేశీయులను పోలీసులు అదుపులోకి తీసుకుంటున్నారు. గతేడాది బంగ్లాదేశ్లో చోటుచేసుకున్న హింసాత్మక సంఘటనల నేపథ్యంలో భారతదేశంకు అక్రమ వలసలు భారీగా పెరిగాయి. ఈ క్రమంలో హైదరాబాద్ నగరంలోకి వస్తున్నారనే సమాచారంతో పోలీసులు అప్రమత్తం అయ్యారు. నగరంలోని వివిధ ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టి అక్రమ వలసదారులను అదుపులోకి తీసుకుంటున్నారు.

**తెలంగాణ ప్రభుత్వము**
రెవిన్యు (భూసేకరణ) శాఖ
(చట్టం-30/2013 లోని సెక్షన్ 19(1)లోని సబ్ రూల్ - (1) రూల్ 25 ప్రకారము)
కలెక్టర్/సంయుక్త కలెక్టర్/ప్రత్యేక కలెక్టర్ (భూసేకరణ)/ప్రత్యేక ఉప కలెక్టర్(భూసేకరణ)
ఫారం-7
రూఢీ ప్రకటన

గెజిట్ నెం. 52/2025/ తేది: 12-08-2025
జిల్లా కలెక్టర్ యాదాద్రి భువనగిరి
ఫైల్ నెం. జి/2193/2025 తేది: 08-08-2025
స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూ.సే), యాదాద్రి
భువనగిరి ఫైల్ నెం. ఎ/36/2025 తేది: 05-08-2025

తెలంగాణ ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి గారి ఆదేశానుసారం ఈ దిగువ నిర్దిష్ట పరిచిన యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పులిగిల్ల గ్రామములో విస్తీర్ణం ఎ.3.12 1/2 గుంటల భూమి ప్రజా ప్రయోజనార్ధం బునాదిగాని కాలువ నిర్మాణములో భాగముగా దిగువ చూపిన భూమి అవసరమైయున్నదని నిర్ణయించినారు.

కావున యాదాద్రి భువనగిరి జిల్లాలో వలిగొండ మండలం పులిగిల్ల గ్రామములో విస్తీర్ణం ఎ.3.12 1/2 గుంటల భూమి ప్రజా ప్రయోజనార్ధం బునాదిగాని కాలువ నిర్మాణములో భాగముగా దిగువ చూపిన భూమి అవసరమైనందున ఈ క్రింద చూపిన విధముగా భూసేకరణ నిమిత్తం (డిక్లరేషన్) జారీచేయనైనది.

జిల్లా : యదాద్రి భువనగిరి మండలం : వలిగొండ
గ్రామం : పులిగిల్ల

| సర్వే నెం/ భూమి స్వభావం విస్తీర్ణం (ఎ.గుం) | పట్టాదారు పేరు మరియు తండ్రి/ భర్త పేరు | అనుభవదారు పేరు మరియు తండ్రి/ భర్త పేరు | విస్తీర్ణం (ఎ. గుం.) | చెట్లు/ కట్టడములు |
|---|---|---|---|---|
| 26 ఖుష్కి/ పట్టా 0.24 | అల్లాడి సుదర్శన్ తండ్రి వెంకటేశం | అల్లాడి సుదర్శన్ తండ్రి వెంకటేశం | 0.22 | --- |
| | నల్ల యాదయ్య తండ్రి వెంకయ్య | నల్ల యాదయ్య తండ్రి వెంకయ్య | 0.02 | --- |
| 27 ఖుష్కి/ పట్టా 0.21 | ఫైళ్ళ యశోద భర్త యాది రెడ్డి | ఫైళ్ళ యశోద భర్త యాది రెడ్డి | 0.16 | --- |
| | అల్లాడి శ్వేత భర్త శివకుమార్ | అల్లాడి శ్వేత భర్త శివకుమార్ | 0.05 | --- |
| 39 ఖుష్కి/పట్టా 0.34 1/2 | ఫైళ్ళ లత భర్త నర్సీ రెడ్డి | ఫైళ్ళ లత భర్త నర్సీ రెడ్డి | 0.07 | --- |
| | ఫైళ్ళ రవీందర్ రెడ్డి తండ్రి రామ లక్ష్మా రెడ్డి | ఫైళ్ళ రవీందర్ రెడ్డి తండ్రి రామ లక్ష్మా రెడ్డి | 0.07 | --- |
| | ఫైళ్ళ బుచ్చి రెడ్డి తండ్రి రామి రెడ్డి | ఫైళ్ళ బుచ్చి రెడ్డి తండ్రి రామి రెడ్డి | 0.07 | --- |
| | ఫైళ్ళ సత్తి రెడ్డి తండ్రి యాది రెడ్డి | ఫైళ్ళ సత్తి రెడ్డి తండ్రి యాది రెడ్డి | 0.07 | --- |
| | ఫైళ్ళ శ్రీలత భర్త సత్తి రెడ్డి | ఫైళ్ళ శ్రీలత భర్త సత్తి రెడ్డి | 0.06 1/2 | --- |
| 40 ఖుష్కి/ పట్టా 0.15 | బొబ్బల సుగుణమ్మ భర్త మోహన్ రెడ్డి | బొబ్బల సుగుణమ్మ భర్త మోహన్ రెడ్డి | 0.07 1/2 | --- |
| | బొబ్బల ప్రభాకర్ రెడ్డి తండ్రి శ్రీనివాస్ రెడ్డి | బొబ్బల ప్రభాకర్ రెడ్డి తండ్రి శ్రీనివాస్ రెడ్డి | 0.07 1/2 | --- |
| | బొబ్బాల ప్రవీణ్ రెడ్డి తండ్రి శ్రీనివాస్ | బొబ్బాల ప్రవీణ్ రెడ్డి తండ్రి శ్రీనివాస్ | | |
| 41 ఖుష్కి/ పట్టా 0.14 | మంత్రి శ్రీశైలం తండ్రి బీరు మల్లయ్య | మంత్రి శ్రీశైలం తండ్రి బీరు మల్లయ్య | 0.03 1/2 | --- |
| | మంత్రి కోమరేష్ తండ్రి బీరు మల్లయ్య | మంత్రి కోమరేష్ తండ్రి బీరు మల్లయ్య | 0.03 1/2 | పైప్ లైన్ |
| | మంత్రి రాజమల్లయ్య తండ్రి బీరు మల్లయ్య | మంత్రి రాజమల్లయ్య తండ్రి బీరు మల్లయ్య | 0.03 1/2 | --- |
| | మంత్రి శ్రీనివాస్ తండ్రి బీరు మల్లయ్య | మంత్రి శ్రీనివాస్ తండ్రి బీరు మల్లయ్య | 0.03 1/2 | --- |
| 42 ఖుష్కి/ పట్టా 0.12 1/2 | బొబ్బలి మాధవ రెడ్డి తండ్రి లచి రెడ్డి | బొబ్బలి మాధవ రెడ్డి తండ్రి లచి రెడ్డి | 0.12 1/2 | --- |
| | బొబ్బలి మధుసూదన్ రెడ్డి తండ్రి లచ్చి రెడ్డి | బొబ్బలి మధుసూదన్ రెడ్డి తండ్రి లచ్చి రెడ్డి | | |
| | బొబ్బలి ప్రేమ లతా భర్త వెంకట్ రెడ్డి | బొబ్బలి ప్రేమ లతా భర్త వెంకట్ రెడ్డి | | బోర్‌బావి పైప్‌లైన్ |
| | బొబ్బలి కలమ్మ భర్త నర్సింహా రెడ్డి | బొబ్బలి కలమ్మ భర్త నర్సింహా రెడ్డి | | బోర్ బావి |
| | బొబ్బాల మహేందర్ రెడ్డి తండ్రి బుచ్చి రెడ్డి | బొబ్బాల మహేందర్ రెడ్డి తండ్రి బుచ్చి రెడ్డి | | --- |
| 498 ఖుష్కి/పట్టా 0.03 1/2 | పెద్ది రెడ్డి క్రిష్ణా రెడ్డి తండ్రి బుచ్చి రెడ్డి | పెద్ది రెడ్డి క్రిష్ణా రెడ్డి తండ్రి బుచ్చి రెడ్డి | 002 | --- |
| | పెద్ది రామ్ రెడ్డి తండ్రి బుచ్చి రెడ్డి | పెద్ది రామ్ రెడ్డి తండ్రి బుచ్చి రెడ్డి | | |
| | సోలిపురం దేవేందర్ రెడ్డి తండ్రి ముత్యం రెడ్డి | సోలిపురం దేవేందర్ రెడ్డి తండ్రి ముత్యం రెడ్డి | 0.01 1/2 | --- |
| 499 ఖుష్కి/ పట్టా 0.04 | సోలిపురం ముత్యం రెడ్డి తండ్రి హనుమా రెడ్డి | సోలిపురం ముత్యం రెడ్డి తండ్రి హనుమా రెడ్డి | 0.02 | --- |
| | పెద్ది రెడ్డి క్రిష్ణా రెడ్డి తండ్రి బుచ్చి రెడ్డి | పెద్ది రెడ్డి క్రిష్ణా రెడ్డి తండ్రి బుచ్చి రెడ్డి | 0.02 | --- |
| | పెద్ది రామ్ రెడ్డి తండ్రి బుచ్చి రెడ్డి | పెద్ది రామ్ రెడ్డి తండ్రి బుచ్చి రెడ్డి | | --- |
| | పెద్ది రెడ్డి లక్ష్మా రెడ్డి తండ్రి బుచ్చి రెడ్డి | పెద్ది రెడ్డి లక్ష్మా రెడ్డి తండ్రి బుచ్చి రెడ్డి | | --- |
| 501/ఖుష్కి పట్టా 0.04 | కందాడి శ్రీనివాస్ రెడ్డి తండ్రి మల్లా రెడ్డి | కందాడి శ్రీనివాస్ రెడ్డి తండ్రి మల్లా రెడ్డి | 0.04 | --- |
| | మొత్తం విస్తీర్ణం | | 03-12 1/2 | |

సెక్షన్ 15 (కేంద్ర చట్టం 30/2013) క్రింద భూసేకరణ పై వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన పిదప ఇట్టి ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయనైనది. ఈ భూసేకరణ వలన నిర్వాసితులు కానందున పునారావాసం కల్పించబడు విస్తీర్ణం శూన్యం.

భూసేకరణ తల పెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, ప్లేట్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.

పైన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క నమూనా ప్రత్యేక ఉప కలెక్టరు (భూసేకరణ), యాదాద్రి భువనగిరి జిల్లా నందు కార్యాలయపు పనివేళనందు చూసుకొనవచ్చును.

సం/ ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే) ఆర్.అండ్ ఆర్, విభాగము - 2, ఇరిగేషన్ ప్రాజెక్ట్సు, యాదాద్రి భువనగిరి జిల్లా
సం/ జాయింట్ కలెక్టర్ యాదాద్రి భువనగిరి
సం/ జిల్లా కలెక్టర్ యాదాద్రి భువనగిరి

DIPR.Ro.No.483/LA-PP/ADVT/PUB/2025-26

## బీసీ రిజర్వేషన్లపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి

● బీసీ రిజర్వేషన్లపై బీజేపీ వైఖరిని ప్రజల్లో ఎండగట్టాలి
● బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్



హైదరాబాద్ : బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అఖిలపక్ష రాజకీయ పార్టీలు, బీసీ సంఘాలు, మేధావులతో సమావేశం ఏర్పాటు చేయాలని, సమావేశం తర్వాతనే బీసీ రిజర్వేషన్ల పెంపుపై ప్రభుత్వం ముందుకు వెళ్లాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ సీఎం రేవంత్ రెడ్డికి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన బిల్లు కు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ప్రకటించి, తీరా ఢిల్లీలో పార్లమెంటులో చట్టం చేసే విషయంలో బిజెపి పార్టీ ద్వంద విధానం వ్యహరిస్తుందని, ముస్లిం లకు 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నారని అంటు తప్పుడు ప్రచారం సృఎష్టించి బీసీలలో గందరగోళం చేస్తున్న విధానాన్ని ఎండగట్టడానికి, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి తక్షణం అఖిలపక్ష రాజకీయ పార్టీలు, బీసీ సంఘాలు, మేధావులు, పౌర సంఘాలతో సమావేశం ఏర్పాటు చేయాలని ఆయన కోరారు బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 18 తేదీన జరిగే క్యాబినెట్ సమావేశంలో స్థానిక ఎన్నికలపై నిర్ణయం తీసుకుంటారని వస్తున్న వదంతులపై ప్రభుత్వం స్పష్టతని ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు బీసీ రిజర్వేషన్లు పెంచే బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే అయినప్పటికీ, ఉల్టా చోర్ కొత్వాల్ అన్న చందంగా బీసీ రిజర్వేషన్లు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పెంచిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని బిజెపి నేతలు డిమాండ్ చేయడం దయ్యాలు వేదాలు వల్లించిన చందంగా ఉందన్నారు. బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే ఎన్నికలకు వెళ్లేలా రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ రూపొందించి ముందు సాగాలని, అప్పటివరకు స్థానిక ఎన్నికల నిర్వహణ వద్దని జాజుల శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా సూచించారు.

# 20 నెలల్లో రూ.200 కోట్లు మాయం..!

● హెచ్‌సీఏలో అక్రమాల వెల్లువ ● ఫోరెన్సిక్ ఆడిట్‌తో చిట్టాను ఒక్కొక్కటీ వెలికి తీస్తున్న అధికారులు





హైదరాబాద్ : హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అక్రమాలతో టాక్ ఆఫ్ ది స్టేట్గా నిలుస్తోంది. హెచ్సీఏ చేసిన అక్రమాలు రోజుకొకటిగా వెలుగు చూస్తున్నాయి. ఒకదాన్ని మించి మరొకటి అన్నట్లు ఈ అక్రమాలు ఉంటున్నాయి అని అధికారులు అంటున్నారు. ఇప్పటికే హెచ్సీఏ చేసిన నిధుల దుర్వినియోగంపై అధికారులు ఫుల్ ఫోకస్ పెట్టారు. వాటిని తేల్చడం కోసం ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహిస్తున్నారు. ఇది పూర్తయితే అసలు మొత్తం వచ్చిన నిధులు ఎంత.. అందులో దుర్వినియోగం అయింది ఎంత? అనేది తేల్తుందని సీఐడీకి అధికారులు క్లారిటీ ఇచ్చారు. ఇందులో హెచ్సీఏ అధ్యక్షుడు జగన్ మోహన్ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి అక్రమాలు ఎంత మేరా జరిగాయి? వచ్చిన నిధులు ఎన్ని? ఖర్చు చేసిన మొత్తం ఎంత? ఇలాంటి వివరాలను అధికారులు పరిశీలిస్తున్నారు. అయితే జగన్మోహన్.. అధ్యక్ష పదవి చేపట్టినప్పటి నుంచి బీసీసీఐ నుంచి హెచ్సీఏకు రూ.240కోట్ల నిధులు మంజూరయ్యాయని అధికారులు పరిశీలనలో తేలింది. ఇప్పుడు హెచ్సీఏ ఖాతాలో మొత్తం రూ.40 కోట్లు మాత్రమే ఉన్నాయి. అంటే 20 నెలల సమయంలో రూ.200 కోట్లు ఖర్చు అయ్యాయి. అయితే ఆ రూ.200 కోట్లు దేనికి ఖర్చు చేశారు? అనేది తెలుసుకోవడం కోసమే ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహిస్తున్నట్లు సీఐడీ తెలిపింది. 2014 నుంచి ఇప్పటి వరకు హెచ్సీఏ అక్రమాలపై రెండుసార్లు ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించారు. ఇప్పుడు సీఐడీ సిఫార్సుతో ముచ్చటగా మూడోసారి చేస్తున్నారు. కాగా నకిలీ బిల్లులు వినియోగించి బీసీసీఐ గ్రాంట్లు, హెచ్సీఏ నిధులను నిందితులు కొల్లగొట్టినట్లు నిర్ధారితమైందని సీఐడీ అధికారులు చెప్పారు. ఈ క్రమంలోనే మొత్తం ఎంత మేర అక్రమం జరిగింది? ఇందులో ఎవరి పాత్ర ఎంత? అనేది తేల్చడం కోసం అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

అసలు అక్రమం ఇదే..ఎస్ఆర్హెచ్, హెచ్సీఏ మధ్య కొనసాగిన వివాదం.. సీఎం రేవంత్ చెంతకు చేరింది. ఈ అంశంపై సీఎం రేవంత్ రెడ్డి స్పందిస్తూ.. విజిలెన్స్ అధికారుల దర్యాప్తుకు ఆదేశించారు. మరుసటి రోజే హెచ్సీఏ, ఎస్ఆర్హెచ్ వివాదం ఒక కొలిక్కి వచ్చింది. కానీ హెచ్సీఏకు అసలు చిక్కులు అప్పటి నుంచే మొదలయ్యాయి. దర్యాప్తు చేపట్టిన విజిలెన్స్ అధికారులు అనేక విషయాలు కనుగొన్నారు. వాటిలో హెచ్సీఏ నిధులు దుర్వినియోగం అయినట్లు అధికారులు గుర్తించారు. దీంతో ఈ అంశంలోకి సీఐడీ ఎంట్రీ ఇచ్చింది. నిధుల దుర్వినియోగానికి సంబంధించి ఐదుగురిని అరెస్ట్ చేసినట్లు సీఐడీ ప్రకటించింది. తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ధరమ్ గురువా రెడ్డి ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసిన సీఐడీ.. అనేక కోణాల్లో దర్యాప్తును కొనసాగిస్తోంది.దీంతో పాటుగానే సమ్మర్ క్యాంపుల పేరుతో హెచ్సీఏ అధ్యక్షుడు జగన్ మోహన్ రావు అండ్ కో అంతా కలిసి రూ.4కోట్లు దారి మళ్లించినట్లు సీఐడీ అధికారులు గుర్తించారు. ఈ కుంభకోణానికి సంబంధించిన ఆధారాలను కూడా సీఐడీ అధికారులు సేకరించినట్లు సమాచారం. గతేడాది సమ్మర్లో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 28 కేంద్రాల్లో హెచ్సీఏ.. సమ్మర్ క్యాంపులను నిర్వహించింది. ప్రతీ క్యాంపులో 100 మంది చొప్పున మొత్తం అన్ని క్యాంపుల్లో కలిపి 2500 మందికిపైగా ఆటగాళ్లకు కోచింగ్ ఇచ్చినట్లు తప్పుడు లెక్కలను చూపింది హెచ్సీఏ. ఒక్కో క్యాంప్పై రూ.15 లక్షలు ఖర్చు చేసినట్లు చూపి.. రూ.4 కోట్ల రూపాయలు జగన్మోహన్రావు కాజేశారు. క్యాంప్కి హాజరైన విద్యార్థులకు క్రికెట్ కిట్స్ ఇచ్చినట్లు తప్పుడు లెక్కలు చూపించారు. క్యాంప్ల నిర్వహించిన కేంద్రాల్లో సీఐడీ అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఒక్కో క్యాంప్లో లక్ష కూడా ఖర్చు చేయలేదని సీఐడీ ఆధారాలు సేకరించింది.

## ప్రమాదకరస్థితికి తెలంగాణ ద్రవ్యోల్బణం : మాజీ మంత్రి హరీష్‌రావు



హైదరాబాద్: రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ నిర్వహణలో రేవంతడ్డి ప్రభుత్వం విఫలమైందని భారత రాష్ట్ర సమితి నేత, మాజీ మంత్రి హరీశ్రావు విమర్శించారు. రాష్ట్రంలో ద్రవ్యోల్బణం ప్రమాదకర స్థితికి చేరుకుందన్నారు. ఆర్థిక వ్యవస్థ తిరోగమనంలో వెళ్తోందనడానికి ఇదో ప్రమాదకర సంకేతమని.. రేవంత్ ప్రభుత్వం మాత్రం చోద్యం చూస్తోందని ఆక్షేపించారు. ప్రభుత్వ తప్పిదాలే దీనికి కారణమన్నారు. ఈ మేరకు ఎక్స్లో హరీశ్రావు పోస్ట్ చేశారు. ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదు. ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కోవాలంటే ప్రజల చేతుల్లో డబ్బు అందుబాటులో ఉంచాలి. ప్రభుత్వ మూలధన పెట్టుబడి నిరంతరం తగ్గుతోంది. మూసీ, హైడ్రా వంటి నిర్ణయాలు రియల్ ఎస్టేట్ రంగాన్ని దెబ్బతీశాయి. వేలాది మంది ఉపాధి అవకాశాలపై ఇవి ప్రతికూల ప్రభావం చూపాయి.

# తెలంగాణ వాస్తవ చరిత్రను భావితరాలకు అందించాలి

● అందుకు తెలంగాణ చరిత్రను సరి చేయాల్సిందే ● స్వాతంత్ర పోరాటంలో అసువులు బాసిన తెలంగాణ యోధులకు గుర్తింపు లేదు ● మజ్లిస్ పార్టీ అధ్యక్షులు, ఎం.పీ. అసదుద్దీన్ ఓవైసి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి





హైదరాబాద్ :దేశ స్వాతంత్ర పోరాటంలో అసువులు బాసిన తెలంగాణ ప్రాంత ముఖ్యంగా హైదరాబాద్ కు చెందిన యోధులకు గుర్తింపు లేకుండా పోయిందని, అసలు తెలంగాణ చరిత్రను సమైక్యపాలనలో వక్రీకరించారని, ఈ నేపథ్యంలో తెలంగాణ వాస్తవ చరిత్రను భావి తరాలకు అందించేందుకు తెలంగాణ చరిత్రలో సమూల మార్పులు చేయాల్సిన అవసరం ఉందని మజ్లిస్ పార్టీ అధ్యక్షులు, హైదరాబాద్ పార్లమెంట్ సభ్యులు అసదుద్దీన్ ఓవైసి గారు, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి గారు అన్నారు. గురువారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హిస్టారికల్ రీసెర్చ్ ఆధ్వర్యంలో అన్ వెప్ట్ అండ్ అన్ సంగ్ హీరోస్ ఆఫ్ తెలంగాణ అనే అంశంపై జరిగిన సెమినార్ లో వారు ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అసదుద్దీన్ ఓవైసి గారు, చిన్నారెడ్డి గారు మాట్లాడుతూ వక్రీకరించబడ్డ తెలంగాణ వాస్తవ చరిత్రను తిరిగి రాసేందుకు అవసరమైన నిధుల కోసం తాము గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో త్వరలోనే భేటీ కానున్నట్లు తెలిపారు. 90 ఏళ్ల దేశ స్వాతంత్ర పోరాటంలో కేవలం ఆంధ్రప్రదేశ్ కు చెందిన వారే పాల్గొన్నట్లు, తెలంగాణ ప్రాంత యోధులు లేనేలేనట్లు చరిత్ర ఉందని, ఇది సరైంది కాదని వారు పేర్కొన్నారు.

స్వాతంత్ర పోరాటంలో హైదరాబాద్ లోని ఆంగ్లేయుల రెసిడెన్సీపై దాడి చేసిన హైదరాబాద్ యోధులు మౌల్వి ఆలాఉద్దీన్, తుర్రే బాజ్ ఖాన్, చిదా ఖాన్ పేర్లు చరిత్రలో కానరావని వారు అన్నారు. సెల్యూలార్ (కాలాపాని) జైలులో మౌల్వి ఆలాఉద్దీన్ 30 ఏళ్ళు శిక్ష అనుభవించారని, ఆ జైలులో తొలి భారతీయుడుగా మౌల్వి శిక్ష అనుభవించారని, తుర్రే బాజ్ ఖాన్ ను ఆంగ్లేయులు కాల్చి చంపారని వారు వివరించారు. నేతాజీ సుభాష్ చంద్ర బోస్ కు పర్సనల్ సెక్రటరీగా పని చేసిన హైదరాబాద్ గ్రామర్ స్కూల్ లో చదువుకున్న ఆబిద్ అలీ హసన్ సఫ్రాని దేశం స్వాతంత్రం కోసం ప్రాణాలు అర్పించారని, మూడు నెలలపాటు సబ్ మేరైన్ లో గడిపారని, సఫ్రాని జై హింద్ నినాదాన్ని సృఎష్టించిన ఘనత పొందారని వారు పేర్కొన్నారు.ఇలాంటి అనేక మంది స్వాతంత్ర పోరాట యోధుల పేర్లు చరిత్రలో లేవని, ఇలాంటి పొరపాట్లను సరిదిద్దాల్సిన అవసరం ఉందని అసదుద్దీన్ ఓవైసి గారు, చిన్నారెడ్డి గారు అభిప్రాయ పడ్డారు.తెలంగాణ చరిత్రను తిరిగి రాసే బాధ్యతలను కెప్టెన్ పాండు రంగారెడ్డి గారికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అప్పగించారని, వారి నాయకత్వంలో తెలంగాణ చరిత్ర తిరిగి రాయనున్నట్లు వారు తెలిపారు.తెలంగాణ కౌన్సిల్ అఫ్ హిస్టారికల్ సెంటర్ ప్రధాన కార్యదర్శి టీ. వివేక్ అధ్యక్షతన జరిగిన ఈ సెమినార్ లో ప్రముఖులు జియా ఉద్దీన్ నయ్యర్, రహమాన్, తదితరులు పాల్గొన్నారు.



## ఎస్. జె. డబ్ల్యూ. హెచ్. ఆర్. సి ఆధ్వర్యంలో
# ఘనంగా 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..

హైదరాబాద్ : సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్ మహా నగరం, కింగ్ కోటిలో ఉన్న తెలంగాణ సరస్వతి పరిషత్‌లో జాతీయ చైర్మన్ డా, కొప్పుల విజయ్ కుమార్ సమక్షంలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ అడ్వకేట్, ల్యాండ్ ఎక్స్పర్ట్ , తెలంగాణ అగ్రికల్చర్ మరియు ఫార్మర్స్ వెల్ఫేర్ కమిషన్ సభ్యులు యం. సునీల్ కుమార్ (భూమి) , అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ మత్తయ్య , దళితరత్న యస్. రాజు, ప్రముఖ సైకాలజిస్ట్ హిప్నో థెరపిస్ట్ డా. హిప్నో పద్మ కమలాకర్, తెలంగాణ హైకోర్టు ప్రముఖ అడ్వకేట్ కదారి రమేష్ , హాజరయ్యారు. ఈ సందర్భంగా భూమి సునీల్ కుమారు మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం, అనగారిన వర్గాల కోసం ప్రతి ఒకరు నిరంతరం కృషి చేయాలన్నారు. రైతు లేనిదే మనకు అన్నం లేదు అన్నారు. రైతన్నకు అండగా, శ్రమ జీవికి తోడుగా వారి హక్కుల పరిరక్షణ కోసం మనము అందరం పని చేయాలని పిలువునిచ్చారు. డా హిప్నో పద్మ కమలాకర్ మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణ కోసం మానవత్వానికి ప్రతిక గా తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల్లో కూడా అందరికీ మార్గదర్శకంగా ఉంటూన్న డా కొప్పుల విజయ్ కుమార్ కి మరియు వారి ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. సమాజం లో రేపటి వెలుగుల కోసం డా. కొప్పుల విజయ్ కుమార్ ఒక అడుగు ముందుకు వేస్తే అయిన వెనుక వేలాది మంది అడుగులు పడుతున్నాయని తెలిపే ఓ గొప్పా మంచి సందేశాత్మకమే ఈ సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ అని కొనియాడారు. న్యాయవాది కదారి రమేష్ మరియు చీఫ్ అడ్వైసర్ డా .మార్గం విజయ్ పటేల్ మాట్లాడుతూ డా.బి. ఆర్. అంబేద్కర్ గారి ఆశయ సాధన కోసం మానవ హక్కుల పరిరక్షణ కోసం మన కొప్పుల విజయ్ కుమార్ అడుగుజాడల్లో ఎంతోమంది నడవడం అభినందనీయం అన్నారు. అనంతరం డా. కొప్పుల విజయ్ కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా నేడు హైదరాబాద్ లో ముందస్తు వేడుకలను నిర్వహించడం జరిగిందన్నారు. మానవ హక్కులు వాటి పరిరక్షణ మరియు భారత రాజ్యాంగం, విలువలు, ఉపయోగాలు గురించి వివరించారు. అనంతరం వివిధ రంగాల్లో సేవలు అందించిన వారికి డా. బి. ఆర్. అంబేద్కర్ ఎక్సలెన్స్ అవార్డు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా స్నేహిత వ్యవహారించారు. ఈ కార్యక్రమంలో సౌత్ ఇండియా చైర్మన్ డా. జూపల్లి తిరుమల రావు, నేషనల్ చీఫ్ సెక్రటరీ డా. వై. ఆర్. ఆర్. మోహన్ రావు, ముఖ్య కార్యదర్శి షేక్ అమీర్ హుస్సేన్, నేషనల్ బోర్డు డైరెక్టర్ కె. రవిబాబు, తెలంగాణా జనరల్ సెక్రటరీ బి. నవీన్ కుమార్, సెక్రటరీ బి. దత్తాద్రి గౌడ్, రాష్ట్ర సమాచార హక్కు చట్ట విభాగం చైర్మన్ డా. సాప పండారి, డైరెక్టర్ మాలేపు నారాయణ, జాయింట్ డైరెక్టర్ బి. సుధాకర్, కె మధుకర్, కె. ఆదినారాయణ, కొప్పుల మనోజ్ కుమార్, పలువురు హ్యూమన్ రైట్స్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## నేడే స్వాతంత్ర్య దినం

# వీరుల త్యాగఫలం

### ఢిల్లీ నుంచి గల్లీ వరకు ఎగరనున్న మువ్వన్నెల జెండా

**స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు యావత్తు భారతావని సిద్ధమవుతోంది. ఢిల్లీ నుంచి గల్లీ వరకు దేశ నలుమూలలా ఆగస్టు 15న త్రివర్ణ పతాకం రెపరెపలాడుతుంది. 200 ఏళ్ల బ్రిటిష్ పాలన నుంచి విముక్తి కోసం ఎందరో మహానుభావులు సుదీర్ఘ పోరాటం సాగించారు. దీని ఫలితంగా దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం సిద్ధించింది. అందుకే పంద్రాగస్టు భారత చరిత్రలో చిరస్మరణీయ రోజుగా నిలిచిపోయింది. భారత స్వాతంత్ర్యోద్యమం గురించి చాలా మంది చరిత్ర పుస్తకాల ద్వారా తెలుసుకొని ఉంటారు. అలాగే స్వాతంత్ర్యోద్యమంపై చాలా సినిమాలు కూడా వచ్చాయి. కానీ ఆగస్టు 15 వెనుక మరెన్నో విశేషాలు ఉన్నాయి. పుస్తకాలు, సినిమాలు, నాటకాల్లో ప్రస్తావించని ఎన్నో విషయాల్లో కొన్నింటి గురించి ఇప్పుడు తెలుసుకుందాం.**

ప్రతి ఏడాది మన భారతీయులంతా ఎంతో ఘనంగా,అట్టహాసంగా,వైభవో పేతంగా జరుపుకునే పండుగే ఈ ఆగస్టు 15 జెండా పండుగ.బ్రిటిష్ వారి ద్రాస్య శృంఖలాల నుంచి,కబంద హస్తాల నుంచి మన భారతదేశాన్ని బంధవిముక్తులు గావించి చాలా సగర్వంగా భారతీయులు తమ స్వేచ్ఛ స్వాంతంత్ర్యాలను సంపాదించుకున్నారు.అయితే ఈ శుభ సందర్భం కోసం,ఈ చారిత్రాత్మిక రోజు కోసం,భారతదేశానికి స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు ప్రసాదించేందుకు ఎందరో అమర వీరులు,స్వాంతంత్ర్య సమర యోధులు తమ ప్రాణాలను పణంగా పెట్టి, జైళ్లలో మగ్గి,బ్రిటిష్ పోలీసువారి లాఠీ దెబ్బలు తిని మరీ ఈ గొప్ప కార్యాన్ని, వెలకట్టలేని విజయాన్ని ఈ కోట్లాదిమంది భారతదేశ ప్రజానీకానికి కట్టబెట్టడంతో కృతకృత్యులయ్యారు.ఈ చిరస్మరణీయ,అసాధారణ విజయం వెనుక ప్రతి భారతీయుడు తమ వంతు పాత్రను అంతో ఇంతో పోషించారు అనే మాట ఎవరు కాదనలేని వాస్తవం.ఈ జెండా పండుగ ప్రత్యేకత ఏమంటే కుల,వర్గ,జాతి,మతాలకు అతీతమైనది.ఈ సందర్భంగా ప్రతి భారతీయుడు సోదరభావంతో కలిసి మెలిసి ఈ పర్వదినాన ఆనాటి మధుర స్మృతులను,స్వాంతంత్ర్య సమరయోధుల పోరాటపటిమను,నిస్వార్థ సేవలను ఒక్కసారి మననం చేసుకోవాల్సిన గురుతర బాధ్యత ప్రతి ఒక్క భారతీయుని భుజస్కందాలపై ఎంతైనా ఉంది. ముఖ్యంగా మన జాతిపిత అహింసావాది మోహన్ దాస్ కరంచంద్ గాంధీజీ సెలవిచ్చినట్లుగా ' ప్రతి భారతీయ స్త్రీ అర్ధరాత్రి నడిరోడ్డుపై స్వేచ్ఛగా నడయాడినప్పుడే,సంచరించినప్పుడే నిజమైన స్వేచ్ఛ,స్వాతంత్ర్యాలు మనకు లభించినట్లు ' అన్న ఎంతో అమూల్యమైన,విలువైన మాటలను ఒక్కసారి స్ఫూరణకు తెచ్చుకొని అలాంటి ఆరోగ్యకరమైన, సుభిక్షమైన వాతావరణాన్ని మన భారతదేశంలో కల్పించేందుకు ప్రతి ఒక్కరు ఒక సైనికునిలా,మడమ తిప్పని యోధునిలా పని చేయాల్సిన ఆవశ్యకత, గురుతర బాధ్యత మనందరి భుజస్కంధాలపై ఎంతైనా ఉంది.

ఆగస్టు 15, 2025న, భారతదేశం తన 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకోనుంది. . ఢిల్లీలోని ఎర్రకోటపై నుంచి జాతిని ఉద్దేశించి ప్రధాని ప్రసంగించారు. ఇది స్వతంత్ర భారత తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ ప్రారంభించిన సంప్రదాయం, నేటికీ కొనసాగుతోంది. ఈ ఏడాది ఆనవాయితీలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించనున్నారు.

1757లో ప్లాసీ యుద్ధంలో ఈస్టిండియా కంపెనీ విజయం సాధించడంతో భారతదేశంలో బ్రిటిష్ పాలన ప్రారంభమైంది. మన దేశంపై పూర్తి నియంత్రణను ఇచ్చింది. ఈస్టిండియా కంపెనీ భారతదేశాన్ని దాదాపు ఒక శతాబ్దం పాటు పరిపాలించింది. బ్రిటీష్ ఈస్ట్ ఇండియా కంపెనీకి వ్యతిరేకంగా 1857-58 లో భారతీయులు తిరుగుబాటు చేశారు. దీన్ని మొదటి భారత స్వాతంత్ర్య యుద్ధం అంటారు. సంవత్సరాల పోరాటం తర్వాత.. భారతీయులు బ్రిటిష్ వారిని దేశం విడిచిపోయేలా చేశారు.



బ్రిటీషర్ల తమ పట్టును వదులుకోవలసి వచ్చింది. బ్రిటీష్ పార్లమెంట్ జూన్ 30, 1948 నాటికి భారతదేశానికి అధికారాన్ని బదిలీ చేయమని లార్డ్ మౌంట్ బాటన్కు ఆదేశాన్ని ఇచ్చింది. మౌంట్ బాటన్ భారత దేశం చివరి బ్రిటిష్ గవర్నర్-జనరల్ అనే సంగతి తెలిసిందే. అయి తే స్వాతంత్ర్య సమరయోధులు మాత్రం భారతదేశానికి స్వాతంత్ర్యం ఇవ్వడంలో జాప్యంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.

దీంతో మౌంట్ బాటన్ ఆ తేదీని ఆగష్టు 15, 1947గా తీసుకుని వచ్చారు. రక్తపాతం లేదా అల్లర్లు తనకు ఇష్టం లేదని.. అలాంటివి జరగకుండా చూడాలని భావించాడు.

### 79వ స్వాతంత్ర్య దినోత్సవమే...

ఈ గందరగోళం ఎందుకు వస్తుందంటే, చాలామంది 2025 నుంచి 1947ను తీసివేసి 78 అని లెక్క వేస్తారు. కానీ ఇది సరైన పద్ధతి కాదు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఆగస్టు 15, 1947 నాటి దినోత్సవాన్ని మొదటి స్వాతంత్ర్య దినోత్సవంగా లెక్కిస్తారు. ఆ లెక్కన, 2025లో మనం 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ప్రతి సంవత్సరం ఆగస్టు 15న భారతదేశం స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటుంది.4 ఈ రోజు 200 సంవత్సరాలకు పైగా కొనసాగిన బ్రిటిష్ పాలన నుంచి భారతదేశం స్వేచ్ఛ పొందిన రోజును గుర్తు చేస్తుంది.

**ప్రాముఖ్యత:**
స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడానికి మరియు వారు పోరాడిన విలువల పట్ల నిబద్ధతను చాటుకోవడానికి ఈ వేడుకలు జరుపుతారు.

**వేడుకలు:**
ఈ రోజున పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**ప్రధాన కార్యక్రమం:**
ఢిల్లీలోని ఎర్రకోట వద్ద ప్రధానమంత్రికి త్రివిధ దళాలు మరియు ఢిల్లీ పోలీసులు గౌరవ వందనం సమర్పిస్తారు.5 ఆ తర్వాత ప్రధాని త్రివర్ణ పతాకాన్ని ఎగురవేస్తారు, జాతీయ గీతం ఆలపిస్తారు, 21-గన్ సెల్యూట్‌తో గౌరవం తెలుపుతారు.6 ఈ సందర్భంగా ప్రధాని దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు.

**2025 థీమ్: 'నయా భారత్'**
ఈ సంవత్సరం స్వాతంత్ర్య దినోత్సవానికి 'నయా భారత్' అనే థీమ్‌ను ప్రకటించారు. ఇది కేవలం ఒక నినాదం కాదు.

**పురోగతికి సూచన:** ఈ థీమ్ భారతదేశం సాధిస్తున్న వేగవంతమైన పురోగతిని, సాంకేతిక ఆవిష్కరణలను, ఆర్థిక వృద్ధిని మరియు సామాజిక సాధికారతను సూచిస్తుంది.
భవిష్యత్తుపై ఆశ: ఇది స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను గౌరవిస్తూనే, దేశాన్ని కొత్త లక్ష్యాల వైపు నడిపించే స్ఫూర్తిని ఇస్తుంది. 'నయా భారత్' థీమ్ యువతను మరియు ప్రజలందరినీ దేశ పురోగతిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిస్తుంది.

### దేశభక్తే పరమావధిగా

ఏదిఏమైనా ఆనాడు అంచెలంచెల దేశభక్తే పరమావధిగా జీవించిన మహానుభావులు,దార్శనికులు,గొప్ప స్వాతంత్ర్య సమరయోధులు అందించిన ఈ సుమధుర ఫలాలే ఈనాడు కోట్లాది మంది భారతీయులు స్వేచ్ఛగా జీవించేందుకు దోహదపడ్డాయి అనే నగ్న సత్యాన్ని ఏ ఒక్కరు మరువరాదు.ఇదే ఆ మహోన్నత దేశభక్తులకు త్యాగధనులకు మనమిచ్చే నిజమైన,ఘనమైన నివాళి.ఏమైనా ఎన్ని తరాలు,యుగాలు మారిన ఆనాటి స్వాతంత్ర్య సమరయోధులు భారతదేశానికి,ప్రజలకు స్వేచ్ఛా వాయువులు ప్రసాదించేందుకు వారు పడిన శ్రమ,వారు చేసిన మహోన్నత పోరాటాలు,చూపిన తెగువ ధైర్య సాహసాలు,చేసిన ప్రాణత్యాగాలు,రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యవాదులపై చావో రేవో అన్నట్లుగా వారిపై తిరుగుబాటు బావుట ఎగురవేసిన వారి దీరత్వం మన మానవాళి జీవించినంతవరకు చిరస్థాయిగా,చిరస్మరణీయంగా మరో నూరు కాలాల పాటు నిలిచిపోతుంది అనడంలో ఎలాంటి సందేహానికి తావు లేదు.జైహింద్.జయ జయహో భారత్! భారతమాతాకీ జై,మేరా హిందూస్తాన్ మహాన్!

**- బుగ్గన మధుసూదనరెడ్డి,(9000369660)**

## రెండు వేర్వేరు దేశాలుగా



2వ ప్రపంచ యుద్ధంలో జపాన్ లొంగిపోయిన రెండవ వార్షికోత్సవం సందర్భంగా మౌంట్ బాటన్ ఆగస్టు 15ని భారత స్వాతంత్ర్య తేదీగా ఎంచుకున్నాడు. మౌంట్ బాటన్ నిర్ణయం తర్వాత, బ్రిటీష్ హౌస్ ఆఫ్ కామన్స్ జూలై 4, 1947న భారత స్వాతంత్ర్య బిల్లును ఆమోదించింది. భారతదేశం, పాకిస్థాన్ అంటూ రెండు వేర్వేరు దేశాలుగా విభజించారు.

1. ఆగస్టు 15వ తేదీ అర్ధరాత్రి నుంచే మనం 72వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటాం. ఇదే రోజు భారత్తో పాటు కొరియా, కాంగో, బెహ్రయిన్, లీచెన్స్టీన్ దేశాలు కూడా స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటాయి.
2. ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకోవాలని ఆఖరి బ్రిటిష్ ఇండియా వైస్రాయ్ లార్డ్ మౌంట్ బాటెన్ మన పెద్దలకు సూచించారు. రెండో ప్రపంచ యుద్ధంలో జపాన్ లొంగిపోయి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ తేదీనీ ఆయన సూచించారు. సింగపూర్లో జపాన్ లొంగుబాటును అంగీకరించిన సౌత్-ఈస్ట్ ఆసియా కమాండ్కు మౌంట్ బాటెన్ సుప్రీం అలైడ్ కమాండర్గా వ్యవహరించారు.ఆఖరి బ్రిటిష్ ఇండియా వైస్రాయ్ లార్డ్ మౌంట్ బాటెన్తో నెహ్రూ, మహ్మద్ ఆలీ జిన్నా
3. జాతీయ గీతం 'జన గణ మణ'ను రబీంద్రనాథ్ ఠాగూర్ రచించారని అందరికీ తెలిసిందే. వాస్తవానికి ఈ గీతాన్ని బ్రిటిష్ కింగ్ జార్జ్ వి గౌరవార్థం ఠాగూర్ రంచించారు. 1911లో కింగ్ జార్జ్ భారత్ వచ్చిన సందర్భంగా ఆయనకు స్వాగతం పలికేందుకు ఈ గీతాన్ని ఠాగూర్ సిద్ధం చేశారు.
4. జాతీయ గేయం 'వందేమాతరం'ను బంకించంద్ర ఛటర్జీ రచించారు. వాస్తవానికి ఇదొక పద్య భాగం. ఛటర్జీ రచించిన 'ఆనంద్ మఠ్' నవలలోని మొదటి రెండు చరణాలను తీసుకుని జాతీయ గేయంగా ప్రకటించారు.
5. భారత స్వాతంత్ర్యోద్యమం 1857లోనే ప్రారంభమైంది. మంగల్ పాండే నాయకత్వంలో తొలి సిపాయి తిరుగుబాటు జరిగింది. ఈ తిరుగుబాటు తరవాత బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా ఝాన్సీ లక్ష్మీబాయి, తాంత్య తోపె, బహదూర్ షా జఫర్, నానా సాహెబ్ పోరాటాలు చేశారు.
6. భారత్, పాకిస్థాన్ విడిపోయినప్పుడు రాచరిక పాలనలో ఉన్న జమ్మూ కశ్మీర్ రాష్ట్రం తటస్థంగా ఉండిపోయింది. రాష్ట్రంలో ముస్లింలే అత్యధికంగా ఉన్నారు కాబట్టి పాకిస్థాన్లోనే కలుస్తుందని ఆ దేశం నమ్మింది. కానీ అప్పటి హిందూ రాజు జమ్మూ కశ్మీర్ను భారత్లో విలీనం చేశారు. 1947 అక్టోబర్లో జమ్మూ కశ్మీర్.. భారత్లో విలీనం అయ్యింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు దీనిపై భారత్, పాక్ మధ్య వివాదం రగులుతూనే ఉంది.
7. విదేశీ ఉత్పత్తులను బహిష్కరిస్తూ దేశీ ఉత్పత్తులకు మద్దతుగా 1900 ప్రారంభంలో బాల గంగాధర్ తిలక్తో కలసి సర్ రతన్ జంషెడ్ టాటా.. బొంబే స్వదేశీ కోఆపరేటివ్ స్టోర్స్ కో లిమిటెడ్ను స్థాపించారు. ప్రస్తుతం అది బోంబే స్టోర్గా సుప్రసిద్ధం.
8. జాతీయ గీతంగా వందేమాతరానికి బదులు జన గణ మణను తీసుకున్నారు. ఆర్మీ బ్యాండ్లో వాయించడానికి వందేమాతరం కన్నా జన గణ మణ అయితే సులభంగా ఉంటుందని జవహర్ లాల్ నెహ్రూ భావించారట.
9. భారత్, పాకిస్థాన్ మధ్య సరిహద్దును సిరిల్ జాన్ ర్యాడ్క్లిఫ్ నిర్ణయించారు. ఈయన బ్రిటిష్ న్యాయ కోవిదుడు. భారత భౌగోళిక అంశాలపై పూర్తి అవగాహనలేకుండానే ర్యాడ్క్లిఫ్ సరిహద్దును నిర్ణయించారు. తన నిర్ణయంపై చనిపోయేంత వరకు ర్యాడ్క్లిఫ్ బాధపడుతుండేవారని చెబుతుంటారు.
10. 'ఇండియా' అనే పేరును ఇండస్ (సింధూ) నది నుంచి తీసుకున్నారు. అత్యంత ప్రాచీనమైన సింధూ నాగకరితకు నిదర్శనంగా ఈ పేరును పెట్టారు.



# "మాస్టర్ బ్లాస్టర్ తొలి సెంచరీకి 35 ఏళ్లు



90' కిడ్స్కు అతడి పేరు ఓ ఎమోషన్. క్రీజ్లో ఉన్నాడంటే హమ్మయ్యా అంటూ ఊపిరిపీల్చుకొనేవారు. అదే ఔటయ్యాడని తెలిసిందా.. నిట్టూర్చేవారు. అంతా అయిపోయిందని టీవీ, రేడియోను కట్టేసేవాళ్లు.. ఆ బ్యాటరే మాస్టర్ బ్లాస్టర్, క్రికెట్ గాడ్ సచిన్ తెందూల్కర్. ఆగస్ట్ 14 అతడి జీవితంలో గుర్తుండిపోయే రోజు. సరిగ్గా 35 ఏళ్ల కిందట '100' శతకాల రికార్డుకు ఆ రోజే పునాది పడింది.

అంతర్జాతీయ క్రికెట్లోకి 16 ఏళ్ల వయసులో అడుగు పెట్టిన సచిన్ తెందూల్కర్ మొదటి సెంచరీ కోసం దాదాపు సంవత్సరం వేచి చూశాడు. 1990లో ఇంగ్లాండ్తో జరిగిన టెస్టులో 119 పరుగులు సాధించాడు. మాంచెస్టర్ ఓల్డ్ ట్రాఫోర్డ్ మైదానంలో శతకం చేయడం సాధారణ విషయం కాదు. టీనేజర్గా సచిన్ బాదిన ఆ సెంచరీ 'రికార్డు'లకు అంకురార్పణ అని ఎవరూ అంచనా వేయలేదు. దాదాపు రెండు దశాబ్దాలపాటు క్రికెట్ సామ్రాజ్యాన్ని ఏలిన సచిన్ చరిత్ర ఏంటో అందరికీ తెలిసిందే. కానీ, అతడు సాధించిన తొలి సెంచరీ మాత్రం ఎప్పటికీ నిలిచిపోవడం ఖాయం. ఎందుకంటే ఆ పరుగులు చేసే క్రమంలో ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నాడు.

**క్లిష్ట పరిస్థితుల్లో వచ్చి..**

సాధారణంగా సగం వికెట్లు పడ్డాయంటే టీమ్ఇండియా పని అయిపోయినట్లేనని ప్రత్యర్థి జట్లు భావించేవి. కానీ, అవన్నీ తప్పని నిరూపించిన మ్యాచ్ అది. ఎందుకంటే లోయర్తో కలిసి సచిన్ జట్టును ఓటమి నుంచి బయటపడేశాడు. తొలి ఇన్నింగ్స్లో ఇంగ్లాండ్ 519 పరుగులు చేసింది. గ్రాహం గూచ్, మైక్ అథర్టన్, రాబిన్ స్మిత్ సెంచరీలు బాదారు. భారత్ అందుకు దీటుగానే స్పందించింది. హైదరాబాదీ బ్యాటర్ మహ్మద్ అజారుద్దీన్ (179), సంజయ్ మంజ్రేకర్ (93), సచిన్ (68) ఆదుకొన్నారు. దీంతో 432 పరుగులకు ఆలౌటైంది. అనంతరం 87 పరుగుల ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ఆడిన ఇంగ్లాండ్ 320/4 స్కోరు వద్ద డిక్లేర్డ్ చేసింది. అలెన్ లాంబ్ (109), మైక్ అథర్టన్ (74), రాబిన్ స్మిత్ (61) రాణించారు. ఇక్కడే అసలు కథ మొదలైంది. 408 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్కు ఆరంభంలోనే షాక్ తగిలింది. ఓపెనర్ నవ్జోత్ సిద్ధూ (0) డకౌట్ కాగా.. కాసేపటికే రవిశాస్త్రి (12) పెవిలియన్కు చేరాడు. అనంతరం సంజయ్ మంజ్రేకర్ (50), దిలీప్ వెంగసర్కార్ (32) కాస్త ఆదుకొనే ప్రయత్నం చేశారు. స్వల్ప వ్యవధిలో వారిద్దరితోపాటు అజారుద్దీన్ (11) ఔట్ కావడంతో భారత్ కష్టాల్లో పడింది. అప్పుడు బ్యాటింగ్కు వచ్చిన సచిన్ (119నాటౌట్: 189 బంతుల్లో) చివరి వరకు క్రీజ్లో నిలిచాడు. మాల్కోమ్, హెమ్మింగ్స్ వంటి డేంజరస్ బౌలర్లను ఎదుర్కొన్నాడు. అతడికి కపిల్ దేవ్ (26), మనోజ్ ప్రభాకర్ (67లి) సహకారం అందించారు. చివరికి 6 వికెట్ల నష్టానికి 343 పరుగులు చేయడం గమనార్హం. ఇక ఫలితం తేలే అవకాశం లేకపోవడంతో ఇరు జట్లు డ్రాకు అంగీకరించాయి.

**ఈ రికార్డు కష్టమే..**

ఇంగ్లాండ్పై టెస్టులో సెంచరీ బాదిన సచిన్.. ఆ తర్వాత వెనక్కి తిరిగి చూసుకోలేదు. 24 ఏళ్ల కెరీర్లో 664 మ్యాచులు ఆడి 34,357 పరుగులు చేశాడు. ఇందులో వంద శతకాలు, 164 అర్ధశతకాలు ఉన్నాయి. ఇప్పట్లో '100' సెంచరీల రికార్డును అధిగమించడం చాలా కష్టమే. విరాట్ కోహ్లీ (82) కేవలం వన్డేల్లోనే ఆడుతున్నాడు. కెరీర్లో 200 టెస్టుల్లో 15,921 పరుగులు, 463 వన్డేల్లో 18,426 పరుగులు, ఒకే ఒక్క అంతర్జాతీయ టీ20లో 10 పరుగులు చేశాడు. వంద శతకాల్లో.. టెస్టుల్లో 51, వన్డేల్లో 49 బాదాడు. టెస్టుల్లో అత్యధిక పరుగుల రికార్డు ఏమైనా చేజారొచ్చేమో కానీ.. మిగతావన్నీ పదిలంగా ఉండటం ఖాయమే. సచిన్ 2013లో అంతర్జాతీయ క్రికెట్కు వీడ్కోలు పలికాడు.

# ఆరు నెలల్లో అమల్లోకి జాతీయ క్రీడా బిల్లు

న్యూఢిల్లీ: రాబోయే ఆరు నెలల్లో జాతీయ క్రీడా బిల్లు పూర్తిస్థాయిలో అమల్లోకి వస్తుందని కేంద్ర క్రీడా శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ వెల్లడించారు. పార్లమెంట్ ఉభయ సభల్లో బిల్లుకు ఆమోద ముద్ర లభించడంతో... ప్రపంచంలో క్రీడా చట్టం అమల్లోకి వచ్చిన 21వ దేశంగా భారత్ నిలిచింది. ఈ బిల్లు అమలుతో దేశ క్రీడారంగానికి ఎంతో లబ్ధి చేకూరనుంది. మౌలిక వసతులు మెరుగు పడటంతో పాటు... క్రీడల్లో పారదర్శకత పెరగనుంది. పార్లమెంట్లో బిల్లుకు ఆమోదం లభించిన అనంతరం క్రీడా మంత్రి దీనిపై స్పందిస్తూ... ఇప్పటికే నియమ నిబంధనల రూపకల్పన ప్రారంభమైందని వెల్లడించారు. 'ఈ బిల్లు వీలైనంత త్వరగా అమల్లోకి వస్తుంది. రాబోయే ఆరు నెల్లలో వంద శాతం దీన్ని అమలు చేసే విధంగా విధివిధానాలు రూపొందిస్తున్నాం. దీనివల్ల క్రీడారంగానికి ఇతోధిక లబ్ధి చేకూరుతుంది. భారత అథ్లెట్లు అంతర్జాతీయ టోర్నీల్లో పాల్గేనే సమయంలో ఎలాంటి ఆంక్షలు ఉండవు. కాకపోతే జాతీయ విధానానికి అనుగుణంగా కొన్ని సూచనలు ఉంటాయి. ప్రత్యేక పరిస్థితుల్లో దీన్ని వినియోగిస్తారు. అవసరమైన పోస్టుల సృష్టి, పరిపాలనా అనుమతుల వంటి వాటి ప్రక్రియ ప్రారంభమైంది. జాతీయ క్రీడా బోర్డు (ఎన్ఎస్బీ), జాతీయ క్రీడా ట్రైబ్యునల్ (ఎన్ఎస్టీ)కు విధానపరమైన అనుమతులను వీలైనంత త్వరగా పూర్తి చేస్తాం' అని మాండవీయ పేర్కొన్నారు. స్వతంత్ర భారత దేశంలో క్రీడా రంగంలో ఇది అతిపెద్ద సంస్కరణ అని క్రీడా మంత్రి వెల్లడించారు.

**ప్రభుత్వానికి సర్వాధికారాలు :** బిల్లు ఆమోదంతో అంతర్జాతీయ ఈవెంట్లలో భారత అథ్లెట్లు పాల్గొనడంపై తుది నిర్ణయం తీసుకునే అధికారం కేంద్ర ప్రభుత్వానికి లభించింది. గతంలోనూ ఇదే పద్ధతి కొనసాగినా... దానికంటూ ప్రత్యేకమైన విధానం లేకపోయింది. చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్తో క్రీడల్లో పోటీపడాల్సి వచ్చిన సందర్భంతో పాటు దౌత్యపరంగా సఖ్యతగా లేని మరే దేశంలో పర్యటించాల్సి వచ్చినా... ప్రభుత్వ నిర్ణయం కీలకం కానుంది.

'ప్రపంచ వ్యాప్తంగా క్రీడా చట్టం అమలవుతున్న దేశాల్లో... అంతర్జాతీయ టోర్నీల్లో పాల్గొనే అంశంపై ఆయా దేశాల ప్రభుత్వాలదే తుది నిర్ణయం. ఇది కేవలం అసాధారణ పరిస్థితుల కోసం ఉద్దేశించి రూపొందించింది... అంతే తప్ప జమ్మూకశ్మీర్లో ఉగ్రదాడి నేపథ్యంలో

## క్రీడల్లో పారదర్శకత, సూపర్ పవర్ లక్ష్యం

పొరుగు దేశం కోసం తీసుకొచ్చింది కాదు. జాతీయ భద్రతా బెదిరింపులు, దౌత్య బహిష్కరణలు లేదా ప్రపంచ అత్యవసర పరిస్థితులు వంటివి సంభవించినప్పుడు ఇది ఉపయోగపడుతుంది. 2008 ముంబై దాడుల సమయం నుంచే పాకిస్తాన్తో భారత పురుషుల క్రికెట్ జట్టు ద్వైపాక్షిక సిరీస్లు ఆడటం లేదు. అప్పటి నుంచి ఇరు జట్ల మధ్య ప్రధాన మ్యాచ్లు తటస్థ వేదికలపై జరుగుతున్నాయి. ఆయా సమయాల్లో విదేశాంగ శాఖ అనుమతులతోనే టీమిండియా మ్యాచ్లు ఆడుతోంది. ఇకపై కూడా ఈ విధానమే కొనసాగుతుంది' అని కేంద్ర మంత్రి చెప్పారు.

**సుదీర్ఘ చర్చల తర్వాతే :** ఈ బిల్లు ద్వారా జాతీయ క్రీడా సమాఖ్యలు, జాతీయ క్రీడా ట్రైబ్యునల్, జాతీయ క్రీడా ఎన్నికల ప్యానెల్ ఇలా అన్నింటిని జాతీయ క్రీడా బోర్డు (ఎన్ఎస్బీ) పర్యవేక్షణలోకి తీసుకురానున్నారు. దీంతో క్రీడల్లో పారదర్శకత పెరగడంతో పాటు వివాద పరిష్కారం మరింత సులువు కానుంది. ఆరంభంలో ఈ బిల్లుపై అవగాహన కొరవడినా... ఆ తర్వాత జాతీయ క్రీడా సమాఖ్యలు, అథ్లెట్లు, భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) దీనికి మద్దతునిచ్చాయని క్రీడా శాఖ మంత్రి వెల్లడించారు. దేశ వ్యాప్తంగా అన్ని వర్గాలతో చర్చించి విశ్లేషించి 60 రౌండ్లకు పైగా 'చింతన్ శిబిర్'లను నిర్వహించి సేకరించిన సమాచారాన్ని క్రోడీకరించిన అనంతరమే బిల్లును పార్లమెంట్ ముందుంచినట్లు క్రీడా మంత్రి వెల్లడించారు. కొత్త చట్టంతో దేశ క్రీడా రంగం పురోగతి సాధిస్తుందనే నమ్మకముందన్న మాండవీయ... రాబోయే రెండు దశాబ్దాల్లో భారత్ను క్రీడల్లో సూపర్ పవర్గా మారుస్తామని ధీమా వ్యక్తం చేశారు.

**త్వరలో స్పోర్ట్స్ మెడల్ స్ట్రాటజీ :** 'జాతీయ క్రీడా సమాఖ్యల ప్రతినిధులతో రోజుల తరబడి మాట్లాడిన తర్వాతే ఈ బిల్లును రూపొందించాం. అథ్లెట్లు, కోచ్లు, క్రీడా విశ్లేషకులు, నిపుణులు ఇలా ఒక్కరేంటి అందరినీ సంప్రదించాం. బిల్లులోని ప్రతి నిబంధనను వారికి వివరించాం. వాటి అవసరమేంటో స్పష్టంగా చెప్పిన తర్వాత వారి అభిప్రాయాలు తీసుకున్నాం. ఎలాంటి బిల్లు కావాలో వారినే అడిగాం. వారిచ్చిన సూచనలు సలహాలతో పాటు సుప్రీం కోర్టు, హైకోర్టుల్లోని క్రీడా న్యాయవాదుల నుంచి కూడా సలహాలు



తీసుకున్నాం. వారి సూచనలను పరిగణనలోకి తీసుకున్నాం. 2011లో కాంగ్రెస్ ప్రభుత్వం ముసాయిదా క్రీడా బిల్లును రూపొందించింది. కానీ దాన్ని అమలు చేయలేకపోయింది'అని క్రీడా శాఖమంత్రి వెల్లడించారు. అథ్లెట్లతో సంప్రదింపులు జరుపుతున్న సమయంలోనే క్రీడా సమాఖ్యల్లో వారి ప్రాతినిధ్యం ఉండాలని నిర్ణయించినట్లు మంత్రి చెప్పారు. 'మహిళా అథ్లెట్ల ప్రాతినిధ్యం పెంచాం. ప్రతి జాతీయ క్రీడా సమాఖ్య ఎగ్జిక్యూటివ్ కమిటీలో నలుగురు మహిళా అథ్లెట్లు తప్పనిసరిగా ఉండేలా నిబంధనలు తీసుకొచ్చాం. రానున్న రోజుల్లో 'స్పోర్ట్స్ మెడల్ స్ట్రాటజీ"ని కూడా తీసుకొస్తాం. ఇది అంతర్జాతీయ టోర్నీల్లో మన అథ్లెట్లు పతకాలు సాధించేందుకు రోడ్మ్యాప్లా నిలవనుంది' అని మాండవీయ ఆశాభావం వ్యక్తం చేశారు.

# హత్య కేసులో సుశీల్కుమార్ బెయిల్ రద్దు - వారం రోజుల్లో లొంగిపోక తప్పదు



న్యూఢిల్లీ: భారత ప్రముఖ రెజ్లర్, డబుల్ ఒలింపిక్ మెడలిస్ట్ సుశీల్ కుమార్పై సుప్రీంకోర్టు కొరడా ఝుళిపించింది. హత్య కేసులో నిందితుడైన సుశీల్కు ఈ ఏడాది మార్చిలో ఢిల్లీ హైకోర్టు ఇచ్చి న బెయిల్ను సుప్రీంకోర్టు రద్దు చేసింది. జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రాలతో కూడిన బెంచ్ ఈ తీర్పునిచ్చి ంది. వారం రోజుల్లోగా కోర్టులో లొంగిపోవాలని ఆదేశించడంతో సుశీల్ మళ్లీ జైలుపాలు కానున్నాడు. యువ రెజ్లర్ సాగర్ ధన్కర్ హత్య కేసులో జైల్లో ఉన్న సుశీల్కు ఐదు నెలల క్రితం బెయిల్ లభించగా... దీనిని వ్యతిరేకిస్తూ సాగర్ తండ్రి అశోక్ ధన్కర్ కోర్టుకెక్కడంతో సుప్రీంకోర్టు స్పందించింది. ఆటగాడిగా సుశీల్ స్థాయి, ఒలింపిక్స్లో రెండు పతకాలు గెలిచిన అతను ఘనతలను కూడా ప్రత్యేకంగా ఉదహరిస్తూ కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది.

**పరారీ తర్వాత లొంగిపోయి :** కేసు వివరాల్లోకెళితే... 2021 మే నెలలో సుశీల్ కుమార్తో పాటు పలువురు రెజ్లర్లు సాధన చేసే ఛత్రశాల్ స్టేడియం ముందు ఈ ఘటన జరిగింది. ఒక ఆస్తి వివాదానికి సంబంధించిన వ్యవహారంలో సుశీల్ తదితరులు కలిసి సాగర్ ధన్కర్, అతని మిత్రులపై తీవ్ర దాడికి పాల్పడ్డారు. గాయాలతో ఆ తర్వాత సాగర్ మృతి చెందాడు. దాంతో సుశీల్పై కేసు నమోదైంది.

దాదాపు ఇరవై రోజుల పాటు పరారీలో ఉన్న తర్వాత చివరకు సుశీల్ పోలీసుల ముందు లొంగిపోయాడు. దీనిపై ట్రయల్ కోర్టు విచారణ సందర్భంగా హత్యతో పాటు అక్రమంగా ఆయుధాలను కలిగి ఉండటం తదితర అంశాలతో పోలీసులు ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఈ క్రమంలో సుశీల్ను తీహార్ జైలుకు పంపించారు. అయితే ఈ నాలుగేళ్ల కాలంలో వేర్వేరు కారణాలతో అతను ఐదుసార్లు స్వల్పకాలిక బెయిల్ పొందాడు.

**హైకోర్టు తప్పు చేసింది :** సుశీల్కు గత మార్చిలో ఢిల్లీ కోర్టుపై బెయిల్ మంజూరు చేయడం తనకు తీవ్ర వేదన కలిగించిందని, తనకు న్యాయం చేయాలంటూ ఢిల్లీ పోలీసు విభాగంలో హెడ్ కానిస్టేబుల్గా పని చేస్తున్న సాగర్ తండ్రి అశోక్ ధన్కర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై కోర్టులో వాదోపవాదాలు జరిగాయి. సుశీల్కు బెయిల్ ఇచ్చిన ప్రతీసారి అతను సాక్షులను ప్రభావితం చేశాడని... 35 మంది సాక్షుల్లో 28 మంది ఇప్పుడు గతంలో తాము ఇచ్చిన సాక్ష్యానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని పిటిషనర్ ఆరోపించారు. అనంతరం కేసుపై కోర్టు తమ అభిప్రాయాలు వెల్లడించింది. 'నిందితుడు అగ్రశ్రేణి రెజ్లర్. ప్రపంచ స్థాయిలో మన దేశానికి ప్రాతినిధ్యం వహించాడు. కాబట్టి సమాజంలో కూడా వ్యక్తిగతంగా కూడా ఎంతో గుర్తింపు ఉన్న వ్యక్తి అనడంలో ఎలాంటి సందేహం లేదు. కాబట్టి అతను సాక్షులను, విచారణను ప్రభావితం చేయవచ్చు. ఎఫ్ఐఆర్ తర్వాత కూడా అతను పరారీలో ఉన్న విషయంలో మర్చిపోవద్దు. అతనిపై తీవ్ర ఆరోపణలు ఉన్నాయి.కేసు తీవ్రత తగ్గించే విధంగా బెయిల్ ఉండరాదు. సత్ప్రవర్తనలాంటి అంశాలను ఇలాంటి కేసుల్లో పరిగణలోకి తీసుకోవద్దు. ఈ కేసులో బెయిల్ ఇచ్చి న ఢిల్లీ హైకోర్టు తప్పుగా వ్యవహరించింది' అని సుప్రీంకోర్టు అభిప్రాయ పడింది. అయితే బెయిల్ ఇచ్చిన కారణాలను తప్పుగా చూపిస్తూ దీనిని రద్దు చేసిన సుప్రీంకోర్టు... ముస్ముందు సుశీల్ కుమార్కు కొత్తగా మళ్లీ బెయిల్కు అప్పీల్ చేసుకునే అవకాశం మాత్రం ఇచ్చింది.

# సిన్సినాటి ఓపెన్లో సిన్నర్, సబలెంకా క్వార్టర్ ఫైనల్స్కి దూసుకెళ్లారు

బుధవారం జరిగిన వర్షంతో దెబ్బతిన్న సిన్సినాటి ఓపెన్లో డిఫెండింగ్ ఛాంపియన్లు జానిక్ సిన్నర్ మరియు అరినా సబలెంకా వరుస సెట్ల విజయాలతో క్వార్టర్ ఫైనల్ బెర్తును బుక్ చేసుకున్నారు. దాదాపు మూడు గంటల పాటు జరిగిన మ్యాచ్ మధ్యలో వర్షం అంతరాయం కలిగించిన సిన్నర్ ఆడ్రియన్ మన్నారినోపై 6-4, 7-6 (7/4) తేడాతో విజయం సాధించి ముందుకు సాగాడు. తదుపరి అతను కెనడాకు చెందిన ఫెలిక్స్ అగర్-అలియాస్సిమ్తో తలపడతాడు, అతను ఫ్రాన్స్కు చెందిన బెంజమిన్ బోంజీని 6-4, 6-3 తేడాతో ఓడించాడు. ఎమ్మా రాడుకానుతో జరిగిన తన మునుపటి మ్యాచ్లో మూడు సెట్లకు దిగిన సబలెంకా, స్పెయిన్కు చెందిన జెస్సికా బౌజాస్ మనేరోను 6-1, 7-5 తేడాతో ఓడించి, 2025లో సీజన్లో అగ్రగామిగా ఉన్న 50వ మ్యాచ్ను గెలుచుకుంది మరియు ఎలైట్ 1000 స్థాయిలో తన 29వ కెరీర్ చివరి-ఎనిమిదవ స్థానానికి చేరుకుంది. రెండవ సెట్ బ్రేక్ను వదులుకున్న తర్వాత సబలెంకా కష్టపడాల్సి వచ్చింది, కానీ చివరి గేమ్లో బౌజాస్ మనేరోను బ్రేక్ చేసి విజయాన్ని నమోదు చేసుకుంది.తన సర్వ్పై దృష్టి పెట్టడం మరియు వీలైనంత ఎక్కువ ఒత్తిడిని కలిగించడం కీలకం" అని సబలెంకా అన్నారు. "నేను విరామం తీసుకున్నాను, రెండు తప్పులు చేసాను మరియు ఆమె నన్ను వెన్నుపోటు పొడిచింది. నేను వరుస సెట్లలో గెలిచినందుకు సంతోషంగా ఉంది - నేను మూడు గంటలు ఆగిపోవాలనుకోలేదు.వింబుల్డన్లో ట్రోఫీని ఎత్తివేసిన తర్వాత తన మొదటి టోర్నమెంట్ ఆడుతున్న ప్రపంచ నంబర్ వన్ సిన్నర్, ఈ సీజన్లో వరుసగా 24వ హార్డ్కోర్ట్ మ్యాచ్ విజయాన్ని సాధించి తన ఐదవ క్వార్టర్-ఫైనల్ను సాధించాడు.ఈ విజయానికి ఓపిక అవసరం, శనివారం 24 ఏళ్లు నిండిన ఇటాలియన్ తన జట్టుతో కార్డులు ఆడుతూ మధ్యాహ్నం వాతావరణ విరామంలో కొంత భాగాన్ని దాటాడు.సిన్నర్ మొదటి సెట్ను గెలుచుకున్నాడు మరియు వారు తిరిగి వచ్చినప్పుడు రెండవ సెట్లో సర్వ్లో ఉన్నారు, కానీ మ్యాచ్ను సర్వ్ అవుట్ చేయడానికి ప్రయత్నిస్తున్నప్పుడు సిన్నర్ విరిగిపోవడంతో ఫ్రెంచ్ వ్యక్తి యొక్క గమ్మత్తైన ఆట దెబ్బతింది.రెండవ సెట్ బదులుగా టైబ్రేక్కు వెళ్లింది, ఇటాలియన్ తన 11వ మరియు 12వ ఏస్లను పేల్చి విజయం సాధించాడు."అతను చాలా కష్టమైన ప్రత్యర్థి, ఇతర పేయర్ల కంటే భిన్నంగా ఉంటాడు" అని సిన్నర్ అన్నాడు. "అతను ప్రత్యర్థిని బాగా చదవగలడు.దీన్ని ముగించడం చాలా కష్టం, కానీ నేను క్వార్టర్ ఫైనల్స్కు చేరుకోవడం సంతోషంగా ఉంది.మునుపటి మాజీ ఛాంపియన్ అలెగ్జాండర్ జ్వెరెవ్ బ్రాండన్ నకాషిమాపై 6-4, 6-4 తేడాతో విజయం సాధించి, చివరి నాలుగు పాయింట్లను గెలుచుకుని, మూడవ రౌండ్లో అనూహ్య విజయాన్ని సాధించాడు. ఆట తిరిగి ప్రారంభమైనప్పుడు 2021 సిన్సీ విజేత జ్వెరెవ్ 6-4, 5-4 తేడాతో ఆధిక్యంలో ఉండటంతో మొత్తం ఒక-గేమ్ వ్యాయామం రెండు నిమిషాల కంటే తక్కువ సమయం పట్టింది, మూడవ సీడ్ టొరంటో ఫైనలిస్ట్ కరెన్ ఖచనోవ్తో నాల్గవ రౌండ్లో తలపడటానికి సిద్ధంగా ఉంది. గత వారం టొరంటో విజేత ఐదవ సీడ్ బెన్ షెల్టన్, మంగళవారం నుండి తిరిగి షెడ్యూల్ చేయబడిన మ్యాచ్లో రాబర్టో బటిస్టా అగుట్పై 7-6 (7/3), 6-3 తేడాతో విజయం సాధించి నాల్గవ రౌండ్కు చేరుకున్నారు. స్వియాటెక్ ముందుకు సాగారు మహిళల మూడవ సీడ్ ఇగా స్వియాటెక్ మరియు పురుషుల ఏడవ సీడ్ హోల్గర్ రూన్ ఇద్దరూ మధ్యాహ్నం వర్షం పడే ముందు క్వార్టర్-ఫైనల్ బెర్తులను బుక్ చేసుకున్నారు.వింబుల్డన్



ఛాంపియన్ స్వియాటెక్ 95 నిమిషాల విజయంలో 33 అన్ఫోర్స్డ్ ఎర్రర్లను అధిగమించి 6-4, 6-3 తేడాతో సొరానా సిర్స్టియాను ఓడించాడు.నా చివరి మ్యాచ్ కంటే నేను మరింత దృఢంగా ఉండాలనుకున్నాను" అని స్వియాటెక్ అన్నాడు. "నా దృష్టి స్థాయి మరియు స్థిరత్వంతో నేను సంతోషంగా ఉన్నాను.2024 ఫైనలిస్ట్ ఫ్రాన్సిస్ టియాఫో నడుము నొప్పితో రిటైర్ కావడంతో రూన్ ముందుకు వచ్చాడు, డెన్మార్క్కు చెందిన రూన్ 6-4, 3-1 తేడాతో ఆధిక్యంలో ఉన్నాడు.ఈ మ్యాచ్ ఒక సంవత్సరం క్రితం ఇక్కడ జరిగిన క్వార్టర్ ఫైనల్కు తిరిగి వచ్చింది, ఫైనల్లో సిన్నర్ చేతిలో ఓడిపోయిన అమెరికన్ గెలిచాడు.టియాఫోకు వీపుపై చికిత్స అందించాడు కానీ రూన్ నియంత్రణ సాధించడంతో అది సహాయం చేయలేదు.అమెరికన్ నిరాశగా కోర్టు నుండి వెళ్ళిపోయాడు, ఒక అధికారి తన భారీ టెన్నిస్ బ్యాగ్ను బండిలో తీసుకెళ్లగా, ఒక జత బూట్లు మాత్రమే తీసుకున్నాడు.ఈ సీజన్లో తన సొంత గాయం గురించి ఆందోళన చెందుతున్న రూన్, తన కెరీర్లో 100వ హార్డ్-కోర్ట్ విజయాన్ని మరియు ఏప్రిల్లో బార్సిలోనా ఫైనల్లో కార్లోస్ అల్కరాజ్ను ఓడించిన తర్వాత టాప్ 20 ప్రత్యర్థిపై తన మొదటి ఓటమిని నమోదు చేసుకున్నాడు.మంగళవారం అంతరాయం కలిగించిన మరో మ్యాచ్లో, మాగ్డా లినెట్ సిన్సినాటిలో నాల్గవ రౌండ్కు 7-6 (7/5), 3-6, 6-3 తేడాతో నాల్గవ సీడ్ అమెరికన్ జెస్సికా పెగులాను ఓడించి మొదటిసారి చేరుకుంది.

# కోహ్లిపై రవిశాస్త్రి ప్రశంసల వర్షం



విరాట్ కోహ్లి.. కెప్టెన్గా, ఆటగాడిగా తన పేరును భారత క్రికెట్ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించుకున్నాడు. కెప్టెన్గా ఐసీసీ టైటిల్ను సాధించికపోయినప్పటికి భారత జట్టుకు ఎన్నో అద్భుతమైన విజయాలను అందించాడు.అతడి నాయకత్వంలోనే తొలిసారి ఆస్ట్రేలియా గడ్డపై టెస్టు సిరీస్ను టీమిండియా సొంతం చేసుకుంది. అంతేకాకుండా భారత జట్టును ఐదేళ్ల పాటు నంబర్ 1 జట్టుగా కోహ్లి నిలిపాడు. అప్పటి హెడ్ కోచ్ రవిశాస్త్రితో కలిసి కోహ్లి అద్భుతాలు చేశాడు. తాజాగా కోహ్లితో తన ప్రయణాన్ని గురించి రవిశాస్త్రి పలు ఆసక్తికర విషయాలు వెల్లడించాడు. ఓ ఇంటర్వ్యూ సందర్భంగా కింగ్ కోహ్లిపై శాస్త్రి ప్రశంసల వర్షం కురిపించాడు."నేను కోచ్గా పనిచేసిన అత్యుత్తమ ఆటగాళ్లలో విరాట్ కోహ్లి అగ్రస్థానంలో ఉంటాడు. అతడొక అద్భుతమైన బ్యాటర్, లీడర్. భారత జట్టును రెడ్ బాల్ ఫార్మాట్లో నంబర్ వన్గా ఐదేళ్ల పాటు నిలిపాడు. ఆ ఐదేళ్లలో ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్, న్యూజిలాండ్ వంటి సేనా దేశాల్లో టీమిండియా చిరస్మరణీయ విజయాలను అందుకుంది.అంతేకాకుండా అదే సమయంలో విరాట్ ఫార్మాట్తో సంబంధం లేకుండా విదేశాల్లో అత్యద్భుతమైన ప్రదర్శన కనబరిచాడు. అతడు ఆడిన కొన్ని ఇన్నింగ్స్లు క్రికెట్ చరిత్రలో ఎప్పటికీ నిలిచిపోతాయి. ధోని కెప్టెన్సీ నుంచి తప్పుకొన్నాక కోహ్లిని భారత జట్టు సారథిగా ఎంపిక చేయాలని నేను సూచించాను. బ్యాటర్గా అతడికి ఉన్న స్కిల్స్, గేమ్ పట్ల మక్కువ, ఆధిపత్యం చెలాయించే నైజం, కష్టపడి ఆడడం వంటి ఎన్నో లక్షణాలు నన్ను ఆకట్టుకున్నాయి" అని ఓ ఛానల్కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రవిశాస్త్రి పేర్కొన్నాడు. కాగా 2017 నుంచి 2021 వరకూ ఈ వరల్డ్ కప్ విన్నర్ భారత జట్టుకు హెడ్కోచ్గా సేవలందించాడు. ఇక కాగా ఇంగ్లండ్ పర్యటనకు ముందు టెస్టు క్రికెట్కు కోహ్లి వీడ్కోలు పలికి అందరికి షాకిచ్చాడు. తన టెస్టు కెరీర్ను 9230 పరుగులతో ఈ ఢిల్లీ బాయ్ ముగించాడు.

## 2030 కామన్వెల్త్గేమ్స్ ఆతిథ్యానికి భారత్ బిడ్కు ఐఓఏ ఆమోదం



న్యూఢిల్లీ: 2030 కామన్వెల్త్ క్రీడలను స్వదేశంలో నిర్వహించేందుకు వేసిన బిడ్కు భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) ఆమోదం తెలిపింది. బుధవారం జరిగిన ఒలింపిక్ సంఘం ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో సభ్యులంతా మూకుమ్మడిగా బిడ్కు ఆమోదించారు. చివరిసారిగా 2010లో కామన్వెల్త్ గేమ్స్కు భారత్ ఆతిథ్యమివ్వగా... ఇరవై ఏళ్ల తర్వాత తిరిగి అవకాశం దక్కితే పూర్తి స్థాయిలో టోర్నమెంట్ను నిర్వహిస్తామని ఐఓఏ అధ్యక్షురాలు పీటీ ఉష వెల్లడించారు.2026లో గ్లాస్గో వేదికగా జరగనున్న కామన్వెల్త్ క్రీడల్లో హాకీ, బ్యాడ్మింటన్, రెజ్లింగ్, షూటింగ్ వంటి పలు క్రీడాంశాలను తొలగించారు. ఈ నేపథ్యంలో తదుపరి క్రీడలకు ఆతిథ్యమిచ్చే చాన్స్ వస్తే పూర్తి స్థాయిలో పోటీలు నిర్వహిస్తామని ఉష పేర్కొన్నారు.'సభ్యులంతా సమష్టిగా బిడ్కు ఆమోదం తెలపడం ఆనందం. అహ్మదాబాద్లో మాత్రమే క్రీడలు నిర్వహిస్తామని చెప్పలేదు. న్యూఢిల్లీ, భువనేశ్వర్లో కూడా మెరుగైన సదుపాయాలు ఉన్నాయి. 2026 గ్లాస్గో కామెన్వెల్త్ క్రీడల్లో పలు క్రీడాంశాలను తీసేశారు. 2030 ఆతిథ్య హక్కులు దక్కితే 2010లో మాదిరిగా అన్నీ క్రీడాంశాల్లో పోటీలు నిర్వహిస్తాం' అని పీటీ ఉష తెలిపారు.

**ఐఓసీ ఫండ్పై సానుకూలత..**

జాతీయ క్రీడా సమాఖ్యల్లోని అనిశ్చితి నేపథ్యంలో... ఏడాది కాలంగా భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ)కు అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐఓసీ) నుంచి రావాల్సిన నిధులు రావడం లేదు. గతేడాది అక్టోబర్ 8న జరిగిన ఐఓసీ ఎగ్జిక్యూటివ్ బోర్డు సమావేశం నుంచి నిధుల విడుదలను నిలిపివేశారు. అయితే అంతర్గత విభేదాలు అధిగమించిన నేపథ్యంలో తిరిగి గ్రాంట్లు వస్తానయని భారత ఒలింపిక్ సంఘం ఆశిస్తోంది. బుధవారం ఐఓఏ ప్రత్యేక సర్వసభ్య సమావేశం, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ భేటీ సజావుగా సాగడంతో అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ నుంచి సానుకూల స్పందన వచ్చే అవకాశం ఉందని పీటీ ఉష ఆశిస్తున్నారు.

# డుప్లాంటిస్ 13వసారి ప్రపంచ రికార్డు



బుడాపెస్ట్: ప్రపంచ రికార్డులను బద్దలు కొట్టడం అలవాటుగా మార్చుకున్న స్వీడన్ విఖ్యాత పోల్వాల్టర్ మోండో డుప్లాంటిస్ మరోసారి అదరగొట్టాడు. ఇస్తవాన్ గ్యులాయ్ స్మారక అథ్లెటిక్స్ మీట్లో 25 ఏళ్ల డుప్లాంటిస్ 13వసారి ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. ప్రస్తుత ప్రపంచ, ఒలింపిక్ చాంపియన్ అయిన డుప్లాంటిస్ రెండో ప్రయత్నంలో 6.29 మీటర్ల ఎత్తుకు ఎగిరి విజేతగా నిలిచాడు. ఈ క్రమంలో గత జూన్లో 6.28 మీటర్లతో స్టాక్హోమ్ డైమండ్ లీగ్ మీట్ సందర్భంగా నెలకొల్పిన ప్రపంచ రికార్డును డుప్లాంటిస్ సవరించాడు. ఐదేళ్ల క్రితం పోలాండ్లో జరిగిన మీట్లో డుప్లాంటిస్ 6.17 మీటర్ల ఎత్తుకు ఎగిరి తొలిసారి ప్రపంచ రికార్డు సృష్టించాడు. 6.16 మీటర్లతో రెనాడ్ లావిలెని (ఫ్రాన్స్) పేరిట ఉన్న వరల్డ్ రికార్డును డుప్లాంటిస్ తిరగరాశాడు. అప్పటి నుంచి డుప్లాంటిస్ వెనుదిరిగి చూడలేదు. 2020లో రెండోసారి... 2022లో మూడుసార్లు... 2023లో రెండుసార్లు... 2024లో మూడుసార్లు... 2025లో మూడుసార్లు అతను ప్రపంచ రికార్డులు నెలకొల్పాడు.

2020 టోక్యో ఒలింపిక్స్... 2024 పారిస్ ఒలింపిక్స్...2022 ప్రపంచ చాంపియన్షిప్, 2023 ప్రపంచ చాంపియన్షిప్లలో స్వర్ణ పతకాలు నెగ్గిన డుప్లాంటిస్ గత నాలుగేళ్లుగా డైమండ్ లీగ్లో విజేతగా నిలుస్తున్నాడు. 2022, 2024, 2025లలో జరిగిన ప్రపంచ ఇండోర్ చాంపియన్షిప్ పోటీల్లోనూ ఈ స్వీడన్ స్టార్ బంగారు పతకాలు గెలిచాడు.

పురుషుల, మహిళల పోల్వాల్ట్ విభాగాల్లో అత్యధికసార్లు ప్రపంచ రికార్డులు సృష్టించిన ఘనత సెర్గీ బుబ్కా (ఉక్రెయిన్), ఎలీనా ఇసిన్బయేవా (రష్యా)ల పేరిట ఉంది. వీరిద్దరూ 17 సార్లు చొప్పున ప్రపంచ రికార్డులు సృష్టించారు. ఇదే జోరు కొనసాగిస్తే డుప్లాంటిస్ ఏడాదిలోపు వీరిద్దరిని అధిగమించే అవకాశాలున్నాయి.

# సినిమాల్లో దేశభక్తిని రగిలించే పదునైన డైలాగ్స్

**దేశానికే పండగ స్వాతంత్ర్య దినోత్సవం. ఆ రోజును దేశమంతా ఎంతో సంతోషంగా జరుపుకుంటుంది. మరి ఈ స్వాతంత్ర్య ఇతివృత్తంలో వచ్చిన బెస్ట్ మూవీస్ ఏవి అనేది చూద్దామా.. కుల, మాత తారతమ్యం లేకుండా తిరంగా జెండా ఎగురవేస్తూ ఆనందంతో గంతేస్తుంటారంతా. మరి ఈ స్వాతంత్ర్య ఇతివృత్తంలో దేశ భక్తిని చాటుతూ వచ్చిన బెస్ట్ మూవీస్ ఏవి అనేది ఇప్పుడు చూద్దాం..**

ఈ రోజు ఆగస్టు 15 భారత దేశానికి ఓ పండగ రోజు. ప్రతి ఏడాది దేశం గర్వించదగ్గ ఈ రోజున ఘనంగా స్వాతంత్య దినోత్సవ వేడుకలు జరుపుకుంటూ నరనరాల్లో ఇమిడి ఉన్న దేశభక్తిని చాటుకుంటూ ఉంటారు అశేష భారతీయులు. అదే బాటలో ఈ ఏడాది ఆగస్టు 15న దేశమంతా 74వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటోంది. ఈ సందర్భంగా తెలుగు చిత్రాల్లోని దేశభక్తిని రగిలించే పదునైన డైలాగ్స్, పాటలు మనందరి కోసం మీ ముందుంచుతున్నాం.

తెలుగు సినిమాల్లో దేశంపై ప్రేమను చాటుకుంటూ రోమాలు నిక్కబొడిచే డైలాగులతో ఆకట్టుకున్నారు మేకర్స్. అల్లూరి సీతారామ రాజు, ఖడ్గం, రోజా, భారతీయుడు, మేజర్ చంద్ర కాంత్, బొబ్బిలి పులి సినిమాల్లోని కొన్ని డైలాగ్స్ సగటు భారతీయుడి గుండెల్లోని దేశభక్తిని రగిలిస్తూ మనసును హత్తుకుంటాయి.

కృష్ణవంశీ దర్శకత్వంలో రూపొందిన ఖడ్గం మూవీలో దేశభక్తిని రగిలించేలా అన్ని మతాల వారు ఒక్కటే అని చూపించే సన్నివేశాలు ప్రతి భారతీయుడి హృదయాన్ని హత్తుకున్నాయి. హైదరాబాద్ నగరాన్ని అన్ని మతాలకు చిహ్నంగా చూపిస్తూ పదునైన డైలాగ్స్ తో ఆకట్టుకున్నారు. ఈ సినిమాలో మిలిటరీ ఆఫీసర్ గా శివాజీ రాజా, భారత సైనికుల త్యాగం గురించి వివరించిన ప్రకాష్ రాజ్, రవితేజ నటన డైలాగ్స్ మనలోని దేశభక్తిని రగిలించాయి. ఆజాద్ సినిమాలో పాకిస్తాన్ ఉగ్రవాది, భారత పోలీసు అధికారి మధ్య ఘర్షణ దృశ్యాన్ని చూపిస్తూ దేశభక్తి రగిలించారు. ప్రకాష్ రాజ్ చెప్పిన కొన్ని డైలాగ్స్ భారతదేశంలో హిందూ, ముస్లింల మధ్య మత సామరస్యాన్ని వివరించాయి. తిరుపతిసామి దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాలో నాగార్జున హీరోగా నటించారు. తెల్లోడి గుండెల్లో గుబులు పుట్టించిన స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు జీవిత కథ ఆధారంగా 'అల్లూరి సీతారామరాజు' మూవీ రూపొందించారు.






ఈ సినిమాలో అల్లూరి సీతారామరాజుగా సూపర్ స్టార్ కృష్ణ అద్భుతమైన నటన కనబర్చారు. భారతీయ హృదయాలను ప్రేరేపించే డైలాగులతో ఆకట్టుకున్నారు. రీసెంట్‌గా వచ్చిన మహేష్ బాబు సరిలేరు నీకెవ్వరు సాంగ్.

**ఇక బాలవుడ్ విషయానికి వస్తే....**

స్వాతంత్ర్యం గొప్పతనాన్ని చాటి చెబుతూ 1957 సంవత్సరంలో మదర్ ఇండియా అనే సినిమా వచ్చింది. ఈ సినిమాకు మహబూబ్ ఖాన్ దర్శకత్వం వహించారు. ఆ తర్వాత చేతన్ ఆనంద్ దర్శకత్వంలో హకీకత్ మూవీ వచ్చింది. 1964 సంవత్సరంలో ఈ సినిమాను రిలీజ్ చేశారు. 1965 లో షాహీద్ మూవీ వచ్చింది. ఈ సినిమాకు ఎస్. రామ్ శర్మ దర్శకత్వం వహించారు. ఆ తర్వాత 1981లో మనోజ్ కుమార్ దర్శకత్వంలో క్రాంతి సినిమా వచ్చింది. స్వాతంత్ర్యం నేపథ్యంలో వచ్చిన ఈ సినిమా పలువురిని ఆకట్టుకుంది. 1997లో జె.పి. దత్త దర్శకత్వంలో బోర్డర్ సినిమాను ప్రేక్షకుల ముందుంచారు. 1999లో వచ్చిన సర్ఫారోష్ మూవీ స్వాతంత్ర్య ఇతివృత్తంలో సక్సెస్ అయింది. అశుతోష్ గోవారికర్ దర్శకత్వంలో 2001లో వచ్చిన లగాన్ సినిమా సృష్టించిన ప్రభంజనం అంతా ఇంతా కాదు. 2002లో ది లెజెండ్ ఆఫ్





సంతోషి సినిమాను రిలీజ్ చేశారు. ఈ సినిమాకు రాజ్ కుమార్ సంతోషి దర్శకత్వం వహిం చారు. 2004లో అశుతోష్ గోవారికర్ దర్శకత్వంలో స్వదేశ్ మూవీ రిలీజ్ అయి.. జనాన్ని అట్రాక్ట్ చేసింది. 2005










సంవత్సరంలో బ్రిటీష్ నేపథ్యంలో మంగళ్ పాండే: ది రైసింగ్ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. ఇక 2006లో వచ్చిన రంగ్ డే బసంతి సినిమా ఏ మేర హిట్ సాధించిందో అందరికీ తెలుసు. స్వాతంత్ర్యం నేపథ్యంలో 2018లో గోల్డ్ మూవీ విడుదల చేశారు. 2019లో అనురాగ్ సింగ్ దర్శకత్వంలో కేసరి మూవీ రిలీజ్ చేశారు. అదే 2019లో ఉరి: ది సర్జికల్ స్ట్రైక్ పేరుతో వచ్చిన సినిమా ప్రేక్షకులను ఆకట్టుకుంది.

## "ఆపద్బాంధవుడు" సమాజంలో చైతన్యం తీసుకొస్తుంది

### - డైరెక్టర్ భీమగాని సుధాకర్ గౌడ్

శ్రీ లక్ష్మి ఎడ్యుకేషనల్ ఛారిటబుల్ ట్రస్ట్, సంతోష్ ఫిలింస్ బ్యానర్స్ పై పలు బాలల చిత్రాలు రూపొందించి ప్రేక్షకుల ఆదరణతో పాటు ప్రతిష్టాత్మక అవార్డ్ లు దక్కించుకున్నారు దర్శక నిర్మాత భీమగాని సుధాకర్ గౌడ్. ఆయన రచనా, దర్శకత్వంలో తెరకెక్కించిన చిత్రం "ఆపద్బాంధవుడు" శ్రీ పెంచల్ రెడ్డి. డి. లీలావతి నిర్మించారు. ఈ చిత్రంలో పెంచల్ రెడ్డి, సుధాకర్ గౌడ్, ఝాన్సీ, ప్రతిమ, నాగేశ్వరరావు కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రం ప్రెస్ మీట్ ను ఈ రోజు హైదరాబాద్ ఫిలింఛాంబర్ లో నిర్వహించారు . ఈ కార్యక్రమంలో దర్శకుడు భీమగాని సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ - వ్యాపారం, కుటుంబం, సమాజ సేవ.. ఈ మూడింటిని సమన్వయం చేసుకుంటూ సేవా రత్నగా గుర్తింపు పొందిన గొప్ప వ్యక్తి శ్రీ పెంచల్ రెడ్డి గారు. ఆయన నాకు ఎంతో కాలంగా తెలుసు. దర్శకులుగా మనం సమాజం నుంచి, మన చుట్టూ ఉన్న వాళ్ల దగ్గర నుంచే స్ఫూర్తి పొందుతాం. అలా మీ జీవితం ఆధారంగా లఘు చిత్రం రూపొందించాలని ఉంది అని



అడిగినప్పుడు ఆయన నాకంటే గొప్పవాళ్లు ఎంతోమంది ఉన్నారు, నాకంటే ఎక్కువగా సేవ చేసిన వాళ్లున్నారు అని తిరస్కరించేవారు. చివరిసారి ప్రయత్నం చేసినప్పుడు మాత్రం మౌనంగా ఉండిపోయారు. ఆయన మౌనాన్నే అంగీకారంగా తీసుకుని నేను "ఆపద్బాంధవుడు" చిత్రాన్ని రూపొందించాను. ఈ చిత్రంలో ఆయన నటించడం విశేషం. నేనూ ఆయన మిత్రుడిగా నటించాను. ఇది సజీవ పాత్రలతో సాగే ఫిలిం. దీన్ని బయోపిక్ లా, లైవ్ గా, సరికొత్త పద్ధతిలో తెరకెక్కించాం. నేటి బాలలే రేపటి పౌరులు అని నమ్మే నేను గతంలో ఆదిత్య క్రియేటివ్ జీనియస్, విక్కీస్ డ్రీమ్, డాక్టర్ గౌతమ్, అభినవ్ వంటి చిల్డ్రన్ ఫిలింస్ చేశాను. ఇప్పుడు మాస్టర్ సంకల్ప్ అనే చిల్డ్రన్ ఫిలిం చేశాం. సెప్టెంబర్ 5న ఈ చిత్రాన్ని రిలీజ్ చేసేందుకు సన్నాహాలు జరుపుతున్నాం. వయసైన పెద్దవాళ్లు కుటుంబ సభ్యుల నిరాదరణకు గురై వృద్ధాశ్రమాల్లో గడుపుతున్నారు. వయోధికులు తమ సంపాదనను కేవలం వారసులకే కాకుండా కొంత సమాజ సేవకు ఉపయోగిస్తే ఎంతో ఆత్మసంతృప్తి పొందుతారు. అలాంటి ఆత్మ సాక్షాత్కారం పొందిన వ్యక్తి పెంచల్ రెడ్డి గారు. "ఆపద్బాంధవుడు" చిత్రాన్ని ఎన్నో ఇనిస్టిట్యూషన్స్ లో ప్రదర్శించాం. వాళ్లందరి దగ్గర నుంచి ప్రశంసలు దక్కాయి. ఈ లఘు చిత్రం ప్రేక్షకుల్లో, సమాజంలో చైతన్యం తీసుకొస్తుంది. పెంచల్ రెడ్డి గారి లాంటి సమాజ సేవకులు ముందుకొచ్చినప్పుడే ఈ దేశం బాగుపడుతుంది. ఆయన పేద విద్యార్థులు, అన్నార్థులు, పేద మహిళలు..ఇలా ఎంతోమందిని ఛారిటీ ద్వారా ఆదుకున్నారు. "ఆపద్బాంధవుడు" వంటి సజీవ చిత్రాన్ని ఏపీ, తెలంగాణ, ఇండియన్ గవర్నమెంట్స్ అనుమతి ఇచ్చి వాలెంటరీ ఆర్గనైజేషన్స్ ద్వారా ప్రదర్శిస్తే ఎంతోమందిలో సేవాభావం కలిగించినవారం అవుతాం. విద్యార్థుల్లో, యువకుల్లో కూడా మనమూ పెంచల్ రెడ్డి గారిలా సేవ చేయాలనే స్ఫూర్తి కలుగుతుంది. శ్రీ లక్ష్మి ఎడ్యుకేషనల్ ఛారిటబుల్ ట్రస్ట్, సంతోష్ ఫిలింస్ బ్యానర్స్ పై ఏవో కమర్షియల్ సినిమా తీయొచ్చు, డబ్బు చేసుకోవచ్చు. కానీ డబ్బు కంటే సమాజానికి ఒక మంచిని చెప్పే సినిమా చేయడం ముఖ్యమని భావించాం అన్నారు.



## సమంత చేతిలో స్టార్ ఆఫర్స్..

స్టౌత్ స్టార్ హీరోయిన్ సమంత మళ్లీ బిజీ అవ్వబోతుంది. సమంత మొన్నటిదాకా మయోసైటిస్ వల్ల బాధపడింది. దాని నుంచి పూర్తిగా కోలుకుని ఇప్పుడు మళ్లీ సినిమాలకు బిజీ అవుతుంది. ఈమధ్యనే బాలీవుడ్ లో సిటాడెల్ వెబ్ సీరీస్ చేసింది సమంత. తెలుగులో తన ప్రొడక్షన్ లో శుభం అంటూ ఓ సినిమా చేసింది అమ్మడు. అందులో కూడా సమంత క్యామియో రోల్ కూడా చేసింది. స్టార్ ఛాన్స్ లు రావట్లేదా.. ఐతే సమంత తెలుగు సినిమా ఎప్పుడు చేస్తుంది. స్టార్ ఛాన్స్‌లు రావట్లేదా అంటూ ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు. లేటెస్ట్ గా ఒక అప్డేట్ సమంత ఫ్యాన్స్ ని సర్ ప్రైజ్ చేస్తుంది. సమంత గ్లోబల్ స్టార్ రాం చరణ్ తో ఆడిపాడుతుందట. రామ్ చరణ్ చేస్తున్న పెద్ది సినిమాలో సమంత స్పెషల్ సాంగ్ చేస్తున్నట్టు తెలుస్తుంది. పుష్ప సినిమాలో సమంత ఉ అంటావా సాంగ్ తో ఊపు ఊపేసింది. ఇప్పుడు మళ్లీ పెద్ది కోసం అలాంటి ఒక స్పెషల్ ఐటెమ్ కు రెడీ అవుతుందని తెలుస్తుంది.

స్టార్ ఛాన్స్‌లు రావట్లేదా.. ఐతే సమంత తెలుగు సినిమా ఎప్పుడు చేస్తుంది. స్టార్ ఛాన్స్‌లు రావట్లేదా అంటూ ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు. లేటెస్ట్ గా ఒక అప్డేట్ సమంత ఫ్యాన్స్ ని సర్ ప్రైజ్ చేస్తుంది. సమంత గ్లోబల్ స్టార్ రాం చరణ్ తో ఆడిపాడుతుందట. రామ్ చరణ్ చేస్తున్న పెద్ది సినిమాలో సమంత స్పెషల్ సాంగ్ చేస్తున్నట్టు తెలుస్తుంది. పుష్ప సినిమాలో సమంత ఉ అంటావా సాంగ్ తో ఊపు ఊపేసింది. ఇప్పుడు మళ్లీ పెద్ది కోసం అలాంటి ఒక స్పెషల్ ఐటెమ్ కు రెడీ అవుతుందని తెలుస్తుంది. మరోపక్క సమంత కర్తీతో కలిసి సినిమా చేస్తుందని టాక్. కార్తి ఖైదీ 2 లో కూడా సమంత హీరోయిన్ గా నటించే అవకాశాలు ఉన్నాయట. లోకేష్ కనకరాజ్ డైరెక్షన్ లో తెరకెక్కిన ఖైదీ సినిమా సూపర్ హిట్ అయ్యింది. ఆ సినిమాలో కార్తికి హీరోయిన్ లేదే అన్న భావన కూడా రాకుండా చేశాడు లోకేష్. ఇక ఇప్పుడు ఖైదీ 2 సిద్ధం చేయబోతున్నారు. ఈ సినిమాలో కార్తి సరసన సమంత హీరోయిన్ గా నటిస్తుందట. సమంత మళ్లీ టాలీవుడ్ లో బిజీ.. దాదాపు ఈ రెండు ఆఫర్లకు సమంత ఓకే చెప్పేసిందట. అఫీషియల్‌గా అనౌన్స్ చేయడమే లేట్ అని తెలుస్తుంది. సమంత మళ్లీ టాలీవుడ్, కోలీవుడ్ లో బిజీ అయితే మాత్రం మిగతా హీరోయిన్స్ కి టఫ్ ఫైట్ ఇస్తుందని చెప్పొచ్చు. తెలుగులో విజయ్ దేవరకొండతో ఖుషి తర్వాత మరో సినిమా చేయలేదు అమ్మడు. ఐతే తన ఓన్ ప్రొడక్షన్ ట్రాలాలా మూవీస్ బ్యానర్ లోనే సమంత ప్రస్తుతం మా ఇంటి బంగారం సినిమా చేస్తుంది. ఆ సినిమా షూటింగ్ అప్డేట్ మాత్రం బయటకు రావట్లేదు. సమంత కేవలం హిందీ సినిమాలే అక్కడ సీరీస్ లే చేస్తుంది అనుకుంటున్న ఫ్యాన్స్ కి ఆమె చరణ్, కార్తి సినిమాలు సైన్ చేసిందన్న విషయం తెలిసి సూపర్ హ్యాపీ అవుతున్నారు. తప్పకుండా ఈ సినిమాలు సమంతని మళ్లీ ఫాంలోకి తెస్తాయని చెప్పొచ్చు.

## 'మిరాయ్' హిందీ రైట్స్ సొంతం చేసుకున్న కరణ్ జోహార్ ధర్మ ప్రొడక్షన్స్

హనుమాన్ సంచలన విజయంతో దేశవ్యాప్తంగా క్రేజ్ సంపాదించుకున్న సూపర్ హీరో తేజ సజ్జా, ఇప్పుడు కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించిన మోస్ట్ అవైటెడ్ మూవీ 'మిరాయ్'లో సూపర్ యోధగా అలరించనున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ భారీ స్థాయిలో నిర్మిస్తున్న మిరాయ్ ఈ సంవత్సరం బిగ్గెస్ట్ సినిమాటిక్ ఈవెంట్‌లలో ఒకటిగా మారనుంది. ఉత్సాహాన్ని మరింత పెంచుతూ బాలీవుడ్ లీడింగ్ ఫిల్మ్ మేకర్ కరణ్ జోహార్ 'మిరాయ్' లోకి వచ్చారు. తన ప్రతిష్టాత్మక బ్యానర్ ధర్మ ప్రొడక్షన్స్, మిరాయ్ హిందీ థియేట్రికల్ డిస్ట్రిబ్యూషన్ రైట్స్ సొంతం చేసుకుంది. మిరాయ్ నార్త్ లో మ్యాసివ్ గా రిలీజ్ కానుంది. బాహుబలి, దేవర వంటి తెలుగు బ్లాక్‌బస్టర్‌లతో ధర్మ ప్రొడక్షన్స్ కు సక్సెస్ ఫుల్ ట్రాక్ రికార్డ్ వుంది. ఈ కొలాబరేషన్ మిరాయ్ పై మరింత ఎక్సయిట్మెంట్ పెంచింది.

ఈ చిత్రం గ్లింప్స్, టీజర్‌కు నేషనల్ వైడ్ గా అద్భుతమైన స్పందన వచ్చింది. మొదటి సింగిల్ వైబ్ ఉంది చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది.

తేజ సజ్జ సరసన రితికా నాయక్ కథానాయికగా నటిస్తోంది. మిరాయ్‌లో మనోజ్ మంచు విలన్‌గా, శ్రియ శరణ్, జయరామ్, జగపతి బాబు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని మిరాయ్ దర్శకత్వం వహించడమే కాకుండా, సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. అలాగే స్క్రీన్‌ప్లేను కార్తీక్ స్వయంగా రూపొందించారు. మణిబాబు కరణం రచన, సంభాషణలకు కీలకంగా పని చేశారు. గౌర హరి సంగీతం, ఆర్ట్ డైరెక్టర్‌గా శ్రీ నాగేంద్ర తంగాల, ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా సుజిత్ కుమార్ కొల్లి పని చేస్తున్నారు. మిరాయ్ 2, 3 ఫార్మాట్‌లలో ఎనిమిది భాషల్లో సెప్టెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇది ట్రూ పాన్-ఇండియన్ విజువల్ వండర్ గా ఉండబోతుంది.



**PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD**, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **PRINTED AT SPR PRINTING PRESS,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232** RNI Registration No. **APTEL/2007/22044**